
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

★★★★★

అమరావతి
విజయవాడ

బుధవారం 3 జనవరి 2018

బేరం కుదిరింది!

- రెండు దుకాణాలకు రూ.20 లక్షలు
- చక్రం తిప్పిన ఉన్నతాధికారి?
- వైసీపీ మహిళా కార్పొరేటర్‌కు అధికార పక్షం మద్దతు

కమర్షియల్ కాంప్లెక్స్‌లో కాసులు కురిపించే షాపులకు మూడు నెలల క్రితమే బేరాలు కుదిరాయా? అన్న ప్రశ్నకు అవుననే జవాబు వస్తోంది. కార్పొరేషన్ కళ్లుకప్పి సబ్‌లీజు దందాకు తెరతీస్తున్న కొందరు కార్పొరేటర్ల చేతివాటం ప్రదర్శిస్తున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశమయింది. ఈ బహిరంగ బేరాల వెనుక వైసీపీకి చెందిన ఓ మహిళా కార్పొరేటర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

14

4 మండలాలకు ఆమోదం

- నగరం తూర్పు, పశ్చిమ, ఉత్తర, మధ్య మండలాలుగా విభజన
- గెజిట్ ముద్రణకు ప్రిలిమినరీ నోటిఫికేషన్
- 30 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశం
- ప్రజల్లో విస్తృత అవగాహనకు ఆదేశం

నగరంలో కొత్త మండలాల ఏర్పాటు కార్యరూపం దాల్చనుంది. అర్బన్ మండలాన్ని తూర్పు, పశ్చిమ, ఉత్తర, మధ్య మండలాలుగా విభజించేందుకు రెవెన్యూ శాఖ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. నూతన మండలాల ఏర్పాటు గెజిట్ నోటిఫికేషన్ ముద్రణకు మంగళవారం ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తాజా నోటిఫికేషన్ ప్రకారం 30 రోజుల లోపు గెజిట్ నోటిఫికేషన్‌ను పూర్తి చేసి, నూతన మండలాల ఏర్పాటుపై ప్రజల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీకాంతంను ప్రభుత్వం ఆదేశించింది.



7



జన్మభూమి ఆరంభం

- డివిజన్లలో సభలకు తొలి రోజు తరలివచ్చిన ప్రజలు

నగరంలో 'జన్మభూమి-మాఊరు' మంగళవారం అట్టహాసంగా ఆరంభమయింది. ఆయా డివిజన్లలో నిర్వహిస్తున్న సభలకు ప్రజలు విరివిగా విచ్చేస్తున్నారు. రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం నిరీక్షిస్తున్న ప్రజలకు ఈ సభలు భరోసా ఇస్తున్నాయి.

- లోపలి పేజీల్లో ▸

పని చేస్తే సరి...

లేదంటే సరెండర్

- కొరడా ఝుళిపిస్తున్న కలెక్టర్
- హడలిపోతున్న అధికారులు
- ఇప్పటికే ఇద్దరిపై వేటు
- జిల్లాలో పనిచేయాలంటే సత్తా ఉండాల్సిందే

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

జిల్లాలో పనిచేయాలంటే అధికారులకు సత్తా ఉండాల్సిందే. పనిచేస్తే సరి... లేదంటే ప్రభుత్వానికి సరెండర్ కావాల్సిందే. అన్నింటా ముందంజలో ఉంటున్న జిల్లాను అదే రీతిలో కొనసాగించడానికి కలెక్టర్ లక్ష్మీకాంతం కృషి చేస్తున్నారు. ఇందుకు భిన్నంగా ఏ అధికారి అయినా వ్యవహరిస్తే కొరడా ఝుళిపిస్తున్న కలెక్టర్ ఇప్పటికే ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఈ తరహా చర్యలతో అధికారులు హడలిపోతున్నారు. ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు కావాలి. ఇందుకు సంబంధించిన లెక్కలు ఏ రోజు కారోజు కౌంట్ (మిగతా 3వ పేజీలో)



క్రాఫ్ట్‌కు కేరాఫ్... కరోది

తరుణి



» మలుపు తిప్పిన అల్లికలపై ఆసక్తి » జాతీయ స్థాయిలో అవార్డు

తండ్రి చేసే టైలరింగ్ ఆమెకు ఆకృతుల అల్లికలపై ఆసక్తి కలిగించింది. వయస్సుతోపాటే అదీ పెరిగింది. అలా పడిన అడుగులు ఆమె జీవితాన్ని మలుపు తిప్పాయి. ఆమె ఆసక్తి వాడి పాడేసిన వస్తువులకు ఆకృతులను కల్పించింది. జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చింది. ఆమె విజయవాడ జైకిసాన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్న కరోది విజయలక్ష్మి. ఆమె విజయ ప్రస్థానం ఈ వారం 'తరుణి'...

(ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్/భవానీపురం)

"మాది మధ్యతరగతి కుటుంబం. నాన్న బాపయ్య టైలరింగ్ చేసేవారు. అమ్మ రుక్మిణమ్మ గృహిణి.. నా విద్యాభ్యాసమంతా గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో సాగింది. ఒకపక్క చదువుకుంటూనే నాన్న వద్దకు వెళ్లేదాన్ని. ఆయన కుట్టే దుస్తులను పరిశీలించేదాన్ని. అలా ఆర్ట్‌పై ఆసక్తి పెరిగింది. ఖాళీగా ఉన్నప్పుడు చిన్నచిన్న బొమ్మలు గీసేదాన్ని. ఆ తర్వాత చిన్నచిన్న వస్త్రాలపై గీయడం మొదలుపెట్టాను. పెళ్లయిన తర్వాత భర్త లక్ష్మీనారాయణతో కలిసి విజయవాడకు వచ్చేశాను. ఆయన మున్సిపల్ పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్. 1968లో టీచర్లకు ఇప్పుడున్నంత జీతాలు లేవు. ఆ సమయంలో మేం చాలా ఇబ్బందులు పడ్డాం. నాన్న దగ్గర నేర్చుకున్న దానితో చిన్నచిన్న అల్లికలు చేసేదాన్ని. దానిమీద వచ్చిన ఆదాయం కొంత ఆదుకుంది. మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన తర్వాత మావారు ఇక్కడే ప్రభుత్వ ఐటీఐలో కటింగ్ అండ్ టైలరింగ్ కోర్సులో చేర్పించారు. అంతకు ముందు వరకు మ్యాథ్స్, ఫిజిక్స్ ట్యూషన్లు చెప్పేదాన్ని. అది బోధనకు ఇంటి దగ్గర ఖాళీగా ఉన్నప్పుడు వ్యర్థాలతో అలంకరణలు చేయడం నేర్చుకున్నాను. ఖాళీ స్వీట్‌బాక్స్‌లతో మంచాలు, అగ్గిపెట్టలతో కుర్చీలు ఇలా రకరకాల వస్తువులను తయారుచేసే దాన్ని. కటింగ్ అండ్ టైలరింగ్, క్రాఫ్ట్ కోర్సులు పూర్తయ్యాక జైకిసాన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో క్రాఫ్ట్ టీచర్ ఉద్యోగం వచ్చింది. ఆనాడు ఈ ఉద్యోగానికి పోటీ ఎక్కువగా ఉండేది. ఎక్కువ అర్హతలు ఉన్నవారిని కాకుండా ఐటీఐ చదివిన ఆమెకు ఎలా ఇస్తారని గొడవ చేశారు. అయినా అప్పుడు క్రాఫ్ట్‌కు ఉన్న డిమాండ్, టాలెంట్‌ను చూసి నాకు ఆ ఉద్యోగం ఇచ్చారు.

ఊహించని అవార్డు

ప్రతి ఏడాది రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు టీచర్స్ డే రోజున అవార్డులు అందజేస్తారు. ఈ ఏడాది జాతీయ స్థాయి అవార్డుకు దరఖాస్తును పంపాను. కేవలం సబ్జెక్టు టీచర్లకే ఆ అవార్డులు ఇస్తారు. ఆ విషయం నాకు తెలియదు. ఢిల్లీలోని అధికారులే నా దరఖాస్తును ఇండియా ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీకి పంపారు. సెప్టెంబర్ నెలలో ఆ సంస్థ ఫోన్ చేసి నన్ను జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేసినట్టు చెప్పింది. చాలా సంతోషం అనిపించింది. ఇప్పటికే జిల్లాస్థాయిలో సుమారుగా 25 వరకు ఉత్తమ క్రాఫ్ట్ టీచర్ అవార్డులను అందుకున్నా. అయినప్పటికీ ఈ అవార్డు నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చింది.

సృజనాత్మకతకు ఇదొక పునాది

ఒకప్పుడు పాఠశాలల్లో క్రాఫ్ట్ టీచర్లు ఉండేవారు. ఇప్పుడు క్రాఫ్ట్ అన్న మాటే పాఠశాలల్లో వినిపించడం లేదు. ప్రభుత్వాలు నెమ్మదిగా ఆ పోస్టులను రద్దు చేశాయి. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి పెరగడానికి క్రాఫ్ట్ ఎంతో ఉపయోగపడుతుంది. వారిలో నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది. విద్యార్థులు కాగితంపై గీత గీయాలంటే స్కేలు లేకుండా గీయలేరు. అదే క్రాఫ్ట్, డ్రాయింగ్ నేర్చుకుంటే దాని అవసరం లేకుండానే గీయగలుగుతారు. ఫ్రీహ్యాండ్ ఆర్ట్ (పరికరాలు లేకుండా)ను విద్యార్థులు అలవాటు చేసుకోవాలి. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు క్రాఫ్ట్ ఒక సాధనమని ప్రభుత్వాలు గుర్తించాలి."

పనిచేస్తే సరి.. లేదంటే సరెండర్

(మొదటి పేజీ తరువాయి)

అవుతున్నాయి. దీంతో శాఖల పని తీరు ఇట్టే తెలిసిపోతుంది. ఇవి కాకుండా మీకోసం, జన్మభూమి, ఆర్‌టీజీ (రియల్ టైమ్ గవర్నెన్స్) తదితరగా వచ్చిన విజ్ఞప్తులన్నీ పరిష్కరించాలి. వీటితో పాటు బయో మెట్రిక్, ఈ-ఆఫీస్ అమలు తప్పనిసరి. ఈ ప్రక్రియ రాష్ట్రంలో 13 జిల్లాల్లో జరుగుతున్నప్పటికీ కృష్ణాలో ప్రత్యేకత కానవస్తోంది. వీటి అమలు కోసం నిత్యం ఉరుకులు, పరుగులు తప్పడం లేదు. దీంతో అధికారుల విధులు గతం మాదిరిగా కనిపించడం లేదు. అన్నింటికీ మార్కులు, గ్రేడ్‌లు కేటాయించడంతో ఎవరికి వారు తమ ఫెర్ఫార్మెన్సు కోసం పరుగులు తీయాల్సి వస్తోంది. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా, వినూత్న విధానాలు అమల్లోకి తెచ్చినా వాటిని సక్సెస్ చేయడంలో జిల్లా ముందంజలో ఉంటుంది. ఈ-పోస్ అమ్మకాలు ఇందుకు నిదర్శనం.

జిల్లా సక్సెస్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించడం ఇందులో చెప్పుకోదగ్గ విషయం. ఫలితంగా కృష్ణా మిగిలిన 12 జిల్లాలకు మోడల్‌గా కనిపిస్తోంది. దీనికి కలెక్టర్‌తో పాటు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషి చెప్పుకో దగినదే. జన్మభూమిలోగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అర్జీలన్నీ పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు. దానికోసం కలెక్టర్ ఆదేశాల మేరకు మీకోసం, జన్మభూమి, తదితర అర్జీలు గడచిన డిసెంబరులో లక్షల్లో పరిష్కరించబడ్డాయి. ప్రభుత్వం ఏ పిలుపునిచ్చినా దానిని అందుకుని ముందుకెళుతున్నారు. తద్వారా తగిన ఫలితం పొందుతున్నారు. అందరికీ దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసి జిల్లాను పొగరహిత జిల్లాగా చేశారు. అలాగే అందరికీ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల్లో సైతం కేంద్ర బృందంతో శభాష్ అనిపించుకున్నారు. ఈ-ఆఫీసు అమలు, ఈ-పోస్ అమ్మకాల్లో ముందంజలో ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు అమల్లో పెట్టారు. వ్యవసాయం, ఆక్వాతో పాటు పలు శాఖల్లో వృద్ధి రేటు గణనీయం చేశారు. వ్యవసాయ రంగం అయితే దేశంలోనే అగ్రస్థానంలోకి వెళ్లింది. ఇదంతా సమష్టి కృషితోనే జరుగుతుందనడంలో సందేహం లేదు. అయితే దీనంతటికి నాయకత్వం వహిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం నిరంతరం శ్రమిస్తున్నారు. ఈ పయనంలో కొందరు అధికారులకు కితాబులు మరికొందరికి ఇబ్బందులు తప్పడం లేదు.

బందరులో మకాం మాటేమిటి...

జిల్లా అధికారులంతా మచిలీపట్నంలో మకాం ఉండాలంటూ కలెక్టర్ లక్ష్మీకాంతం ఇటీవల ఆదేశాలిచ్చారు. ఆ ఆదేశాలు పాటిస్తున్న అధికారులు నామమాత్రంగా కనిపిస్తున్నారు. వారంలో కనీసం మూడు రోజులైనా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఉండాలనే కలెక్టర్ ఆంక్షలు అమల్లోకి రావడం లేదు. అధికారుల నివాస చిరునామాలు అందించాలని సూచించినా చలనం కానరావడం లేదు. సమీక్షలు, సమావేశాల పేరుతో అధిక శాతం మంది అధికారులు విజయవాడకే పరిమితమవుతున్నారు. దీనిపై పునరాలోచించాలి. జిల్లా కేంద్ర ప్రాధాన్యతను కాపాడాలి. కలెక్టర్ మినహా మిగిలిన జిల్లా అధికారులంతా మచిలీపట్నంలోనే ఉండాలని ఆదేశించినా ఆచరణలో అది కానరావడం లేదు.

సరెండర్...

అధికారుల పనితీరుపై నిశిత పరిశీలన పెరగడంతో ఆయా అధికారుల పని విధానం పక్కాగా తెలిసిపోతుంది. వెనుకంజలో ఉన్న వారిపై వేటు తప్పడం లేదు. జిల్లాలో ఇప్పటికే ఇరువురు అధికారులపై ఈ తరహా చర్యలు తీసుకున్నారు. పారా మీటర్స్ సరిగా చేయలేదని సీపీవోను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. ఆ పోస్టుకు జాయింట్ కలెక్టర్-2ను ఇన్‌చార్జిగా నియమించారు.

అలాగే ఇటీవల జాయింట్ కలెక్టర్ నరసింహులను కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రభుత్వానికి సరెండర్ చేసి ఆ శాఖలో పనిచేస్తున్న డీడీకి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. వరుసగా ఇరువురు జిల్లా అధికారులను ప్రభుత్వానికి సరెండర్ చేయడంతో జిల్లా అంతా హడలిపోతోంది. తదుపరి వేటు ఎవరిపైన పడుతుందోననే భయం అధికారులను వెంటాడు తోంది. ఈ వేడిలోనే మళ్లీ జన్మభూమి రావడంతో పరిస్థితి మరింత వేడెక్కుతోంది. ఇటీవల జిల్లాకు వచ్చిన ఒకరిద్దరు అధికారులైతే ఇక్కడ ఇమడలేక తిరుగుటపాకు మొగ్గ చూపుతున్నట్టు వినికిడి.

తాపీ మేస్త్రి అనుమానాస్పద మృతి

గుణదల, జనవరి 2: అనుమానాస్పద స్థితిలో తాపీ మేస్త్రి మృతి చెందినట్లు మాచవరం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులకు బిహార్ నుంచి కొంతమంది తాపీమేస్త్రీలు వచ్చారు. ఇందులో మమ్మద్ జాసిన్ (38) ఒకటో తేదీ అర్ధరాత్రి వరకు టీవీ చూసి నిద్రించాడు. మంగళవారం ఉదయం ఎంతకీ లేవకపోవడంతో తోటి కార్మికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అతన్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

పాయకాపురం, జనవరి 2: రాజీవ్‌నగర్ వడ్డెర కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం వడ్డెర కాలనీలో నివసిస్తున్న బాడిత లక్ష్మి (65) భర్త 15 ఏళ్ల క్రితం చనిపోయాడు. సంతానం లేకపోవడంతో కొంతకాలంగా మేనల్లుడు రాజనాల చంద్రరావు ఇంట్లో ఉంటోంది. గత నెల 20న కట్టెల పొయ్యిపై వేడినీళ్లు కాస్తుండగా చీరకు నిప్పంటుకొని తీవ్రంగా గాయపడింది. బంధువులు, స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లీగల్ మెట్రాలజీ లేబొరేటరీలకు సొంత భవనాలు

అమరావతి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): తూనికలు, కొలతల విభాగానికి చెందిన లేబొరేటరీలకు సొంత భవనాలు నిర్మించుకునే అవకాశం ఏర్పడింది. ఇందుకోసం జాతీయ లీగల్ మెట్రాలజీ శాఖ ఇచ్చే నిధుల వినియోగానికి అనుమతిస్తూ ప్రభుత్వం మంగళ వారం ఉత్తర్వులు జారీ చేసింది. భవ నాల నిర్మాణాలకు రూ.5.25 కోట్లు నిధులు రానున్నాయి. వ్యాపార, వాణిజ్య సంస్థల్లో వినియో గించే అన్ని తూనికల యంత్రాలను ఈ లేబొరేటరీల్లో తనిఖీ చేస్తారు. ప్రస్తుతం ఈ లేబొరేటరీలు ప్రైవేటు భవనాల్లో ఉన్నాయి. వాటిలో సరైన సదుపాయాలు లేవని, సొంత భవనాల కోసం అను మతి ఇవ్వాలని లీగల్ మెట్రాలజీ చేసిన విజ్ఞప్తి మేరకు నిధుల వినియోగానికి అనుమతి లభించింది. రైల్వే ట్రాక్‌లు, హైవేలు, ఫ్యాక్టరీలకు దూరంగా ఈ భవనాలను నిర్మిస్తారు. ఎలాంటి వైబ్రేషన్లు లేకుండా ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తారు. అయితే ఈ భవనాల నిర్మాణానికి స్థలాల కొరత ఏర్పడిందని అధికారులు అంటున్నారు. చాలా జిల్లాల్లో స్థలాలు కేటాయించాల్సి ఉందని, దానిపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు.

కారు బోల్తా.. మహిళ మృతి

ఎ.కొండూరు, జనవరి 2: అతివేగంతో వస్తున్న కారు అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఒక మహిళ మృతి చెందగా, మరో ముగ్గురు ప్రాణాలతో బయట పడ్డారు. ఖమ్మం జిల్లా కల్లూరుకు చెందిన మిట్టపల్లి రామకృష్ణ, అతని భార్య అరుణ, ఇద్దరు పిల్లలతో నూతన సంవత్సరం సందర్భంగా కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. సోమవారం రాత్రి సొంత కారులో కల్లూరు బయలుదేరారు. జీళ్లకుంట బస్టాప్ సమీపంలోని ప్రమాదకరమైన మలుపు వద్ద వారు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా రోడ్డు పక్కనే ఉన్న స్తంభాన్ని ఢీకొని సమీపంలోని మామిడితోటలోకి దూసుకెళ్లి చెట్లను ఢీకొని పల్టీకొట్టింది. కారులో ఉన్న అరుణ (27) అక్కడికక్కడే మృతి చెందగా కారు నడుపుతున్న రామకృష్ణ, ఇద్దరు పిల్లలు ఎయిర్‌బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు.

ధనుర్మాస పందిరి దగ్ధం

గుడివాడ టౌన్, జనవరి 2: గుడివాడ మునిసిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ధనుర్మాస పందిరికి మంగళవారం నిప్పంటుకుని ఒక్కసారిగా మంటలు పైకి ఎగశాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. పందిరి పాక్షికంగా దగ్ధమైంది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు.

ట్రాలీ ఢీ కొని ఒకరి మృతి

రాణిగారితోట, జనవరి 2: కనకదుర్గమ్మ వారిధిపై మంగళ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం గోరుపాలెంకు చెందిన సతీష్ కుమార్ (34) బైక్‌పై మోపిదేవి దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా వారధిపై వెనుక నుంచి ట్రాలీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కృష్ణలంక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో దాడి

జగ్గయ్యపేటరూరల్, జనవరి 2: గౌరవరంలో సోమవారం అర్ధరాత్రి మద్యం దుకాణం వద్ద జరిగిన ఘర్షణలో గ్రామానికి చెందిన రాజేష్‌కు తీవ్ర గాయమైంది. తాగిన మైకంలో ఘర్షణకు దిగి రాజేష్‌పై కొందరు బీరుబాటిల్‌తో దాడి చేయడంతో మెడకు తీవ్ర గాయమైంది. అతడిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. దీనిపై చిల్లకల్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.

టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా ఖాజా

మైలవరం టౌన్, జనవరి 2: టీడీపీ మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శిగా మైలవరంకు చెందిన షేక్ ఖాజా మొయునుద్దీన్ ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం నియామక పత్రాన్ని మంత్రి దేవినేని ఉమా నుంచి ఖాజామొయునుద్దీన్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఖాజా మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు, మంత్రి ఉమాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కరీముల్లా, జడ్పీటీసీ సభ్యుడు రాములు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న ఉమా

సంక్షిప్తం

మరుగుదొడ్డి నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ కృష్ణవేణి

మైలవరం, జనవరి 2: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా టాటా ట్రస్టు, సీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక శుద్ధిపేటలోని 5వ నెంబరు అంగన్‌వాడీ భవనంలో నిర్మిస్తున్న మరుగుదొడ్డి నిర్మాణానికి మైలవరం సర్పంచ్ నందేటి కృష్ణవేణి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ షహనాబేగం, టాటా ట్రస్టు కో ఆర్డినేటర్ కిరణ్, వార్డు మెంబరు సుధాకర్, టీడీపీ నాయకులు మల్లెల రాధాకృష్ణ, దూరు బాలకృష్ణ, భైరవ, సుభానీ, బాబూరావు పాల్గొన్నారు.

పైడూరుపాడు, రాయనపాడు గ్రామాల్లో జన్మభూమి నేడు

గొల్లపూడి, జనవరి 2: విజయవాడ రూరల్ మండల పరిధిలో పైడూరుపాడు, రాయనపాడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాయనపాడు కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. ఉదయం పైడూరుపాడు, మధ్యాహ్నం రాయనపాడులో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

సావిత్రిభాయి పూలే సేవలు చిరస్మరణీయం

గంపలగూడెం, జనవరి 2: గంపలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతిని కస్తూర్భ గాంధీ విద్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్పెషలాఫీసర్ శ్యామలను ఘనంగా సత్కరించారు. మొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సాయిత్రి భాయి పూలే సేవలు చిరస్మరణీయమని వక్తలు అన్నారు. ఆమె జయంతి రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్వాహకుడు నామాల శేషగిరిరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఇమ్మడి నరసింహారావు, కళాశాల అధ్యాపకులు వీనమ్మ, రాధ, జ్యోతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

» జన్మభూమిలో మంత్రి దేవినేని ఉమా

గొల్లపూడి, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మంత్రి దేవినేని ఉమా పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫైబర్ కనెక్టవిటీతో తక్కువ ధరకే ఇంటర్‌నెట్, కేబుల్ కనెక్షన్ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పట్టిసీమ నీటితో గొల్లపూడి, రాయనపాడు, గుంటుపల్లి, పైడూరుపాడు తదితర గ్రామాల్లో రెండు పంటలు పండించి ఎకరాకు 40 బస్తాలకు పైగా దిగుబడిని రైతులు సాధించారని తెలిపారు. అనంతరం రైతు బంధం పథకంలో రైతుకు ట్రాక్టర్, పంచాయతీకి చెత్త తొలగించే బ్యాటరీ ట్రాక్టర్, డ్వాక్రా గ్రూపులకు కోటి రూపాయల చెక్కును అందించారు. రూ.3 కోట్లతో నిర్మించనున్న విజయవాడ-జక్కంపూడి-గొల్లపూడి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, ఉపసర్పంచ్ చిగురుపాటి నాగరాజు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి ఉమా



దాములూరులో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

సంక్షేమ పథకాలు అందించేందుకే జన్మభూమి

మైలవరం టౌన్: అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం కోసమే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.శివయ్య పేర్కొన్నారు. మండలంలోని చంద్రాల పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ఏఎన్‌వీ నాంచారరావు, ఎంపీపీ బాణోతు లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు దొండపాటి రాము, సీడీపీవో లలిత కుమారి, ఎంఈవో రత్నశ్యాంబాబు, ఏవో రంగారావు, పీఏసీఎస్ అధ్యక్షురాలు గుంటక అన్నపూర్ణ, సర్పంచ్ రమేష్, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ రవికుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం

దాములూరు(ఇబ్రహీంపట్నం): సమస్యల పరిష్కారమే జన్మభూమి-మా ఊరు లక్ష్యమని జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమం మంగళవారం దాములూరు, చిలుకూరు గ్రామాల్లో నిర్వహించారు. 63 మందికి ప్రధానమంత్రి యోజన స్కాలర్‌షిప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, సర్పంచ్‌లు వెంకటేశ్వరమ్మ, కవిత, ఎంపీటీసీ అంకరాజు, ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చెవుటూరు, వెంకటాపురం గ్రామాల్లో..

జి.కొండూరు: అర్హులకు అన్ని సంక్షేమ పథకాలను అందించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తుందని మండల ప్రత్యేకాధికారి శివకుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చెవుటూరు, వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, జడ్పీటీసీ సభ్యుడు కాజ బ్రహ్మయ్య, సర్పంచ్‌లు సూరానేని సౌజన్య, వణుకూరి వరలక్ష్మి, ఉయ్యూరు వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నాగులూరులో వాగ్వాదం

రెడ్డిగూడెం: నాగులూరు గ్రామసభలో కొందరు అర్హులైన వారికి కూడా సంక్షేమ పథకాలు అందడం లేదంటూ సభ దృష్టికి తీసుకురాగా కొంత వాగ్వాదం జరిగింది. ప్రత్యేకాధికారి ఆంజనేయరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణనాయక్ వారికి సర్ది చెప్పారు. ఎంపీపీ నారాయణరావు పాల్గొన్నారు.



చెవుటూరులో రేషన్ కార్డుల పంపిణీ



నాగులూరులో మాట్లాడుతున్న ఎంపీపీ నారాయణరావు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి





సభలో మాట్లాడుతున్న రవీంద్రరావు, ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

జి.కొండూరు, జనవరి 2: కొత్త ఏడాది విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, ఇష్టపడి చదివి వాటిని సాధించుకోవాలని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ భోగినేని రవీంద్రరావు సూచించారు. మండలంలోని కవులూరులో శ్రీభోగినేని రాజగోపాలరావు-పుష్పావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 42వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రవాస భారతీయుడు కోమటి జయరాం వితరణతో పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని ఆయన సోదరుడు కోమటి సుధాకరరావు ప్రారంభించారు. డిజిటల్ తరగతి గది ఏర్పాటు కృషి చేసినందుకు పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ సభ్యుడు కాజ బ్రహ్మయ్య, ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు మాట్లాడుతూ భోగినేని కుటుంబం విద్యాలయం, గ్రంథాలయం, పశువైద్యశాలను నిర్మించడంతో పాటు షాదీఖానాకు రూ.10 లక్షలు వితరణ అందించారన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.సుధారాణి, హెచ్‌ఎం స్వరూపరాణి, భోగినేని సురేంద్ర, బొర్రా అశోక్‌కుమార్, సర్పంచ్ చిన్ని వెంకటేశ్వరరావు, మల్లికేశ్వరపు భవాని, వెంకటేశ్వరరావు, ఎన్.జానకిరామయ్య, బుజ్జిబాబు పాల్గొన్నారు.

టీడీపీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం, జనవరి 2: టీడీపీ మండల నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి దేవినేని ఉమా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో రామినేని రాజశేఖర్, చనమోలు నారాయణ, కూచిపూడి దిలిప్ కుమార్, కొక్కిలిగడ్డ జగన్, ఎం.రమేష్, శివరామ్, ఒడుగు అంకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీటీపీఎస్‌లో ఓసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

ఎన్టీటీపీఎస్ ఓసీ వెల్ఫేర్ అసోసీయేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను పరిపాలనా భవన సముదాయంలో సీఈ ఎం.పద్మసుజాత మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎపీ జెన్‌కో సంస్థ పరిరక్షణ కోసం ఉద్యోగులు ఐక్యంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పి.శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఎన్.శివప్రసాద్, ఎంవి.రమేష్‌బాబు, ప్రసాద్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





ఆవిష్కరిస్తున్న మంత్రి ఉమా, ఎన్టీటీపీఎస్‌లో ఓసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

ఎల్బీఆర్‌సీఈ విద్యార్థులకు కరాటే శిక్షణ

మైలవరం, జనవరి 2: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సహేలి గర్ల్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు కరాటే శిక్షణ మంగళవారం ప్రారంభించారు. శిక్షణ రెండు నెలల పాటు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ కరాటే శిక్షణ తరగతులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహేలి కన్వీనర్ ఎం.ఉమావాణి మాట్లాడుతూ గర్ల్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినుల ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు కుమారి, ఎం.సాయిలేఖ, డి.సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్కడక్కడా.. దాళ్వా నాట్లు

» నీటి వనరులు ఉన్న పొలాల్లో నాట్లు
» అధికంగా రెండో పంటగా మొక్కజొన్న వేస్తున్న రైతులు

జి.కొండూరు, జనవరి 2: మండల పరిధిలో అక్కడక్కడ దాళ్వా నాట్లు పడుతున్నాయి. ఈ ఏడాది దాళ్వా సాగుకు నీరు అందే పరిస్థితులు లేకపోవడంతో రైతులు నీటి వనరులు ఉన్న చోట, బోర్ల కింద మాత్రమే దాళ్వా నాట్లు వేస్తున్నారు. సాగునీటి ఇబ్బంది దృష్ట్యా దాళ్వా నాట్లు వేయవద్దని, ఆరుతడి పంటలనే సాగు చేయాలని అధికారులు చెప్పడంతో చాలా మంది రైతులు దాళ్వా సాగుపై ఆశలు వదిలేశారు. అయితే కవులూరు, వెలగలేరు, పైడూరుపాడు, రాయనపాడు తదితర ప్రాంతాల్లో అక్కడక్కడ దాళ్వా నాట్లు వేస్తున్నారు. బుడమేరు వరద మళ్లింపు కాలువ(బీడీసీ)పై మూడు చోట్ల వంతెన నిర్మాణం కారణంగా ఈ ఏడాది వీటీపీఎస్ రిటర్న్ వాటర్ బుడమేరు వరద మళ్లింపు కాలువకు, తారకరామా ఎడమ కాలువకు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో చెరువులకు, బుడమేరు వాగుకు దగ్గరగా ఉన్న పొలాల్లో మాత్రమే దాళ్వా నాట్లు వేస్తున్నారు. తారకరామా కుడి, ఎడమ కాలువకు దగ్గరగా ఉన్న పొలాల్లోనే దాళ్వా సాగు చేస్తున్నారు. అయితే బాపట్ల, రెడ్డిగూడెం తదితర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి నారు పీకడం, నాట్లు వేయడానికి కూలీలు ఎకరానికి రూ.4 వేలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది సార్వా నష్టాలను పూడ్చుకునేందుకు రైతులు దాళ్వా సాగు చేయడానికి కొంతమంది రైతులు పూనుకున్నారు. అధికారులు సూచనల మేరకు చాలా వరకు దాళ్వా సాగు తగ్గింది. చేసేది లేక చాలా మంది రైతులు రెండో పంటగా మొక్కజొన్న సాగు చేస్తున్నారు.


కవులూరులో నాట్లు వేస్తున్న కూలీలు

చెస్ పోటీల్లో గొల్లపూడి విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులతో ప్రిన్సిపాల్ పద్మావతి

గొల్లపూడి, జనవరి 2: కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ అకాడమీ నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ముగ్గురు విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు సాధించారని ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అండర్- 12 కేటగిరిలో పార్థివ్ ఆనంద్, ధ్రువ వెంకటసాయితేజ, అర్జున్ భరద్వాజ్ బహుమతులు సాధించారన్నారు. అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో సునంద రెండో లెవల్ మొదటి బహుమతి కైవసం చేసుకున్నట్లు తెలిపారు. సెక్రటరీ కొమ్మిరెడ్డి చైతన్య పాల్గొన్నారు.

సంక్షిప్తం

సీఎంను కలిసిన తెలుగు యువత


సీఎంకు బొకే అందజేస్తున్న తెలుగు యువత నాయకుడు శివయాదవ్

ఇబ్రహీంపట్నం, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబును మంగళవారం వెలగపూడి సచివాలయంలో కలిసి బీసీల సమస్యలను వివరించినట్లు తెలుగు యువత రాష్ట్ర నాయకుడు చెన్నుబోయిన శివయాదవ్ తెలిపారు. వెనుకబడిన వర్గాల్లో యాదవులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని కోరామన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు.

బొట్టు పెట్టి ఆహ్వానం


జన్మభూమికి ఆహ్వానిస్తున్న సాధికారమిత్ర

రెడ్డిగూడెం, జనవరి 2: మండల పరిధిలోని నాగులూరు, పాతనాగులూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభలకు సాధికారిత మిత్రలు ప్రతి కుటుంబాన్ని బొట్టుపెట్టి ఆహ్వానించినట్లు వెలుగు ఏపీఎం రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తనాగులూరు గ్రామ సభలో 17 గ్రూపులకు రూ.1.17 కోట్ల రుణా పంపిణీ చేశామన్నారు. స్కాలర్‌షిప్‌లు 121 మందికి రూ.1.52లక్షలు, పాతనాగులూరు గ్రామసభలో 13 గ్రూపులకు రూ.64 లక్షలు, 32 మందికి రూ.38,400 స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు తెలిపారు.

బెంచీల వితరణ

మైలవరం, జనవరి 2: మండలంలోని పొందుగల మండలపరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు రూ.20 వేలు విలువైన స్కూల్ బెంచీలను గ్రామానికి చెందిన ఉప్పు రాజగోపాల్ మంగళవారం బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలాజీ, రమాదేవి, రమణ, ఉప్పు రామాంజనేయులు, గుంజి వెంకటేశ్వరరావు, అన్నవు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


బెంచీలు అందిస్తున్న దాత రాజగోపాల్, తదితరులు

దొనబండలో ఘనంగా ముగ్గురమ్మల జాతర


జాతరలో పాల్గొన్న మంత్రి దేవినేని ఉమా తదితరులు

ఇబ్రహీంపట్నం, జనవరి 2: ప్రతి ఏటా దొనబండలో నిర్వహించే ముగ్గురమ్మల జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతరలో మంత్రి దేవినేని ఉమా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ కన్నమ్మ మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. క్వారీ క్రషర్లకు నిలయంగా ఉన్న ప్రాంతంలో ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది వలస కార్మికులు జీవనోపాధి కోసం 35 ఏళ్ల క్రితం వచ్చి, స్థిరపడ్డారు. నిత్యం ప్రమాదపు అంచుల్లో పని చేసే తమకు ఎటువంటి కష్టం రాకుండా ఉండాలని కోరుతూ కాళికామాత, మెరిమ్మ, సత్తెమ్మల విగ్రహాలను నెలకొల్పి ప్రతి ఏటా జాతర నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మంత్రి ఉమా మాట్లాడుతూ ముగ్గురమ్మల జాతర ప్రాంగణంలో కల్యాణ మండపం, సామాజిక భవన నిర్మాణాలు ఏడాదిలోగా పూర్తి చేయాలని స్థానిక నేతలకు సూచించారు. నిధులను బీసీ కార్పొరేషన్‌తో మాట్లాడి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంపాల సీతారామయ్య, రామినేని రాజశేఖర్, చల్లగుండ్ల చిన నాగేశ్వరరావు, భాస్కరరావు, ప్రభాకరరావు పాల్గొన్నారు.

సీపీఐ జాతీయ సభలను జయప్రదం చేయాలి

రెడ్డిగూడెం, జనవరి 2: విజయవాడలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న సీపీఐ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కోటేశ్వరరావు పేర్కొన్నారు. రాఘవాపురంలో మంగళవారం పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో జరగనున్న సీపీఐ జాతీయ కమిటీ సమావేశాలకు అన్ని రాష్ట్రాల నుంచి మార్క్సిస్టు మేధావులు, జాతీయ నాయకులు తరలి వస్తున్నారన్నారు. 36 ఏళ్ల తరువాత మన జిల్లాలో జాతీయ సమితి సమావేశాలు జరుగుతుండటం గర్వకారణమన్నారు. జాతీయ మహా సభల్లో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, నాయకులు కట్టా సుబ్బారావు, చిట్టేటి శ్రీరాములు, నంబిక శ్రీను, నరసింహారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు

రెండో రోజు ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

ఇబ్రహీంపట్నం, జనవరి 2: ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం రెండో రోజూ కొనసాగాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొండితోక విజయకుమార్, ఆధోని మాదిగ, వేణుగోపాల్ మాదిగ, ప్రభాకర్ మాదిగ కృష్ణ మాదిగ పాల్గొన్నారు. నియోజకవర్గ బీసీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు నిడుముక్కల శంకర్రావు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలని కోరారు.



రాయనపాడులో రిలే నిరాహారదీక్ష

సీఎం చంద్రబాబు మాటలు ఏమయ్యాయి..

గొల్లపూడి: ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు పెద్ద మాదిగ అవుతానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు ఏమయ్యాయని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంద వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రాయనపాడులో చేపట్టిన రిలే దీక్షల్లో మంగళవారం రెండో రోజు పంచాయతీ కార్యదర్శి వి.ప్రసాద్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ మౌనం వీడి వర్గీకరణపై నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కె.రవి, ఎ.పాపారావు, పి.బాలు పాల్గొన్నారు. వారికి ఎంఈఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరపల్లి విక్టర్‌బాబు, ఎంఎల్ఎఫ్ దేవరపల్లి బాబూరావు, సీపీఐ నాయకులు పెయ్యల వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు.


మద్దతు తెలుపుతున్న బీసీ సంఘం నాయకుడు శంకర్రావు

పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి

రెడ్డిగూడెం: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో తీర్మానం చేసి, అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్లాలనే నినాదంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు రెడ్డిగూడెంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపవాస దీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది వీరయ్య, మల్లాది రామారావు, నాగేశ్వరరావు, సురేష్, సాయిబాబా, వెంకటేష్, చాట్ల రాబర్ట్, పడిశాల బాబు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతికి.. కాలుష్య కాటు



ప్రసంగిస్తున్న సుభాష్ పాలేకర్



భోజనం చేస్తున్న మహిళా రైతులు



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న రైతులు

- రసాయనిక ఎరువులు, పురుగుమందులతో చేటు
- అనావృష్టికి ఇదీ ఓ కారణం
- సేంద్రియం పేరుతో రైతులను దోచుకుంటున్న సంస్థలు
- శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

గుంటూరు, జనవరి 2, (ఆంధ్రజ్యోతి): వాతావరణ కాలుష్యానికి రసాయన ఎరువులు, పురుగు మందులే ప్రధాన కారణమని పెట్టుబడి లేని సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు బైబిల్ మిషన్ గ్రౌండ్‌లో మంగళవారం ప్రకృతి సేద్యంపై మూడో రోజు శిక్షణ తరగతులు కొనసాగాయి. పాలేకర్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల వ్యర్థ పదార్థాలను పంట పొలాల్లో దగ్ధం చేయడం వల్ల ఆ పొగ గాలిలో కలిసి తేమ శాతం తగ్గి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నట్లు చెప్పారు. ఢిల్లీ, హరియాణా ప్రాంతాల్లో రైతులు ఈ విధంగా చేయడం వల్ల వాతావరణ కాలుష్య సమస్య వచ్చిందన్నారు.

సేంద్రియం పేరుతో మోసం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని కొన్ని సంస్థలు సేంద్రియ పేరుతో రైతులను మోసగిస్తున్నట్లు చెప్పారు. సహజ వనరుల ద్వారానే వివిధ రకాల పంటల్లో చీడపీడలను నివారించుకోవచ్చన్నారు. అందుబాటులో ఉన్న సహజ వనరులను ఉపయోగించుకోవడమే పెట్టుబడి లేని వ్యవసాయం అన్నారు. జాతీయ స్థాయిలో ప్రకృతిసేద్యం అమలుచేస్తున్న రైతులు అన్ని విధాలుగా బలపడినట్లు చెప్పారు. కేరళలో కూడా సకాలంలో వర్షాలు రావడం లేదన్నారు. వాతావరణంలో సమతుల్యత లోపించడం వలనే ఈ సమస్యలు వచ్చాయన్నారు.



హాజరైన ప్రకృతి సేద్యం ఉద్యోగులు

రైతుల్లో అవగాహన పెంచాలి

ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రాజశేఖర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి లేని ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రకృతి సేద్యం విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాల వారిగా కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకొని ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. వ్యవసాయశాఖ సలహాదారుడు పెండేకంటి విజయకుమార్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యం వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. శిక్షణా తరగతుల్లో ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, వ్యవసాయ శాఖ జేడీ విజయ భారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు. జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత భవనం జయరామిరెడ్డి (తాళ్లూరు), జీడీసీసీబీ విశ్రాంత మేనేజర్ పట్టాభి, సీపీఎం జిల్లా మాజీ కార్యదర్శి ఈదా మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆచరిస్తే పోలా..

'ఏ పెట్టుబడి పెట్టకుండా పంటలు పండుతాయంటున్నారు.... ఇది సాధ్యమేనా... సాధ్యమైతే... శాస్త్రవేత్తలు, విశ్వవిద్యాలయాలు ఎందుకు...?' అంటూ కొందరు రైతులు ప్రశ్నించారు. సుమారు నాలుగు దశాబ్దాల నుంచి వ్యవసాయ రంగంలో కొనసాగుతున్న రైతులు అనేక మం ది తమ అనుభవాలను చర్చల్లో వెలిబుచ్చుతున్నారు. పాలేకర్ విధానాల ప్రయోగం చేసి ఎకరమో, రెండు ఎకరాల్లో వేద్దామంటే నష్టం వస్తే ఎవరు భరిస్తారని పిల్లలు ప్రశ్నిస్తున్నట్లు వృద్ధులు తెలిపారు. దీనికి పెట్టుబడి లేదు.. ముందు కొద్ది పంటలు వేసి మంచి ఫలితాలు వస్తే దశల వారిగా దీనిని పెంచుకోవచ్చు.. అంటూ కొంత మంది చెప్పారు.

శిక్షణకు ఐటీ రంగ యువకులు..

ఈ శిక్షణ తరగతులకు ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఐటీ రంగం నిపుణులు హాజరయ్యారు. వీరంతా ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకొని శిక్షణలో పాల్గొన్నారు. అమెరికా, ఇంగ్లండ్ ఇతర ప్రాంతాల్లో ఎంఎస్ పూర్తిచేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నవారు పెట్టుబడిలేని వ్యవసాయం చేస్తామంటూ ముందుకురావడంపై సీనియర్ రైతులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

మంగళవారం ఉదయం అల్పాహారం బాగోలేదంటూ కొందరు రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశా రు. దీంతో ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల్లో నాణ్యతను పాటిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు. కొంతమంది మహిళలు సైతం భోజన ఏర్పాట్లపై పెదవి విరుస్తున్నారు.



ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్

ప్రభుత్వ ప్రోత్సాహం

వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారు పెండేకంటి విజయకుమార్



ప్రకృతి సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు ఆ శాఖ ప్రభుత్వ సలహాదారుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి పెండేకంటి విజయ్‌కుమార్ అన్నారు. రైతుకు, వినియోగదారుడుకు, భూమికి, పర్యావరణానికి మేలు జరగాలనే భావనతో పెట్టుబడి లేని వ్యవసాయంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఆంధ్రజ్యోతితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. '2017లో లక్షా 40వేల మంది రైతులను ఈ రంగాలోకి తెచ్చి మెరుగైన ఫలితాలు సాధించాం. వరిలో 10 నుంచి 20శాతం, వేరుశనగలో 30శాతం, రాగిలో 30శాతం అధిక దిగుబడులు సాధించాం. ఈ సంవత్సరం మొదటి దశలో 5లక్షల రైతులను ప్రకృతి సేద్యంలోకి మలచాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఈ సేద్యానికి శాస్త్రీయత కల్పించాల్సి ఉంది. దీనికోసం అంతర్జాతీ, జాతీయ సంస్థలను భాగస్వామ్యం చేసి ఆదిశగా అడుగులు వేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) నిధులు ద్వారా రైతులో అవగాహన పెంచుతున్నాం. బెంగళూరుకు చెందిన అజిత్ ప్రేమ్‌జీ సంస్థ కూడా ఏపీలో ఈ రంగాన్ని మెరుగు పరచటానికి రూ.100కోట్లతో ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది..' అని వివరించారు.

యూకే నుంచి వచ్చా..

ప్రకాశం జిల్లా ఉలవపాడులో ప్రాథమిక విద్య పూర్తి చేసి.. చెన్నై ఐఐటీలో చదవి యూకేలో మొబైల్ సాఫ్ట్‌వేర్‌లో పనిచేస్తున్నాను. పండుగకు మా ఊరికి వస్తే అంతా కలుషితమే. ఈ పరిస్థితిలో ఊళ్లోనే ఉండి వ్యవసాయం చేసుకుందామనుకుటున్నా. ఇంట్లోవారు వద్దంటున్నారు.. అయినా ఒప్పిస్తా. ప్రకృతి సేద్యం వల్ల కచ్చితంగా మంచి ఫలితాల ఉండటంతో పాటు కాలుష్య నివారణ ఉంటుందని బలంగా నమ్ముతున్నా.



- సీహెచ్ కోటిలింగయ్య, ఎన్నారై

11ఏళ్లు అమెరికాలో ఉద్యోగం చేశా..

మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నేను అమెరికాలో 11ఏళ్లు ఉద్యోగం చేశా. మహబూబ్‌నగర్‌లో భూములు కొన్నా... అక్కడ ప్రకృతి సేద్యంతో వ్యవసాయం చేయాలనుకుంటున్నా. సుభాష్ పాలేకర్ పెట్టుబడి లేని వ్యవసాయ అంశాలను ఇంటర్‌నెట్‌లో పరిశీలించా. అవి ఎంతో నచ్చాయి. ఈ ఏడాది నుంచి పె ట్టుబడి లేని వ్యవసాయం చేయాలని భావిస్తున్నా.



- కే అర్జున్‌కుమార్ ఐటీ ఉద్యోగి, బెంగళూరు

గో ఆదారిత వ్యవసాయమే మేలు

వ్యవసాయంలో గోవుల పాత్ర మరవ లేనిది... దీనిని ఇస్కాన్ సంస్థ ఎప్పుడో గుర్తించింది. ఎంసీఏ పూర్తి చేసిన తరువాత ఇస్కాన్‌లో కొనసాగుతున్నా. ప్రస్తుతం చీరాల కేంద్రంలో ఉన్నా... మా సంస్థలో గో ఆధారిత వ్యవసాయ విభాగం ఉంది. దాని ద్వారా రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం. మా సంస్థ ద్వారా 108గ్రామాల్లో ఈ విధానం అమల్లో ఉంది. దీనిని మరింత వృద్ధి చేస్తాం.



- సిద్దా బలరాందాసు

కేజీ పెసలు రూ.85కు విక్రయించా..


నేను నాకున్న పొలంలో శాంపిల్‌గా అరెకరంలో పెట్టుబడి లేని వ్యవసాయ పద్ధతిలో పెసర సేద్యం చేశా. 220 కేజీల దిగుబడి అయింది. వాటిని విడిగా కేజీ రూ.85కు అమ్మా. అప్పుడు బయట మార్కెట్ ధర కేవలం రూ.40మాత్రమే. ప్రకృతి సేద్యంతో దిగుబడి పెరగటంతో పాటు నాణ్యమైన ఉత్పత్తి వచ్చింది. ఆరెకరాల్లో పెసర, అముదం, వేరుశనగ, అరటి సాగు చేస్తున్నా. కేవలం కషాయాలతోనే చీడను ఎదుర్కొన్నా. కొన్ని కషాయాలను తయారుచేసి అమ్ముతున్నాను. ప్రకృతి సేద్యంతో భూమి బాగుపడింది.



- సీహెచ్ చిన్నప్ప, అనంతపురం

పురుగుమందులపై నమ్మకం పోయింది

ఖరీదైన పురుగుమందులు వాడుతున్నా అవి పనిచేస్తాయన్న నమ్మకం పోయింది. కల్తీ, నకిలీ విత్తనాలు, ఎరువులతో ఖర్చు పెరగటం తప్పా లాభసాటి లేదు. అందుకే ప్రతకృతి వ్యవసాయం గురించి తెలుసుకుం దామని తరగతులకు వచ్చా. పద్ధతి అయితే బాగుంది. అచరణ సాధ్యమా కాదో వేచి చూడాలి.



- జంగా బసివిరెడ్డి, నిడమర్రు

బొట్టుపెట్టి పిలవండి

▸▸ కలెక్టర్ లక్ష్మీకాంతం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : జన్మభూమి ప్రజల పండుగని ప్రజలను బొట్టు పెట్టి పిలవాలని కలెక్టర్ లక్ష్మీకాంతం చెప్పారు. మంగళవారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో జన్మభూమి గ్రామ సభలపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. జన్మభూమి గ్రామ సభల్లో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి చర్చతో పాటు గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్ధి పొందిన లబ్ధిదారులతో గ్రామ సభల్లో మాట్లాడించాలన్నారు. జన్మభూమి ముగింపు రోజు 11న గ్రౌండింగ్ మేళా నిర్వహించి అన్ని ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఉపకరణాలు లబ్ధిదారులకు అందజేయాలన్నారు. సభల్లో దుల్హన్ పథకం, విద్యోన్నతి, జగ్జీవన్ జ్యోతి, ఆరోగ్య రక్ష, ఎన్టీఆర్ భరోసా, జలసిరి, పంటకుంటలు వంటి పథకాలను సభల్లో వివరించాలని ఆదేశించారు. ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా మరుగుదొడ్ల వినియోగంపై గ్రామ సభల్లో వివరించాలన్నారు. జిల్లాలో ఆర్థికేతర సమస్యలన్నింటినీ మంగళవారం సాయంత్రంలోగా పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.

ఆకట్టుకున్న భళా డింగరి

విజయవాడ కల్చరల్, జనవరి 2 : రాష్ట్ర సాంస్కృతిక శాఖ, మహతి క్రియేషన్స్, సినీ నటుడు సుబ్బరాయశర్మ సంయుక్త ఆధ్వర్యంలో సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సాంఘీక నాటకోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం మూడు నాటికలు ప్రదర్శించారు. నంద్యాలకు చెందిన కళారాధన శ్రీ గురురాజ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన "భళా డింగరి" బాల నాటిక చక్కని సందేశాన్ని అందించింది. బి.కమలాకర్ రచనకు డాక్టర్ జి.వి.రవికృష్ణ దర్శకత్వం వహించారు. చిన్నారులు చక్కని నటనతో అద్భుత ప్రతిభను చాటారు. నగరానికి చెందిన జనశ్రేణి బృందం ప్రదర్శించిన "గుర్తుతెలియని శవం" నాటిక ఆలోచింపజేసింది . యల్లాప్రగడ భాస్కరరావు నాటకీకరణలో వై.ఎస్.కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించారు. పెదకాకానికి చెందిన గంగోత్రి సంస్థ ప్రదర్శించిన "పచ్చ చందురుడు" నాటిక ఆద్యంతం ఆసక్తిగా సాగింది. బొక్కా శ్రీనివాసరావు నాటకీకరణలో నాయుడు గోపి దర్శకత్వం వహించిన ఈ నాటిక ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. నటుడు, దర్శకుడు అద్దండి ప్రసాద్, జె.ఆర్.కె.మూర్తిని, నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎస్.నరసరాజు, ఎన్.వి.ఎల్.నాగరాజు, ఎం.సి.దాస్‌లు పాల్గొని సత్కరించారు.

అలరించిన సంగీత కచేరీ

విజయవాడ కల్చరల్, జనవరి 2 : సంగీత సన్మండలి ఆధ్వర్యంలో సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం 17 బృందాలు పాల్గొన్నాయి. సుమారు 60 మంది కళాకారులు సంగీత కచేరీలో పాల్గొని త్యాగరాజస్వామికి సంగీత నీరాజనాలు అర్పించారు. అండవల్లి శారద వీణావాద్యంతో ప్రారంభమైన కచేరి గుంటూరుకు చెందిన పాటిండ్ల జానకి గాత్ర కచేరీతో ముగిసింది.

ఐఈఏ సమావేశాలతో వర్సిటీకి ఖ్యాతి

● ఇది ఏఎన్‌యూ చరిత్రలోనే ఓ మైలురాయి ● సమష్టి కృషితోనే విజయవంతం ● వైస్ చాన్సలర్ రాజేంద్రప్రసాద్





మాట్లాడుతున్న వీసీ ఎ.రాజేంద్రప్రసాద్, హాజరైన అధ్యాపకులు, పరిశోధకులు

ఏఎన్‌యూ, జనవరి 2: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం చరిత్రలో భారత ఆర్థిక సంఘం సమావేశాలు ఓ మైలురాయిగా మిగిలిపోతాయని వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. డైక్‌మెన్ ఆడిటోరియంలో మంగళశారం ఐఈఏ విజయవంత సమావేశం జరిగింది. వీసీ మాట్లాడుతూ సమష్టి కృషితోనే ఈ సమావేశాలు విజయవంతం అయ్యాయన్నారు. వర్సిటీకి ఎనలేని ఖ్యాతి లభించిందన్నారు. గత ఏడాది నాక్ ఎ గ్రేడ్, జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు రావడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో క్రీడల నిర్వహణలో ఉత్తమ వర్సిటీగా నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఐఈఈ సమావేశాల వియవంతంలో కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐఈఏ సమావేశాల విజయవంతానికి కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య ఎస్.విజయరాజ్, వైస్ చైర్మన్ ఆచార్య పి.నరసింహారావు, కార్యదర్శి డాక్టర్ వరదరాజన్, ఐఈఏ నోడల్ అధికారి పాండదాస, జిల్లా కలెక్టర్ కోన శశిధర్, ఎస్పీ విజయరావుకు కృతజ్ఞతలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ మాట్లాడుతూ సమావేశాలకు నియమించిన కమిటీలు, సభ్యులు నియమ నిబద్ధతతో పని చేశారని కొనియాడారు. లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎం.కోటేశ్వరరావు, వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఎంవిఎన్ శర్మ, గుంటూరు జిల్లా ఎకనామిక్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, నూటా అధ్యక్షులు డాక్టర్ జి.రోశయ్యలు మాట్లాడారు. అనంతరం జిల్లా ఎకనామిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య కె.రోశయ్య, ప్రిన్సిపాల్స్, ఆచార్య నూర్‌బాషా అబ్దుల్, ఆచార్య చందన్, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య జానకీ రామ్, వర్సిటీ పాలక మండలి సభ్యులు ఆచార్య కోడెల వెంకట్రావు, సీడీఈ డైరెక్టర్ ఆచార్య శంకరపిచ్చయ్య, ఎకనామిక్స్ విభాగపు కో ఆర్డినేటర్ కె.మధుబాబు, అన్ని కమిటీల కన్వీనర్‌లు, సభ్యులు పాల్గొన్నారు. వర్సిటీ పాలక మండలి సభులు, ఐఈఏ లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎం.కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

4 మండలాలకు ఆమోదం

▸▸ గెజిట్ ముద్రణకు ప్రిలిమనరీ నోటిఫికేషన్

▸▸ నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశం

▸▸ ప్రజల్లో విస్తృత అవగాహనకు ఏర్పాట్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరాన్ని నాలుగు మండలాలుగా విభజించేందుకు రెవెన్యూ శాఖ పంపిన ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. గెజిట్ నోటిఫికేషన్ వెలువడగానే.. సీసీఎల్‌ఏ నుంచి జిల్లా రెవెన్యూ యంత్రాంగానికి ప్రొసీడింగ్స్ రానున్నాయి. సిబ్బంది, బడ్జెట్ కేటాయింపులకు సంబంధించి జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఇచ్చే నివేదిక ఆధారంగా సీసీఎల్‌ఏ రాష్ట్ర ఆర్థిక శాఖ దృష్టికి తీసుకువెళుతుంది. ఆ శాఖ అనుమతులు మంజూరు చేయగానే అధికారికంగా నగరంలో నాలుగు తహసీల్దార్ కార్యాలయాలు కొలువు తీరతాయి.

ప్రభుత్వానికి ఇక్కడి రెవెన్యూ అధికారులు పంపిన ప్రతిపాదనల ప్రకారం తూర్పు మండలాన్ని 21.77 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేలా విభజించారు. ఈ మండలం పరిధిలో పటమట, మొగల్రాజపురం, గుణదల, ప్రాంతాలు రెవెన్యూ గ్రామాలు గా ఉంటాయి. కార్పొరేషన్‌కి సంబంధించి 1, 2, 3, 4, 6, 7, 8, 9, 10, 11, 12, 14 డివిజన్లు దీనిలోకి వస్తాయి. మొత్తం 12 మున్సిపల్ డివిజన్లు ఇందులోకి వస్తాయి.

నూతన మండల జనాభా 2,31,72 మంది. మొత్తం 12 డివిజన్ల పరిధిలో ఎస్సీలు 2343, ఎస్టీలు 2,420, బీసీ-ఓసీలు కలిపి 2,05,874 మంది ఉంటారు.సెంట్రల్ జోన్ కవర్ చేసే మాచవరం, పటమట పోలీసు స్టేషన్లు ఈ మండల పరిధిలోకి వస్తాయి.

మధ్య మండలాన్ని 12.86 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విభజించారు. మండల కేంద్రంగా 'గాంధీనగర్' ఉంటుంది. విజయవాడ టౌన్ పోర్షన్ నూతన మండలం పరిధిలోకి వస్తుంది. 13, 14, 15, 16, 17, 18, 19, 21, 22, 23, 24, 36, 40, 41, 42, 43 , 44, 48, 50 మున్సిపల్ డివిజన్లు ఈ మండలం పరిధిలోకి వస్తాయి. మొత్తం 2,63,943 మంది జనాభా దీని పరిధిలోకి వస్తారు. ఈ మండలంలో ఎస్సీ జనాభా 35,210, ఎస్టీలు 4,046, ఓసీ, బీసీలు కలిపి 2,24,687 మంది ఉంటారు. సౌత్‌జోన్ కవర్ చేసే గవర్నర్‌పేట, సూర్యారావు పేట, కృష్ణలంక పోలీసు స్టేషన్లు ఈ మండలం పరిధిలోకి వస్తాయి.

ఉత్తర మండలాన్ని 13.22 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తారు. ఈ మండల కేంద్రంగా అజిత్ సింగ్ నగర్ ఉంటుంది. ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం, విజయవాడ గ్రామీణ పోర్షన్ కొంత ఈ మండలంలో రెవెన్యూ గ్రామాలుగా ఉంటాయి. 5, 20, 45, 46, 47, 49 (పార్ట్), 51 , 52 (పార్ట్), 53, 54, 55, 56, 57, 58, 59 (పార్ట్) కలిపి మొత్తం 15 మున్సిపల్ డివిజన్లు ఈ మండలం పరిధిలోకి వస్తాయి. జనాభా 2,06,406గా ఉంటుంది. మండల జనాభాలో ఎస్సీలు 19,334, ఎస్టీలు 3955, ఓసీ - బీసీలు 1,83,117 మంది ఉన్నారు. అజిత్‌సింగ్ నగర్, నున్న, సత్యనారాయణపురం పోలీసు స్టేషన్లు నూతన మండలం పరిధిలోకి వస్తాయి.

పశ్చిమ మండలం 12.12 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. మండల కేంద్రం భవానీపురం. భవానీపురం, విద్యాధరపురం, విజయవాడ టౌన్ పోర్షన్‌లోని కొంత భాగం రెవెన్యూ గ్రామాలుగా ఉంటాయి. 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 37, 38, 39, 49(పార్ట్), 52 (పార్ట్) మొత్తం 16 మున్సిపల్ డివిజన్లు మండలంలోకి వస్తాయి. మండల జనాభా 3,02,076గా ఉంటుంది. ఎస్సీలు 18,568, ఎస్టీలు 4,502, ఓసీ - బీసీ జనాభా 2,79,006 ఉంటారు. వన్‌టౌన్, టూటౌన్ పోలీసు స్టేషన్లు ఈ మండల పరిధిలోకి వస్తాయి.

చరిత్రకు తాళాలు..



మొగల్రాజపురం(విజయవాడ), జనవరి 2: మొగల్రాజపురంలోని గుహలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. సిద్ధార్థ కళాశాల జంక్షన్ వద్ద, బోయపాటి మాధవరావు రోడ్డు మలుపులో, శివగిరి కొండకువెళ్లె దారిలో, మధు కళామండపం వద్ద, రెడ్ సర్కిల్ వద్ద ఉన్న గుహలు ఎప్పుడు చూసినా తాళాలు వేసే ఉంటున్నాయి. ఈ గుహలు కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో ఉండడం వల్లే ఈ పరిస్థితి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ గుహలు ఏ కాలం నాటివి, సందర్శన వేళలు ఎప్పుడు అనే వివరాలతో బోర్డులు ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని సందర్శకులు కోరుతున్నారు.



పుస్తక మహోత్సవంలో నేడు

- ● సీవీ సాహిత్యవేదికపై..
- ◆ మధ్యాహ్నం 3.00 గం. :
- ● సాహితీ సదస్సు
- 'సాహితీ సృజనలో స్త్రీలు' ప్రసంగాలు
- ◆ సాయంత్రం 6 - 7 గం. మధ్య : తెలుగు భాషా చరిత్ర సదస్సు, శతవసంతాల తెలుగు కథ
- ◆ రాత్రి 7-8 మధ్య : 'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకావిష్కరణ
- ● అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై..
- ◆ సా. 6 గంటలకు : విద్యార్థులకు చిత్రాల ఆధారంగా కథా రచన పోటీలు


క్రిస్టల్స్ ఖనిజాలు



క్రిస్టల్స్ పిరమిడ్లు

భలే భలే క్రిస్టల్స్


క్రిస్టల్ ఖనిజాలను ఎప్పుడైనా చూశారా? స్టాల్ నెంబర్ 5లో శ్రీ క్రిస్టల్స్ వారు వీటిని అందుబాటులో ఉంచారు. ఇవి వజ్రాల వలే ధగధగలాడుతున్నాయి. క్రిస్టల్ ఖనిజాలను సానబెట్టి తయారు చేసిన బాల్స్, పిరమిడ్లను ప్రదర్శించారు.


క్రిస్టల్ పొడితో తయారు చేసిన బొమ్మలను చూపిస్తున్న నిర్వాహకురాలు

చే జీవిత పుస్తకాలు



చే బొమ్మలంటే యువతకు ఒక క్రేజ్. అందుకే టీ షర్టులు మొదలు బైకుల వరకు అన్నింటి మీదా చే బొమ్మలు కనిపిస్తుంటాయి. అయితే చే గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. చే గువేరా.. లాటిన్ అమెరికా విప్లవ వీరుడు.. స్ఫూర్తినిచ్చే ఈయన జీవిత కథ సులభంగా అర్థమయ్యేలా మినీ పుస్తకాలు పుస్తక మహోత్సవంలో సందడి చేస్తున్నాయి.



మళ్లీ మళ్లీ తెరిచి చూసుకునే కానుక పుస్తకం మాత్రమే..
- గ్యారిసన్ కైలర్

పుస్తక పరిచయం

యశోబుద్ధ

మనకు తెలియని యశోధర కథ



యశోధర సిద్ధార్థుని భార్య. ఆమె బాలింతగా ఉండగా ఓ రాత్రి.. ఏడు రోజుల పసివాడు రాహులుడితో నిద్రిస్తుండగా సిద్ధార్థుడు బుద్ధత్వం కోసం మహాభినిష్క్రమణం చేశాడు. మనకు యశోధర గురించి తెలిసింది ఇంత వరకే. ప్రపంచంలోని జీవులన్నింటి పట్లా దయగలవాడు.. శత్రువులను సయితం ప్రేమించగల సిద్ధార్థుడు తాను ప్రేమగా ప్రేమించే యశోధరను, లోకమే చూడని పసిబిడ్డను వదిలి వెళ్లడం సాధ్యమేనా?.. ఈ ప్రశ్నల నుంచి పుట్టినదే 'యశోబుద్ధ' నవల. ఈ లోకమంతా నిండి ఉన్న దుఃఖానికి హేతువును కనుగొనేందుకు సత్యాన్వేషణ సాధించినవాడు, నాలుగు గోడల మధ్య మగ్గిపోత్ను స్త్రీలు ఆధ్యాత్మిక మార్గంలో ప్రవేశించేందుకు అవకాశం కల్పించినవాడు బుద్ధుడు. ఇదంతా యశోధర సహకారం లేకుండానే సాధ్యమ యిందా? అతడు ఆ మార్గంలో నడిచేందుకు ఆమె ఎలా సహకరించింది? శాంతిని కాంక్షించే బుద్ధుడు కత్తులు దూసుకుంటున్న శత్రువుల మధ్య నిలబడి భయంకరమైన యుద్ధాన్ని నిలువరించడం వెనుక యశోధర చూపిన తెగువ ఎటువంటిది? సమస్త భోగాల మీదా అసహనంతో ఉన్న బుద్ధుడు భార్యా బిడ్డల బంధం గురించి ఆలోచనలో పడినపుడు ఆమె ఏమి చెప్పి అతనిని జ్ఞానాన్వేషణలో సాగమని ప్రోత్సహించింది? తెలుసుకోవాలంటే యశోధర వ్యక్తిత్వాన్ని పరిచయం చేస్తూ, ఆద్యంతం ఆసక్తిగా సాగే 'యశోబుద్ధ' నవల చదివి తీరాల్సిందే. స్త్రీవాద కోణం నుంచి ఎన్నో నవలలను, కథలను.. మనకు అందించిన ప్రముఖ రచయిత్రి ఓల్గా రచించిన ఈ నవల పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని **ప్రజాశక్తి, విశాలాంధ్ర, నవోదయ** మరికొన్నిస్టాల్స్‌లో ఈ నవల లభ్యమవుతోంది.
ధర : రూ.100

-సిటీడెస్క్, విజయవాడ




పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని స్టాల్స్‌లో విద్యార్థులు

29వ విజయవాడ పుస్తక మహోత్సవం
నవ్యాంధ్ర పుస్తక సంబరాలు





రెండో రోజూ అదే ఆదరణ

» పుస్తక మహోత్సవాన్ని సందర్శిస్తున్న వారిలో విద్యార్థులు, యువకులే ఎక్కువ

విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : 29వ పుస్తక మహోత్సవంలో రెండోరోజైన మంగళవారం కూడా విద్యార్థులు, యువతీ యవకుల అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయత్రం ఐదు గంటల నుంచి విద్యార్థులు స్టాల్స్ వద్ద బారులు తీరారు. వీరితో పాటు 40 నుంచి 50 సంవత్సరాల లోపు వారు అధికంగా కనిపిస్తున్నారు. తొలిరోజు 35 వేల నుంచి 40 వేల మంది సందర్శకులు రాగా, రెండో రోజు 60 వేల మంది వరకు వచ్చి ఉంటారని అంచనా వేస్తున్నారు.

గతంలో కంటే ఈ సారి విద్యార్థులు, వివిధ రకాల పోటీ పరీక్షలకు హాజరయ్యే వారు పెరగారు. వివిధ రకాల పోటీ పరీక్షలకు శిక్షణ పొందే వారు ఈ పుస్తక ప్రదర్శనకు వచ్చి చరిత్ర, విజ్ఞానం, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను కొనుగోలు చేయడం పట్ల ఆసక్తి కనపరుస్తున్నారు. ఇక్కడ కొలువు తీరిన విభిన్న పుస్తకాలు వారిలో పుస్తకాభిమానం పెంచడానికి దోహద పడుతున్నాయి. ప్రధానంగా పుస్తక మహోత్సవంలో కేజీ నుంచి పీజీ వరకు అకడమిక్ బుక్స్ కొలువుతీరాయి. సులభ తరమైన విశ్లేషణతో వేలాది పుస్తకాలు అందుబాటులోకి రావడంతో వాటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి కనపరుస్తున్నారు. ఇక ప్రాంగణంలో దాదాపు 300 స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండో రోజు కూడా సందర్శకుల్లో అధిక భాగం యువతే కనిపించారు.

సాహిత్య విమర్శను అభ్యుదయ మార్గం పట్టించిన సీవీ

» ప్రజాసాహితి సంపాదకులు రవిబాబు

విజయవాడ కల్చరల్, జనవరి 2 : తెలుగు కవిత్వాన్ని, సాహిత్య విమర్శను అభ్యుదయ మార్గంలో పునరుజ్జీవింపజేసిన కవి సీవీ (చిత్తజల్లు వరహాలరావు) అని ప్రజాసాహితి సంపాదకులు కొత్తపల్లి రవిబాబు అన్నారు. పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని సీవీ సాహిత్య వేదికపై మూడో సదస్సుగా సీవీ సాహిత్యంపై సమీక్ష జరిగింది. సీవీ మార్క్సిజం, లెనినిజం, ప్రపంచ దృక్పథం కలిగిన రచయిత అన్నారు. ఒక భావ విప్లవం కోసం హేతువాద, నాస్తిక వాద రచనలు, దళిత రచనలు, స్త్రీ వాద రచనలు చేశారన్నారు. ఆయన రచనలు ముఖ్యంగా 1960-70లలో భావ విస్ఫోటనంలా వెలవడ్డాయన్నారు. సుమారు 30 వరకు పుస్తకాలు వెలవరించిన సీవీ చరిత్ర పరిశోధకుడుగా భారతదేశంలో వర్ణ, కుల వ్యవస్థలపైన, మనుధర్మ శాస్త్రంపైన రచనలు చేశారన్నారు. ఆయన నాస్తిక వాదని కొందరు, హేతువాదని కొందరు, దళిత వాదని కొందరు అంటారని, అవేవీ సరైనవి కాదని, ఆయన మార్క్సిస్టు అనేది మాత్రమే నిజమన్నారు. ఈ సదస్సులో ఉషారాణి, ప్రొఫెసర్ ఎన్.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


సీవీ సాహిత్య సదస్సులో మాట్లాడుతున్న కొత్తపల్లి రవిబాబు, అంజయ్య, ఉషారాణి తదితరులు

సందర్శకుల మాట

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : పుస్తకాలు చక్కటి వ్యక్తిత్వానికి దోహదపడతాయని విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దటానికి పుస్తక మహోత్సవం ఎంతగానో బీజం వేస్తోందని సందర్శకులు అభిప్రాయపడుతున్నారు. పుస్తక పండగ ప్రారంభం కావటంతోనే సందర్శకుల సంఖ్య పెరిగింది. విద్యార్థులు, అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. వారితో కలసి పాఠశాలల ఉపాధ్యాయులూ వస్తున్నారు. వారిని ఆంధ్రజ్యోతి పలకరించగా.. తమ అభిప్రాయాలను ఇలా వ్యక్తీకరించారు.

చక్కటి వ్యక్తిత్వానికి పుస్తకాలు



పిల్లలు చక్కటి వ్యక్తిత్వాన్ని అలవరుచుకునేందుకు పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయి. పిల్లల్ని బుక్ ఫెస్టివల్‌కు తీసుకువెళితే ప్రయోజనకరంగా ఉంటుందని భావించి మా స్టూడెంట్స్‌ను ఇక్కడికి తీసుకు వచ్చాం. ఇక్కడ ఉన్న పుస్తకాలన్నింటి గురించి తెలుసుకోవటానికి ప్రతి బుక్ స్టాల్ వద్దకూ తీసుకువెళుతున్నాం. అప్పుడే వారికి నచ్చిన పుస్తకాలను ఎంపిక చేసుకుంటారు. స్టాల్స్ అన్నీ తిరగటం వల్ల వారికి ఆసక్తి కూడా పెరుగుతుంది.

- ఏ నాగిని, టీచర్

లైబ్రరీ ఏర్పాటుకు అవసరమైన పుస్తకాలు కొంటున్నాం



పుస్తకం పట్ల పిల్లలకు ఇప్పటి నుంచే జిజ్ఞాసను కల్పించాల్సిన అవసరం చాలా ఉంది. మంచి చదువు నేర్పించటమే కాదు ! చక్కటి వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నప్పుడే ఆ చదువుకు సార్థకత లభిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని పిల్లల కోసం ఎంతో దూరం నుంచి మరీ వచ్చాం. ఈ ఎగ్జిబిషన్‌లో మొత్తం మేము 400 వరకు పుస్తకాలను కొనాలని నిర్ణయించాం. వీటిలో చాలా వరకు ఏమేమి కొనాలో టీచర్లను సంప్రదింపులు చేసి పాఠ్యాంశాలు, చారిత్రక అంశాలకు సంబంధించిన పుస్తకాలను ఎంపిక చేశాం. విద్యార్థులకు ఇష్టమైన పుస్తకాలను, వారు ఎంపిక చేసిన పుస్తకాలను కూడా కొనుగోలు చేస్తాం. వీటన్నింటితో మా స్కూల్‌లో ఒక లైబ్రరీ ఏర్పాటు చేస్తాం.

- సీతాంజలి, ఎన్టీఆర్ స్కూల్ ప్రిన్సిపల్, చల్లపల్లి

సంస్కృత భాష పట్ల ఆసక్తితో వచ్చా



నేను గ్రాడ్యుయేషన్ చేశాను. పుస్తక మహోత్సవం ఏర్పాటు చేసిన విషయం తెలుసుకుని వచ్చాను. సంస్కృత స్టాల్ ఆకట్టుకుంది. పది రోజుల్లో సంస్కృత భాషలో మాట్లాడటం అన్నది చిన్న విషయం కాదు. సంస్కృత భాష నేర్చుకోవటం అంటే సామాన్య విషయం కాదని అంటారు. కానీ సులభంగా నేర్చుకోవచ్చని తెలిసి నేనే ఆశ్చర్యపోయాను.

- బి.దుర్గ సందర్శకురాలు

సినీ ప్రముఖుల చరిత్రపై మరిన్ని పుస్తకాలు రావాలి



సినీ ప్రముఖులకు సంబంధించిన చరిత్రపై మరిన్ని పుస్తకాలు రావాలి. కథల పుస్తకాలు, నవలలు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు తెలుగులో ప్రచురించి తీసుకురావాలి. ఆటపాటల పుస్తకాలు, ఆడుతూ, పాడుతూ చదువుకునే పుస్తకాలు వస్తే చిన్న పిల్లలకు చదువు పట్ల ధ్యాస పెరుగుతుంది.

- మనోజ్ఞ, ఏడవ తరగతి, విజయవాడ

డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలి



విజయవాడ పుస్తక ప్రదర్శనలో ఏ స్టాల్ ఎక్కడ ఉంది.. అందులో ఎలాంటి పుస్తకాలు ఉన్నాయో వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డులు స్టాల్స్ వారీగా ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేస్తే మంచిది. నేషనల్ ట్రస్టు బుక్ స్టాల్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. అందులో వివిధ భాషల్లో తర్జుమా చేసిన పుస్తకాలు చాలా ఉంటాయి. అవి ధర కూడా తక్కువగా ఉంటాయి. ఎక్కువ మంది కొన చదవగలుగుతారు. అటువంటి పుస్తకాలు ఏర్పాటు చేసే దిశగా పుస్తక మహోత్సవ కమిటీ కృషి చేయాలి.

- డాక్టర్ విమల, డాక్టర్ పద్మలత

మనసులో మాట

యువతను ఆలోచింపజేసే సాహిత్యం రావాలి

» ఆంధ్రజ్యోతితో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు వెంకట నారాయణ



విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : సమాచారం తెలుసుకోవడానికి ఎన్నో రకాల ఆన్‌లైన్ మాధ్యమాలు వచ్చాయి. అయినా పుస్తక ప్రేమికులు తగ్గలేదు. నవలలు, టీవీలు రానప్పుడు విపరీతంగా అమ్ముడు పోయేవి. అది కాస్త దూకుడు తగ్గినా మేధావుల కథలు, చరిత్రకు సంబంధించిన అంశాలు, విజ్ఞానం, సాంఘిక శాస్త్రం, ప్రముఖ జాతీయ నేతల చరిత్ర, సినీ ప్రముఖుల జీవిత చరిత్రలు చదవడానికి ఇప్పటికీ, ఎప్పటికీ పాఠకులు ఇష్టపడుతున్నారు. పుస్తకం చదివితే వచ్చే జ్ఞానం ఎందులోనూ రాదు. పుస్తక ప్రేమికులను పెంచాలంటే ఇలాంటి పుస్తక ప్రదర్శనలు పల్లె వాతావరణానికి దగ్గరగా ఏర్పాటు చేయడం మంచిది. ఇటీవల కాలక్షేపం కోసం పుస్తకాలు చదివే వారు బాగా తగ్గిపోయారు. జ్ఞానం, సమాజ వికాసం గురించి తెలుసుకోవాలనే జిజ్ఞాస ఉన్న వారు సీరియస్‌గా పుస్తకాలు చదువుతున్నారు. మేధావి వర్గాలకు సంబంధించి వారి జీవిత చరిత్రలు తెలియజెప్పే పుస్తకాలు తెలుగులో విరివిగా రావాలి. సామాన్య భాషలో పల్లెటూరి ప్రజలకు అర్థమయ్యే భాషలో వివిధ రకాల పుస్తకాలను ప్రచురించి తీసుకొస్తే ఎవ్వరైనా చదవడానికి ఆసక్తి కనపరుస్తారు. ఇప్పటికీ చే గువీరా మీద ఎన్నో ప్రచురణలు వచ్చినా పాఠకుల్లో ఆదరణ తగ్గలేదు. విపరీతంగా అమ్ముడుపోతున్నాయి. యువత సమాజం వైపు ఆలోచించే విధానం రావాలి. నవలలు చదవడంలో క్రేజ్ తగ్గింది.

ఆంగ్ల సాహిత్య భాండాగారం 'జైకో'


జైకో పబ్లిషింగ్ హౌస్ స్టాల్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఆంగ్ల సాహిత్యానికి కేంద్రం జైకో పబ్లిషింగ్ హౌస్. మనకు స్వాతంత్ర్యం రాక పూర్వమే ప్రచురణ సంస్థగా ఆవిర్భవించిన జైకో పబ్లిషింగ్ హౌస్ ఈ ఏడాది కూడా బుక్ ఫెస్టివల్‌లో స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ప్రాపంచిక ఆంగ్ల సాహిత్యం అంతా ఈ స్టాల్‌లో లభ్యమవుతోంది. 1946లో ఈ ప్రచురణ సంస్థ ఏర్పడింది. జై అంటే విక్టరీ అని హిందీలో అర్థం. ఈ సంస్థ వ్యవస్థాపకులు జమన్ షా. ఈ సంస్థను బుక్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీగా తీర్చిదిద్దింది ఆయనే. ఈ సంస్థ వెలువరించిన పుస్తకాలు స్టాల్ నెంబర్ 157లో లభిస్తాయి. కశ్మీర్ నామా, మోర్యా రే, ట్రస్ట్ మీ నాట్, యోధా, వెనిజెన్స్ ఆఫ్ ఇంద్ర, ది డార్క్‌నెస్ బిఫోర్ డాన్, ఆఫ్ నోబు ల్ బ్లడ్, మామా తందూరి, షేర్‌లాక్ హోమ్స్ వంటి రచన లు ఇక్కడ ప్రముఖంగా ఉన్నాయి. సెల్ఫ్‌హెల్ప్ కేటగిరీలో అసుర మార్గ్, దస్ స్పోక్ చాణక్య, రామాయణ, దిస్ వే ఈజ్ ఈజియర్ డాడ్, ది గోల్డెన్ కోడ్, ఛేంజ్ మీ, ఆఫ్ ది కార్పొరేట్ బస్, ఫ్యూచర్ మల్టిప్లయర్, బ్రేక్ ఫ్రీ ట్రస్ట్, ఫ్రీడమ్, లెజెండరీ, వర్క్ లెస్ డూ మోర్, వై పాజిటివ్ థింకర్స్ హావ్ ది పవర్, డిస్కవర్ యువర్ ట్రెజర్ వంటి పుస్తకాలు లభిస్తున్నాయి. ఇవి కాక నిత్య జీవితంలో మానవ సంబంధాలకు సంబంధించిన రచనలు కూడా ఇక్కడ కొలువు తీరాయి. పాపులర్ సైన్స్, బిజినెస్ పుస్తకాలు కూడా బుక్ స్టాల్‌లో హల్‌చల్ చేస్తున్నాయి.


సదస్సులో మాట్లాడుతున్న డొక్కా మాణిక్యవరప్రసాద్

సామాన్యుల్లో తెలుగు సజీవం

» ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

విజయవాడ కల్చరల్, జనవరి 2 : తెలుగు భాష దళిత, పేదవర్గాల్లో బతికి ఉన్నదని ఎమ్మెల్సీ డొక్కామాణిక్య ప్రసాద్ అన్నారు. స్వరాజ్య మైదానంలోని పుస్తక మహోత్సవ వేదికపై మంగళవారం నిర్వహించిన 'తెలుగుభాష-వికాసం' సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేస్తూ, ఉన్నత ధనిక వర్గాల్లో ఆంగ్ల భాష ప్రభావం అధికంగా ఉందన్నారు. అచ్చమైన తెలుగుభాష వాగ్గేయకారుల సాహిత్యంలో బతికి ఉన్నదని, సంగీతాభ్యాసం ద్వారా వారి శిష్యపరంపర అచ్చ తెలుగును బతికిస్తున్నారన్నారు. తెలుగుభాష చనిపోయిందని, శవం చుట్టూ చేరి మనం బతకాలి, బతకాలి అంటూ బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు భాషాభివృద్ధి అంటూ చేసే ప్రసంగాలు నమ్మవద్దన్నారు. వాటిని సాధించుకునే దిశగా ప్రజలు కృషి చేయాలన్నారు. మరో వక్త చోరగుడి జాన్సన్ 'తెలుగు భాషావికాసానికి మీడియా / జర్నలిజం చేయూత' అనే అంశంపై ప్రసంగిస్తూ, దృశ్యం కంటే వార్త, వ్యాఖ్య అధికంగా ఉండకూడదనేది సిఎన్ఎన్ నియమం అన్నారు. పాఠ్యాంశాల కంటే పత్రికలు, మీడియాలో వచ్చే కథనాలే విద్యార్థులను అధికంగా ప్రభావితం చేస్తాయన్నారు. తెలుగు భాషాభివృద్ధి, భాషా వికాసం మీడియాపై చాలావరకు ఆధారపడి ఉందన్నారు. రచయిత వాసిరెడ్డి నవీన్ తెలుగు భాష వికాసంలో సాహిత్య పాత్రపై ప్రసంగించారు. ఆధునిక భావజాలానికనుగుణంగా, భావవ్యక్తీకరణ చేసే స్థాయికి భాష ఎదగాలన్నారు. 1800 సంవత్సరాల క్రితం రచనలకు, నేటి రచనలకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. నేడు వ్యవహారిక భాషలో రచనలు రావాలనేది అందరి ఆకాంక్ష అని, పరభాష పదాలు తెలుగుభాషలోకి ఎన్ని తెచ్చుకుంటున్నామో, పరభాషల్లో ఎన్ని తెలుగుపదాలు నిలిచిఉన్నాయో గమనించాలన్నారు. రావిశారద 'గ్రంథాలయ పునరుద్ధరణ ఆవశ్యకత' అంశంపై ప్రసంగించారు. స్వాతంత్ర్యం రాకముందు గ్రంథాలయాల వైభవం గొప్పగా ఉండేదన్నారు. గ్రంథాలయాలపైన నేడు ప్రభుత్వానికి ఆసక్తిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకంటే ముందు ప్రజలే పట్టించుకోని పరిస్థితి ఉందన్నారు. నానాటికి గ్రంథాలయాల స్థితి దిగదుడుపుగా మారిందన్నారు. మళ్లీ గ్రంథాలయ ఉద్యమం రావాలన్నారు. ప్రతి ఊర్లో పౌరగ్రంథాలయం ఏర్పాటు కావాలన్నారు. డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి 'తెలుగుభాష-శాసన సాహిత్యం'పై మాట్లాడుతూ తెలుగుశాసనాలు, శాసన లిపికి సంబంధించి ప్రతితరగతిలో పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టాలన్నారు. ప్రముఖ రచయిత బండ్ల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సామల రమేష్ బాబు కూడా ప్రసంగించారు.

మహనీయుల జీవితం ఆదర్శం కావాలి

విజయవాడ కల్చరల్, జనవరి 2 : మనిషి తనని తాను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడం కోసం వివేకానంద, బుద్ధుడు లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ రచయిత గుమ్మా సాంబశివరావు అన్నారు. వి.శ్రీనివాసరావు రచించిన ఏ థింకింగ్ హార్ట్ ఆంగ్ల రచనను తాడికొండ ఎమ్మెల్యే శ్రావణకుమార్ ఆవిష్కరించారు. అనంతరం గుమ్మా సాంబశివరావు పుస్తకాన్ని సమీక్షిస్తూ, వివేకానంద, జిడ్డు కృష్ణమూర్తి వంటి మహనీయుల భావాల సారాంశాన్ని ఈ పుస్తకంలో ఉంచారన్నారు. ఒక వ్యక్తి తనని తాను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కావల్సిన సూత్రాలు, ఆరోగ్య ఉన్నతి కోసం, ధన సంపాదన కోసం, జ్ఞాన సంపాదన కోసం చేయవల్సిన కర్తవ్యాన్ని ఈ పుస్తకం చెప్తోందన్నారు. విశాఖపట్నం ఆదాయ శాఖ కమిషనర్ మధువాణి, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి హిమబిందు, సామాజికాధికారి రమేష్ చంద్ర బెనర్జీ ఈ కార్యక్రమంలో పాలొన్నారు.


ఏ థింకింక్ హార్ట్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున ఆాడికొండ శ్రావణ్ కుమార్, గుమ్మా సాంబశివరావు, మధువాణి తదితరులు

[redacted] వార్తలు

ఎన్ఎంసీని సమ్మతించం

- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గంట పాటు ఓపీలు బంద్
- ఐఎంఏ వైద్యులు, ప్రభుత్వ వైద్యులు, జూనియర్ డాక్టర్ల ర్యాలీ

విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ)కు బదులు నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ)ను కేంద్రం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ విజయవాడలో మంగళవారం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమయింది. ప్రభుత్వ వైద్యుల సంఘం, ఇండియన్ మెడికల్,



ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఎన్ఎంసీ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న మెడికల్ విద్యార్థులు

జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఐఎంఏ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు ఎంఎస్‌సీ బోస్ మాట్లాడుతూ, కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎన్ఎంసీ విధానంలో పేదలకు వైద్యం కరువవుతోందని స్పష్టం చేశారు. నాలుగున్నర సంవత్సరాలు ఎంబీబీఎస్‌ను చదివిన వైద్య విద్యార్థులు కూడా ఎంతో నష్టపోనున్నారని చెప్పారు. ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పి.వి. రమణమూర్తి మాట్లాడుతూ, ప్రస్తుతం కేంద్రం ప్రవేశపెడుతున్న ఎన్ఎంసీ విధానంలో ఆయుర్వేద, హోమియో చదివిన వారు ఒక ఏడాది బ్రిడ్జికోర్సు చదివితే, ఎంబీబీఎస్‌తో సమానంగా పరిగణించి సర్టిఫికెట్లు ఇవ్వనున్నారని, జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ స్వామి మాట్లా డుతూ, కొత్త విధానంలో ఎంబీబీఎస్ సీట్లు ప్రభుత్వం నుంచి ప్రైవేట్ పరమవుతాయన్నారు. ఈ బిల్లును ప్రజాప్రతినిధులు వ్యతిరేకించాలని ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్ చేసింది. ఐఎంఏ నాయకులు రసిక్ సంఘ్వి, ఎం రవీంద్రనాథ్, బోయపాటి మల్లిక, బి.రామ్ ప్రసాద్, పీఎంసీ నాయుడు. విద్యార్థి సంఘం నాయకులు మౌళికృష్ణ, అనురాగ్‌రెడ్డి, బద్రి పాల్గొన్నారు.



గరుడ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు



శ్రీవారి కల్యాణంలో పాల్గొన్న దంపతులు



ఆయుర్‌హోమం నిర్వహిస్తున్న వేదపండితులు



జేసీపీ రమణకుమార్‌ను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

నిత్యోత్సవ మూర్తికి సువర్ణ పాదపద్మారాధన

- గరుడ వాహనంపై దర్శనమిచ్చిన స్వామి వారు
- రెండో రోజు కల్యాణంలో వెయ్యి మంది దంపతులు

విజయవాడ కల్చరల్, జనవరి 2: నిత్యోత్సవ మూర్తి వేంకటేశ్వరస్మామి గరుడ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. పటమట రైతు బజారు ఎదురు గా ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శ్రీలక్ష్మి శ్రీనివాస వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలలో భాగంగా రెండవ రోజు పల్లకీని గరుడ వాహనం ఉంచి ఆ వాహనంపై సర్వాలంకరకృతుడైన వైకుంఠ నాథున్ని అధిష్టించారు.

● సువర్ణ అష్టాదశ పాదపద్మారాధన

తిరుమలలో మంగళవారం ఆరు గంటలకు రెండవ అర్చనగా 108 బంగారు అష్టదళ పద్మాలతో విరాట్టుకు ప్రత్యేక అర్చన నిర్వహించారు. విష్ణు సహస్రనామాలతో స్వామి వారిని పూజిస్తూ 108 పుష్పాలతో స్వామివారికి ఈ కైంకర్యం నిర్వహించారు. ఈ సేవలో భక్తులు నయనానందకరంగా శ్రీస్వామిని దర్శించుకుని తరించారు. కార్యక్రమంలో గరిమెళ్ల నాని, దూపగుంట్ల శ్రీనివాస్, కృష్ణారావు, ఉదయగిరి శ్రీనివాసులు, మానేపల్లి లక్ష్మికుమారిలు పాల్గొన్నారు.

● సహస్ర దీపాలంకరణ సేవ

సర్వాలంకార భూషితులై ఉభయదేవేరి సమేత శ్రీమలయప్ప స్వామి సాయంత్రం కొలువు మంటపంలో సహస్రదీపకాంతులు మధ్య ఊంజల్ సేవ జరుపుకున్నారు. శ్రీవారికి మొదటిగా "పంచకజ్జాయం" నివేదన చేసి తరువాత వేదపారాయణ పఠనం, అన్నమాచార్య, పురందరదాసు కీర్తనల ఆలాపన, నాదస్వర సంగీతం, నర్తకీమణుల నృత్యాంశాల మధ్య స్వామివారికి నాద, వేద, నాట్యార్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీవారికి నక్షత్ర హారతి, కర్పూర నీరాజన సమర్పణ చేశారు. ప్రాంగణం ఎనిమిది దిక్కులలోనూ కర్పూర నీరాజనాన్ని సమర్పించారు.

● తోమాల సేవ

అర్చకులు తులసి మాలలతో ప్రబంధానుసంధానం చేస్తూ "సాయిత్తురుళా శ్రీశైలేశ దయపాత్రం" అని ప్రారంభించగా, శయన మంటపంలో ఉన్న అధ్యాపకులు సుస్వరంగా ప్రబంధ సేవాకాలం పారాయణ చేశారు. ఉదయం తోమాల సేవలో శ్రీఆండాళ్ విరచితమైన 'తిరుప్పావై' తోండరడిప్పొడి ఆళ్వార్ రచించిన "తిరుప్పళ్లియెళ్లుచ్చి" "తిరుప్పళ్ళాండు" (పెరియాళ్వార్) తదితర పాశురాలను పఠించారు. వైఖానస అర్చకస్వామి సన్నిధిలో శ్రీవారికి వేదమంత్ర పురస్కారంగా తోమాల సేవకు సంబంధించిన ఉపచారాలు సమర్పించారు. గర్భాలయంలోని శ్రీవారి పంచమూర్తులకు ఇతర దేవతామూర్తులకు పూల దండలతో అలంకరణ నిర్వహించారు.

● తెల్లజిల్లేడుతో ఆయుర్హోమం

ఆరోగ్యానికి సూర్యుడు కారణభూతుడు. అందుకే సూర్యునికి ప్రీతికరమైన అర్కపత్రం (తెల్లజిల్లేడు)ను ప్రధాన ద్రవ్యంగా వినియోగించి ఆయుర్హోమం నిర్వహించారు. ఆయుర్ దైవత్యంతో హవనం (హోమం) చేసి దిగ్దేవాతాహవనం, అనంతరం పార్వకామికాహవనం నిర్వహించారు. మోదుగా, రావి, వరిపేలాలు, బియ్యపు పిండి, మంగళ ద్రవ్యాలతో ఈ హోమం నిర్వహించారు. వీటితో పాటు నిత్యోత్సవంలో భాగంగా శ్రీదేవి భూదేవితో శ్రీవారికి కల్యాణం నిర్వహించారు. రెండో రోజు వెయ్యి మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక ప్రసాదాలను పుచ్చుకున్నారు. అన్న సంతర్పణ నిర్వహించారు.

శ్రీవారిని దర్శించుకున్న జాయింట్ సీపీ

లోక హితం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని జాయింట్ సీపీ బి.వి.రమణకుమార్ అన్నారు. ధార్మిక కార్యక్రమాల వలన సమాజంలో మంచి ప్రవర్తన పెరుగుతోందన్నారు. రాజధాని అభివృద్ధికి ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితులు ఆశీర్వచనలు అందించారు.

ఆధ్యాత్మిక వైభవం... దివిసీమ శతకం

- 108 పద్యాలను బెలూన్లపై రాసి ఆకాశంలోకి ఎగురవేసి ఆవిష్కరించిన చాగంటి కోటేశ్వరరావు

అవనిగడ్డ, జనవరి 2: దివిసీమ సంస్కృతీ, ఆధ్యాత్మిక వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా దివిసీమ శతకం రూపుదిద్దుకున్నట్లు ప్రవచన సార్వభౌమ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రముఖ సినీ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు రచించిన 'దివిసీమ శతకాన్ని' ఆయన ఆవిష్కరించారు. అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో దివిసీమ శతకంలో రచించిన 108 పద్యాలను బెలూన్లపై రాసి వాటిని ఆకాశానికి అంకితం చేశారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఘంటారావం చేస్తుండగా, చాగంటి కోటేశ్వరరావు బెలూన్లు



అవనిగడ్డలో అనుగ్రహభాషణ చేస్తున్న ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు



దివిసీమ శతకం పద్యాలను ఆకాశానికి అంకితం చేస్తున్న చాగంటి, జొన్నవిత్తుల, బుద్ధప్రసాద్, సుబ్రహ్మణ్యం

ఆకాశానికి ఎగురవేసి ఆవిష్కరించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న చాగంటి పుస్తకంలోని శతక విశ్లేషణ అర్థవివరణ చెప్పి సభికులను ఆకట్టుకున్నారు. జొన్నవిత్తుల దివిసీమపై అద్భుతమైన శతక పద్యాలను రాసి ఎనలేని కీర్తి ప్రతిష్టలు మూటగట్టుకున్నారన్నారు. దివిసీమలోని మోపిదేవి క్షేత్రాన్ని శతకంలో అత్యద్భుతంగా వర్ణించి ఈ ప్రాంత వైభవాన్ని బాహ్య ప్రపంచానికి చాటారన్నారు. ఇలాంటి శతక గ్రంథానికి ప్రేరకులైన ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ధన్యుడయ్యారన్నారు. జొన్నవిత్తుల రాసిన చివరి పద్యంలో తాను ఓంకారంగా మారతానని అనటం కవి అంతర్యాన్ని ఆవిష్కరిస్తుందన్నారు. జొన్నవిత్తుల కలం నుంచి మరెన్నో రచనలు రావాలని ఆయన ఆకాంక్షించారు.

కార్యక్రమంలో శతక రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ తరతరాలకు తెలుగు భాష జీవనదిలా ప్రవహించాలన్నారు. ఈ శతకాన్ని పౌర్ణమి రోజున ఆవిష్కరిస్తున్నందుకు ఆనందం, ఆహ్లాదానికి సంకేతమన్నారు. చాగంటి కోటేశ్వరరావు అమృతహస్తాలతో శతకాన్ని ఆవిష్కరించినందుకు నా జీవితం ధన్యమైందన్నారు. దివిసీమపై శతకం రాయమని మండలి బుద్ధప్రసాద్ కోరినపుడు ఆసువుగా నాలుగు పద్యాలు చెప్పానన్నారు. ఆ శతకాన్ని ఆకాశానికి అంకితమిస్తానని చెప్పగా, మండలి సంతోషించి తనను వెన్నుతట్టారన్నారు. దివి అంటే ఆకాశమని, నేను రాసిన పద్యాలు భువి నుంచి దివికి పంపటం కొత్త ఊహగా భావించానన్నారు. ఉత్తరాంధ్ర శతకాన్ని రాసి సముద్రుడికి, కృష్ణానదిపై శతకం రాసి కృష్ణానదికి, కోనసీమపై శతకం రాసి వాయుదేవునికి అంకితమిచ్చానన్నారు. ఇప్పుడు సరికొత్తగా దివిసీమపై శతకం రాసి ఆకాశానికి అంకితమివ్వటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తునన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దివిసీమలో పుట్టిన కళాకారులు, మహాత్ముల దివిసీమ ఘన చరిత్రకు అక్షర రూపమిచ్చి శతక పద్యాలతో అందించటం, ఆకాశానికి అంకితమివ్వటం జొన్నవిత్తులకే సాధ్యమైందన్నారు.

రాష్ట్ర క్రీడ యువజన శాఖ ముఖ్యకార్యదర్శి ఎల్.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు దివిసీమ శతకాన్ని రాయటం నూతన సంవత్సరం చక్కని కానుకగా అందించారన్నారు. కూచిపూడి నాట్యారామ ఛైర్మన్ కూచిభొట్ల ఆనంద్ మాట్లాడుతూ ఈ శతకం ఆవిష్కరణలో పాల్గొనటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డాక్టర్ తోటకూర ప్రసాద్ (అమెరికా), యక్కా వెంకట్ (అమెరికా), వామరాజు సత్యమూర్తి (సింగపూర్), అన్నవరపు రామస్వామి (అమెరికా), ప్రముఖ శతావధాని డాక్టర్ పాలపర్తి శ్యామలా నంద ప్రసాద్, కోడూరు రామ్మూర్తి (ఆస్ట్రేలియా), డాక్టర్ అజయ్ (ఆస్ట్రేలియా), ఉపసభాపతి సతీమణి విజయలక్ష్మీతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, సాహితీ ప్రియులు హాజరయ్యారు. కొండవీటి ఈశ్వరరావు, సనకా పూర్ణచంద్రరావు, దుట్టా ఉమామహేశ్వరరావులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

బర్ధన్ స్ఫూర్తితో లౌకికవాద పరిరక్షణ

- ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో రామకృష్ణ

గవర్నర్‌పేట, జనవరి 2: దేశంలో లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగతనేత ఏబీ బర్ధన్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ప్రతిజ్ఞ చేశారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం దాసరి భవన్‌లో బర్ధన్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పార్టీ నగర సమితి కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షత వహించారు. బర్ధన్ చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన బర్ధన్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి వామపక్ష పార్టీలు బయట నుంచి మద్దతు తెలియజేసిన సమయంలో సమన్వయ కమిటీలో బర్ధన్ కీలకపాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో నేతలు జల్లి విల్సన్, రావుల వెంకయ్య, జి.ఓబులేసు, కేవీవీ ప్రసాద్, ఎం. యలమదరావు, పి. దుర్గాభవాని, అక్కినేని వనజ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు.. ఇక రెండు..

● తూర్పు, పశ్చిమ మండలాలుగా విభజన
● గెజిట్ నోటిఫికేషన్ విడుదలకు కలెక్టర్‌కు ఆదేశాలు
● 15 రోజుల పాటు సలహాలు, అభ్యంతరాల స్వీకరణ



గుంటూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రివర్గం తీసుకొన్న నిర్ణయం మేరకు గుంటూరు మండలాన్ని పశ్చిమ, తూర్పు రెవెన్యూ మండలాలుగా విభజిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయాల్సిందిగా గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌ని మంగళవారం ఆదేశించింది. ప్రజల నుంచి సలహాలు, అభ్యంతరాలు స్వీకరించాల్సిందిగా సూచించింది. ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఈ మేరకు జిల్లా కలెక్టరేట్‌కు ఉత్తర్వుల ప్రతులను పంపించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బుధవారం కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్‌ని ప్రకటిస్తారని రెవెన్యూ వర్గాలు తెలిపాయి. నగర జనాభా పెరిగిపోవడంతో గుంటూరు రూరల్, నగరానికి వేర్వేరుగా తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ వర్గాలు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నాయి. ఆ మేరకు ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో అర్బన్ మండలం ఏర్పాటు చేయాలని సీఎం అధ్యక్షతన నిర్ణయం తీసుకొన్నారు. కేబినెట్ నిర్ణయం మేరకు రెవెన్యూ శాఖ విభజన ప్రక్రియని ప్రారంభించింది. ఇప్పటికే గుంటూరు నగరంలో కలిసిన గ్రామాలతో మండలాలను గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమగా విభజించారు. కొత్తగా గుంటూరు తూర్పు మండలాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గుంటూరు మండలంగా ఉన్న దానిని పేరు మార్చి పశ్చిమ మండలంగా ప్రకటించారు.

గుంటూరు తూర్పు మండలం: గుంటూరు నగరం(తూర్పు నియోజకవర్గం), జొన్నలగడ్డ, గోరంట్ల, ఏటుకూరు, బుడంపాడు, రెడ్డిపాలెం.

గుంటూరు పశ్చిమ మండలం: గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, కొరిటెపాడు, ఆర్ అగ్రహారం, పెదపలకలూరు, చినపలకలూరు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం, పొత్తూరు, చౌడవరం. వీటితో పాటు ప్రస్తుతం ఉన్న గ్రామాలు కొనసాగుతాయి.

రెండు మండలాల హెడ్‌క్వార్టర్స్‌ని గుంటూరు నగరంలోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న తాలూకా ఆఫీసులోనే రెండు కార్యాలయాలు ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. దీని వలన అధికారులు, సిబ్బంది మధ్యన పని విభజన జరిగి ప్రజలకు సత్వర సేవలు అందుతాయని వెల్లడించాయి.

దేవాలయాల పేరుతో రాజకీయాలా?

● ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : స్వప్రయోజనాల కోసం, రాజకీయాల కోసం దేవుళ్ళు, దేవాలయాలను బయటకు లాగడం మానుకోవాలని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న హితవు పలికారు. విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏడు కొండలను రెండు కొండలుగా మార్చాలని అనుకున్న నాయకులు ఏమయ్యారో తెలుసా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. లోకేష్‌ను సీఎం చేయడానికి క్షుద్రపూజలు చేసారని అసత్య ఆరోపణలు పలుకుతున్నారని దుయ్యబడ్డారు. లోకేష్‌ను ముఖ్యమంత్రిని చేయాలంటే ప్రజలే నిర్ణయిస్తారన్నారు. దీనికోసం క్షుద్రపూజలు చేయాల్సిన దుర్గతి తమకు పట్టలేదన్నారు. జగన్‌ను ముఖ్యమంత్రి చేయడానికి క్షుద్ర పూజలు చేశారా? అని ప్రశ్నించారు. దేవుని నమ్మడం, పూజలు చేయడం, భక్తిని చాటుకోవడం ఒక్కటే సీఎం చంద్రబాబుకు తెలుసన్నారు. జగన్ పాదయాత్రలో జనం కరువయ్యారు కాబట్టి పిచ్చి పట్టి లేని పోని తప్పుడు ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. నూతనవత్సరం రోజు ఆశీర్వచనం చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయమన్నారు. దాన్ని కూడా హేళన చేస్తే వారి అవివేకానికి వదలి పెడుతున్నామని చెప్పారు. రాజకీయాల కోసం మతాలు మార్చే జగన్ పార్టీ నాయకులకు తమ నాయకుడు చంద్రబాబును విమర్శించే దమ్ము, ధైర్యం లేదన్నారు. కొత్త సంవత్సరంలోనైనా చవకబారు మాటలు, ప్రకటనలు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాకన్నా ముందే మీకు లోకేష్‌ను సీఎం చేయాలని వున్నట్లు వుందని అన్నారు. దుర్గగుడిలో ఈవో, పాలకమండలి మధ్య జరిగే అన్ని విషయాలు ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే నిర్ణయాలు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తామని చెప్పారు.

సీఆర్డీయేలో చెన్నకేశవరావు కొనసాగింపు?

● అదనపు కమిషనర్‌గా డిసెంబర్ 31నే రిటైర్మెంట్
● నేటికీ అదే హోదాతో..!
● వీడ్కోలు సభ లేకపోవడంతో ఊహాగానాలు

అమరావతి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సీఆర్డీయే ల్యాండ్స్ డైరెక్టర్‌గా వ్యవహరించి, అనంతరం అదనపు కమిషనర్‌గానూ పని చేసి, గత ఏడాది డిసెంబర్ 31తో పదవీ విరమణ చేయాల్సిన బి.ఎల్.చెన్నకేశవరావును వీలైతే అదో లేకుంటే తత్సమానమైన మరొక కీలక పోస్టులోనో కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగించేందుకు యత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది! ఇప్పటి వరకు వీడ్కోలు సభ నిర్వహించకపోవడం ఈ అనుమానాలకు తావిస్తోంది. ఇదిలా ఉండగా.. సోమవారం విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో జరిపిన నూతన సంవత్సర వేడుకల్లో కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతోపాటు చెన్నకేశవరావు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సీఆర్డీయే ప్రసార మాధ్యమాలకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో చెన్నకేశవరావును 'అదనపు కమిషనర్'గానే పేర్కొనడం మరింత ఆశ్చర్యం కలిగించింది. దీంతో చెన్నకేశవరావును రిటైర్మెంట్ తర్వాత కూడా సీఆర్డీయేలోనే కీలక పదవిలో కొనసాగించాలని పైస్థాయిలోని కొందరు భావిస్తున్నారన్న ఊహాగానాలు వినవస్తున్నాయి. భూవ్యవహారాల్లో నిష్ణాతుడిగా పేరుగాంచిన ఈయన రాజధాని కోసం జరిపిన భూసమీకరణ ప్రక్రియలోనూ, అనంతరం రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపులోనూ, వివిధ సంస్థలకు అమరావతిలో ఇస్తున్న భూముల విషయంలోనూ కీలక పాత్ర పోషించారు. అప్పటి సీఆర్డీయే అదనపు కమిషనర్ ప్రసన్న వెంకటేష్ బదిలీ తర్వాత ఈయన ప్రాముఖ్యం మరింత పెరిగింది. ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని కూడా చెన్నకేశవరావే నిర్వహిస్తూ వస్తున్నారు. రాజధానిలో గ్రామకంఠాలు, రిటర్నబుల్ ప్లాట్లు ఇత్యాది అంశాలకు సంబంధించిన దాదాపు అన్ని వ్యవహారాల్లోనూ ఈయనదే నిర్ణయాత్మక పాత్రగా కనిపిస్తోంది. ఉండవల్లి, పెనుమాక తదితర గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియను మొదటినుంచీ చెన్నకేశవరావే పర్యవేక్షిస్తున్నారు. అమరావతిలోని సీడ్‌యాక్సెస్ రోడ్డుతో సహా వివిధ ప్రాధాన్య రహదారుల ఏర్పాటు, కొన్ని కీలక నిర్మాణాలకు అవసరమైన భూమిని పొందేందుకు ప్రభుత్వం సంకల్పించిన ఈ ప్రక్రియ దాదాపుగా చివరి అంకానికి చేరుకున్న ప్రస్తుత తరుణంలో ఈయన సేవలు మరి కొంత కాలం అవసరమని సీఆర్డీయే పెద్దలు భావిస్తున్నారంటున్నారు. కొద్ది రోజుల్లోనే ఈయన తాజా పోస్టింగ్‌కు సంబంధించిన ఉత్తర్వులు వెలువడతాయని అంటున్నారు. భూసంబంధిత వ్యవహారాల్లో అనుభవం కలిగి ఉండడం వల్లనే మోహనరావు అనే విశ్రాంత అధికారిని సీఆర్డీయే ల్యాండ్స్ విభాగంలో సంస్థ ఆవిర్భవించిన తొలినాళ్లలోనే కాంట్రాక్ట్ విధానంలో నియమించి, ఇప్పటికీ కొనసాగిస్తుండడాన్ని ఈ సందర్భంగా కొందరు ప్రస్తావిస్తున్నారు.

డీసీసీబీలకు సీఎం ప్రోత్సాహం ఎనలేనిది

తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడులో రాష్ట్ర డీసీసీబీ ఛైర్మన్ల సమావేశం

ప్రత్తిపాడు(తూర్పుగోదావరి), జనవరి 2: తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడులోని మంగళవారం ఆప్కాబ్ ఉపాధ్యక్షుడు, డీసీసీబీ ఛైర్మన్ వరుపుల రాజా స్వగృహంవద్ద మంగళవారం రాష్ట్ర డీసీసీబీ ఛైర్మన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప విచ్చేశారు. డీసీసీబీ ఛైర్మన్ల పదవీకాలం తొందరలో ముగుస్తున్న నేపథ్యంలో పదవీకాలం పొడిగింపు విషయమై చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ఆప్కాబ్ అధ్యక్షుడు పిన్నమనేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. డీసీసీబీల సమస్యలు తదితర అంశాలను కూడా హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అనంతరం హోంమంత్రితో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడుని కలిసేందుకు వీరంతా తరలి వెళ్లారు. ఈ సమావేశంలో డి.జగన్మోహన్(శ్రీకాకుళం), ఎం.తులసి(విజయనగరం), డి.సుకుమార్‌వర్మ(విశాఖపట్నం), వరుపుల జోగిరాజు (కాకినాడ), ఎం.వెంకటేశ్వరరావు(ఏలూరు), పి.వెంకటేశ్వరరావు(కృష్ణాజిల్లా), ఎం.వెంకటసుబ్బయ్య(గుంటూరు జిల్లా), కె.శ్రీనివాస్(ప్రకాశంజిల్లా), ఎం.ధనుంజయ్‌రెడ్డి(నెల్లూరు), అనిల్‌కుమార్‌రెడ్డి(కడప), మల్లికార్జునరెడ్డి(కర్నూలు), ఎల్.శివశంకర్‌రెడ్డి(అనంతపురం), ఎ.రాజశేఖర్‌రెడ్డి(చిత్తూరు)లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్లు మాట్లాడుతూ డీసీసీబీలు ఆర్థికంగా బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం మరపులేనిదని చెప్పారు. దీని వల్లే రాష్ట్రంలోని 13 డీసీసీబీలు లాభాలబాటలో పయనిస్తున్నాయని తెలిపారు.



హోం మంత్రి చినరాజప్పతో డీసీసీబీ ఛైర్మన్లు, ఆప్కాబ్ అధ్యక్షుడు

విజయవాడ ఎంహెచ్‌వోగా డాక్టర్ అర్జునరావు

గుంటూరు (మెడికల్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీమ్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కే అర్జునరావును విజయవాడ నగర పాలక సంస్థ చీఫ్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రెండేళ్ల పాటు ఆయన ఈ పోస్టులో కొనసాగుతారని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు.

'జీవన వేదం' నాటికకు జ్యూరీ అవార్డు


తెనాలి అర్బన్, జనవరి 2 : తెనాలి కళా సంస్థ థియేటర్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అమరావతి ప్రదర్శించిన జీవన వేదం నాటికకు అవార్డు లభించింది. ఫిరంగిపురం కళాపరిషత్‌లో ప్రదర్శించిన నాటిక జ్యూరీ అవార్డు అందుకోగా, నటుడు పి.సుబ్బారావు హాస్య నటుడిగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. నాటికలో నటించిన ఎంఎస్ చార్లీ, శేషు, శ్రీనివాస్, బాలస్వామి, ప్రసాద్, పద్మలను కళా పరిషత్ నిర్వాహకులు అభినందించినట్లు చెప్పారు. తెనాలిలో జరిగిన నాటిక పోటీలలో ప్రత్యేక ప్రదర్శనగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. సమాజంలో నేడు మూఢనమ్మకాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చాటి చెప్పారు. చెరుకుమల్లి సింగారావు రచించిన నాటికకు దేవిశెట్టి కృష్ణారావు దర్శకత్వం వహించారు. అవార్డు పొందిన కళాకారులను బెల్లంకొండ వెంకట్, కన్నేశ్వరరావు, మల్లికార్జునరావు, సుబ్బారావు, వెంకటేశ్వరరావులు అభినందించారు.



అవార్డు పొందిన కళాకారులు

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్



ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. నార్‌అథ్‌మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అథ్‌మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి
1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి





బేరం కుదిరింది!

- రెండు షాపులకు రూ.20 లక్షలు
- చక్రం తిప్పిన ఉన్నతాధికారి?
- వైసీపీ మహిళా కార్పొరేటర్‌కు స్వపక్షాల మద్దతు
- మేయర్ ప్రకటనపై విపక్షం హర్షం
- ఒలింపిక్ భవనానికి కేటాయించాలి : జిల్లా సంఘ సభ్యుడు కె.పి.రావు

కార్పొరేషన్‌లో కాసులు కురిపించే కమర్షియల్ కాంప్లెక్స్ షాపులకు బేరం కుదిరిందా.. స్వపక్షంలో విపక్షంలా వ్యవహరిస్తూ సబ్‌లీజు దందాకు తెరతీశారా.. అన్న ప్రశ్నలకు సమాధానం ప్రస్తుత పరిణామాలను చూస్తే అవుననే తెలుస్తోంది. ఇంత వ్యవహారం నడుపుతున్న కార్పొరేటర్లకు వంతపాడిన ఉన్నతాధికారి చర్య కూడా ఇప్పుడు చర్చనీయాంశమైంది. స్వపక్షంలో అవినీతి అంటకాగుతోందని స్వయానా మేయరే పేర్కొనడం దీనికి మరింత బలం చేకూరుస్తోంది.

విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : హాట్ కేక్‌ల్లా వ్యాపారం జరిగే ఎంజీరోడ్డులో ఒక కమర్షియల్ షాపు అద్దె నెలకు రూ.30వేలు పైమాటే. వివాదాస్పద షాపునకు వీఎంసీ ప్రతిపాదించిన అద్దె కేవలం రూ.800లే. మల్టీప్లెక్స్‌లో సినిమాకు వెళితే అయ్యే ఖర్చును అద్దెగా ప్రతిపాదించారు. రూ.800లకు చిన్న బడ్డీకొట్టు కూడా దొరకని పరిస్థితి. అలాంటి అవకాశాన్ని ఎవరయినా వదులుకుంటారా? ఇప్పుడు అదేస్థాయిలో తీవ్రప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం. అవసరమైతే రూ.800లకు బదులు ఎనిమిది వేలయినా చెల్లిస్తామని, గుడ్‌విల్ మరోమూడు లక్షల పెంచుకోమని ప్రస్తుత సీఐజీ గ్రూపుతో ప్రతిపాదనలు పెట్టించారు. మోకాలడ్డుతున్న పాలకపక్ష నేతలతో చర్చలు జరుపుతున్నారు.

కార్పొరేషన్‌లో రగడకు కారణమైన షాపులకు మూడు నెలల కిందటే బేరాలు మొదలయ్యాయి. కేటాయింపులకు ముందే కొందరు కార్పొరేటర్లు చేతివాటం ప్రదర్శిస్తు సబ్‌లీజు దందాకు తెరతీశారు. షాపులకు రూ.4.87లక్షల గుడ్‌విల్, రూ.800ల అద్దెను వీఎంసీ ప్రతిపాదించగా, రూ.1500ల అద్దెకు, రూ.20 లక్షల గుడ్‌విల్‌కు ఇతరులతో బేరాలు మాట్లాడుకుంటున్నారు. బహిరంగ బేరాల వెనుక వైసీపీ మహిళా కార్పొరేటర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. దళితవ్యక్తిని అడ్డుపెట్టుకుని కొందరు కార్పొరేటర్లు వ్యవహారం నడిపిస్తున్నట్టు తెలుస్తోంది. దీనిలో అప్పటి ఉన్నతాధికారిపై కూడా స్వపక్ష కార్పొరేటర్లలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏ ఆధారాలు చూపకుండానే కేటాయింపునకు ఆమోదించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. కేటాయింపు జరిగేలోగానే కమిషనర్ బదిలీ కావడంతో వ్యవహారం మొదటికొచ్చింది.

ఏం జరుగుతోంది?

దళిత వ్యక్తిని అడ్డుపెట్టుకుని వైసీపీ మహిళా కార్పొరేటర్ సదరు షాపులను హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. మద్దతుగా కొందరు పాలకపక్ష కార్పొరేటర్లతో మంతనాలు జరిపినట్టు సమాచారం. సిండికేట్‌గా ఏర్పడిన కార్పొరేటర్లు ఓ ఉన్నతాధికారి అండతో షాపులకేటాయింపులో చక్రం తిప్పారని కార్పొరేషన్‌లో గుప్పుమంటున్నాయి. షాపుల అర్జీల విషయంలో ఆ ఉన్నతాధికారే ముఖ్యమైన సలహాలు, సూచనలు అందించారని విశ్వసనీయ సమాచారం. యూసీడీ విభాగంలో ఒకటికి 12 పత్రాలు ఎలా వచ్చాయన్న మేయర్ కోనేరు శ్రీధర్ ఆరోపణలు ఆ ఉన్నతాధికారి జోక్యాన్ని బట్టబయలు చేస్తున్నాయి. ఇటీవలే నగరంలో వనభోజనాలు ఏర్పాటు చేసిన సమయంలో షాపుల బేరాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. షాపునకు రూ.20లక్షల నుంచి బేరం మొదలుపెట్టగా, ప్రస్తుతం అది రూ.15 లక్షల వద్ద ఆగింది. అంతకుమించి ఎక్కువ చెల్లించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం, స్టాండింగ్ కమిటీలో మొదలైన రాద్ధాంతం తదితర కారణాలతో బేరాలుసద్దుమణిగినట్టు సమాచారం.

12 పత్రాలు ఎలా వచ్చాయి?

పాత కమిషనర్ వీరపాండియన్‌కు దరఖాస్తు చేరిన సమయంలో ఒకే అర్జీ ఉండగా, యూసీడీ విభాగానికి చేరేసరికి 12పత్రాలు ఎలా మారాయని మేయర్ శ్రీధర్ అనుమానం వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇది గత కమిషనర్ వ్యవహారతీరును ప్రశ్నిస్తోంది. స్టాండింగ్ కమిటీలో ఆ అంశంపై మేయర్, కార్పొరేటర్ ఆత్కూరి రవి మధ్య వాగ్వాదం జరిగిందా? ఈసందర్భంలోనే వీరపాండియన్‌ను మేయర్ దుర్భాషలాడారా? అన్న విషయాన్ని ఆత్కూరి చెప్పీచెప్పకుండా దాచిపెడుతున్నారు. 'జరిగిందేదో జరిగిపోయింది.. ఇకనైనా సర్దుకుపోదాం...' అన్నరీతిలో వీఎంసీ స్వపక్ష నేతలు తీర్మానించుకున్నట్టు సమాచారం. దీంతో గత కమిషనర్ పాత్ర ప్రశ్నార్థకమైంది.

మేయర్ తీరు హర్షణీయం : సీపీఎం

స్వపక్ష కార్పొరేటర్ల అవినీతిని బయటపెట్టిన మేయర్ శ్రీధర్ తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నామని సీపీఎం నేత దోనేపూడి కాశీనాథ్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకపక్షం అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల నుంచి టీడీపీ, వైసీపీ కార్పొరేటర్లు అవినీతి, అక్రమ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించామని, నిన్నమొన్నటి వరకు అవినీతికి ఆస్కారం లేదని, తమ కార్పొరేటర్లపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని చెప్పుకొచ్చిన మేయర్ ఇపుడు అవినీతిలో అంటకాగుతున్నారంటూ స్వపక్ష కార్పొరేటర్ల తీరును బయటపెట్టారన్నారు. తొలి కౌన్సిల్ నుంచే అవినీతి ప్రారంభమైందని, మహ్మదీయ కో-ఆపరేటివ్ స్థలాలకు సంబంధించిన వ్యవహారంలో కౌన్సిల్ తీర్మానాన్ని మార్పు చేసి మరీ రికార్డు చేశారని వివరించారు. కనకదుర్గ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లే అవుట్ అప్రూవల్లో ఓపెన్ స్పేస్‌ను స్వాధీనం చేయడం, రాజీవ్‌నగర్, భవానీపురం కరకట్ట ప్రాంత వాసుల ఇళ్ల తొలగింపుల్లో ప్రత్యామ్నాయం కింద పక్కా నివాసాలను అప్పగించడంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

కోర్టుకు వెళతాం : కె.పి.రావు

ఒలింపిక్ భవననిర్మాణానికి కేటాయించిన స్థలంలో షాపులు నిర్మించి కేటాయించడం సరైన పద్ధతికాదని ఒలింపిక్ సంఘ జిల్లా సభ్యుడు కె.పి.రావు అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు స్థలాన్ని ఒలింపిక్ భవన నిర్మాణానికి కేటాయించాలని, లేనిపక్షంలో కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు.

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (ప్రతిరోజు)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారంమాత్రమే)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం మాత్రమే)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	8.25 (ప్రతిరోజూ)
	15.35 (బుధవారం మినహా)
	17.35 (శనివారం మినహా)
చెన్నై	15.25 (ప్రతిరోజు)
బెంగళూర్	7.45 (ప్రతిరోజూ)
	20.10 (ప్రతిరోజూ)

కొత్త ఏడాది... సరికొత్త ప్రణాళికలు

- పరిశుభ్ర నగరానికి కార్పొరేషన్ సన్నాహాలు
- అధునాతన పరిజ్ఞానంతో పోలీసుల అడుగులు

విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ కొత్త రూపాన్ని అందిపుచ్చుకుంటున్న నగరం. ఇప్పటివరకు సాగిన అభివృద్ధి ప్రణాళికలు కొత్త సంవత్సరంలో సరికొత్తగా పరుగులు తీయనున్నాయి. కీలకమైన శాఖల అధికారులు నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గడచిన ఏడాదిలో చేసిన కృషి, సాధించిన ప్రగతిని బేరీజు వేసుకుని అంచనాలు తయారు చేస్తున్నారు. 2018లో నగరాన్ని పూర్తిగా క్లీన్ అండ్ గ్రీన్ చేయడానికి నగర పాలక సంస్థ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తే, శాంతిభద్రతలకు కేరాఫ్ అడ్రస్ గా చేయడానికి పోలీసుశాఖ సిద్ధమవుతోంది. తప్పిదాలను సరిదిద్దుకుంటూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని నేరాలకు చెక్ పెట్టడానికి కార్యాచరణ రూపొందించింది.

కొత్త విధానాలతో ముందుకెళ్తాం

సీపీ గౌతమ్ సవాంగ్



నూతన ఏడాదిలో కొత్త విధానాలతో పని చేస్తాం. 2017లో ప్రజలకు సంతృప్తికరమైన సేవలందించాం. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలకు అడ్డుకట్ట వేస్తున్నాం. జనవరిలో కొత్తగా సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్ ప్రారంభించబోతున్నాం. మహిళలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడానికి సరికొత్త ప్రణాళికలు అమలు చేయాలని భావిస్తున్నాం. సిబ్బంది కొరతతో వత్తిడి ఉన్నమాట వాస్తవమే. దాన్ని అధిగమించడానికి, వారి సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటాం. అధునాతనమైన టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను గణనీయంగా తగ్గించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. పోలీసు రెస్పాన్స్ టైం ఇప్పుడు ఆరు నిమిషాలు ఉంది. దాన్ని ఇంకా తగ్గించాలన్నదే ధ్యేయం.

ప్రమాద మరణాలను తగ్గించడమే లక్ష్యం

మీరా ప్రసాద్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ అధికారి

కొత్త సంవత్సరాన ప్రజలలో హ్యాపీనెస్ ఇండెక్స్ చూడాలన్నది మా అభిమతం. అందుకు అనుగుణంగా మా శాఖ తరపున కార్యక్రమాలుంటాయి. ప్రధానంగా రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించేందుకు కృషి చేస్తాం. 2017లో పది శాతం తగ్గించాం. ఈ ఏడాది 15 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. సంస్థ తరపున ప్రభుత్వానికి రెవెన్యూ పెంచాలన్నది కూడా మా విధానం. ఇప్పటికే 20శాతం వృద్ధి సాధించాం. ఈ ఏడాది చివరికి వంద శాతం వృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ముందుకు వెళతాం. ఆన్‌లైన్ ద్వారా మరింత మెరుగ్గా రవాణా సేవలు అందించడానికి కృషి చేస్తాం. లైసెన్సుల విషయంలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడంతోపాటు మరిన్ని ఎల్ఎల్ఆర్ మేళాలు నిర్వహిస్తాం.

100% క్లీన్ సిటీ చేయాలన్నదే ధ్యేయం

జె.నివాస్, నగర కమిషనర్



కొత్త సంవత్సరంలో విజయవాడను పూర్తి క్లీన్‌సిటీగా చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. ప్రస్తుతం 80 శాతం చెత్తవేరు చేసే విధానానికి చేరువయ్యాం. దాన్ని వంద శాతం చేయాలి. డస్ట్‌బిన్, డంపర్ బిన్ వ్యవస్థను పటిష్ఠంగా నిర్వహించడానికి సీసీ కెమేరాలు అమర్చుతున్నాం. ఇప్పటివరకు 49 ప్రదేశాల్లో ఏర్పాటు చేశాం. హైదరాబాద్ - విజయవాడ మార్గం పచ్చని అందాలతో చేయడానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. ఎంజీ రోడ్డు, కారల్‌మార్క్సురోడ్డులో పారిశుధ్యం బాగుంది. అదేవిధంగా అన్ని రహదారులు చేస్తాం. రివర్‌ఫ్రంట్ బ్యూటిఫికేషన్‌లో భాగంగా పద్మావతి ఘాట్‌ను అపురూపంగా చేస్తాం. సిటీ స్క్వేర్ సెంటర్ ప్రాజెక్టు తుదిదశకు వచ్చింది.

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	03	04	05	06
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	39	01	46	47
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	41	18	47	43
3567	ఉ.06.30	(బీహెచ్ఈఎల్)	43	47	44	40
3581	ఉ.07.30	(మియాపూర్)	33	45	45	38
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	36	33	37	30
3599	రా.10.45	(మైలాపూర్ ఎక్స్‌రోడ్డు)	46	46	46	46
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	42	43	46	46
35117	మ.14.15	(ఆర్‌జీఐఎ,గ)	38	36	35	34
3583	మ.14.30	(మియాపూర్,గ+)	41	44	46	44
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	24	33	26	07
3573	మ.15.30	(మియాపూర్,గ+)	47	47	47	44
3585	సా.4.30	(మియాపూర్,గ)	47	47	43	46
35133	సా.5.00	(మియాపూర్,గ)	46	44	45	45
35135	సా.05.30	(మియాపూర్,గ)	46	47	45	46
35085	సా.06.30	(మియాపూర్,గ)	46	47	47	44
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	12	11	12	02
35155	రా.10.00	(మియాపూర్,గ)	20	22	22	22
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	03	12	08	00
3938	రా.10.00	(మధురవాడ,గ)	33	36	36	35
9377	రా.11.15	(మియాపూర్,గ)	39	38	39	38
9370	రా.1130	(విఐజే-విశాఖ)	46	46	45	45
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	43	46	47	47
3559	రా.12.00	(ఏఎస్‌రావునగర్)	00	00	00	00
3633	రా.10.30	(మియాపూర్,గ+)	46	47	47	46
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	34	36	35	37
3838	రా.11.00	(మియాపూర్,గ+)	46	46	45	46
3569	రా.11.15	(మియాపూర్,గ)	34	35	36	35
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	41	47	46	42
3872	సా.5.00	(బెంగళూర్, గ)	20	33	37	34
3874	సా.6.00	(బెంగళూర్, గ)	24	36	34	30
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్ఐ,గ)	26	34	29	36
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్ఐ, గ)	30	38	36	36
3876	రా.8.00	(కుప్పం, గ)	27	37	37	29
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	44	46	45	44
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	44	42	44	46
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	38	38	38	38
3870	రా.7.00	(విజయ-బెంగళూరు)	07	18	26	19
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	34	37	33	33

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 10-00, వంకాయ (గులాబీ) 18-00, వంకాయ(గుండ్రం)14-00, బెండకాయలు 20-00, పచ్చిమిర్చి సన్నం 19-00, బజ్జిమిర్చి 32-00, కాకరకాయలు 20-00, బీర నాటు 26-00, క్యాబేజీ 14-00, క్యారెట్ 42-00, దొండ 16-00, బంగాళాదుంపలు 12-00, ఉల్లిపాయలు 39-00, గోరుచిక్కుళ్ళు 20-00, దోస 18-00, సొరపెద్ద/చిన్న 8-00/7-00, పొట్ల పెద్ద/చిన్న 10-00/8-00, అరటి పెద్ద/చిన్న 5-00/4-00, చిక్కుళ్లు(నాటు) 26-00, క్యాలీఫ్లవర్ పెద్దది/చిన్నది 10-00/8-00, చామ దుంప 33-00, మునగ పెద్దది/చిన్నది 8-00/7-00, ఆకు కూరలు కట్ట 3 కట్టలు 5-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 22-00, కాప్సికం 40-00, కీరదోస 12-00, ఫ్రెంచ్‌బీన్స్ 26-00, ఆకాకర 44-00, పెండలం 20-00, నిమ్మకాయలు డజను 12-00/10-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 5-00/3-00, పొదీన 3-00/5-00, ముల్లంగిదుంప (ఒకటికి) 5-00, పిచ్చుకపొట్ల 14-00, పచ్చిమామిడి పెద్ద/చిన్న 22-00/20-00, చిలకడదుంప కేజీ 20-00, విడిగోంగూర కేజీ 50-00, బఠాణీలు కేజీ 48-00, అలచంద 22-00, స్వీట్‌కార్న్‌కాయ 10-00/8-00

తెలుగుదేశంలోకి డి.వై దాస్

- చాలా కాలంగా కాంగ్రెస్‌కు దూరం
- వైసీపీలో చేరేందుకు ప్రయత్నించి విఫలం
- పామర్రులో పలు ప్రాంతాల్లో పచ్చ జెండాలతో

దాస్‌కు స్వాగతం పలుకుతూ బ్యానర్లు

తోట్లవల్లూరు, జనవరి 3: పామర్రు మాజీ ఎమ్మెల్యే డీవై దాస్ టీడీపీలో చేరేందుకు దాదాపు రంగం సిద్ధం అయినట్లు ఆయన అనుచరులు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్‌లో ఆయన చాలా కాలంగా క్రియాశీలక బాధ్యతలు నిర్వహించక పోవడంతో పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా తోట్లవల్లూరు మండలం మాజీ ఎంపీపీ మొవ్వా మోహన్‌రావుని నియమించిన విషయం విదితమే. ఆయన టీడీపీ లేదా వైసీపీలో చేరతారని అనేక ఊహాగానాలు బయలుదేరాయి. వైసీపీలో చేరేందుకు చేసిన ప్రయత్నాలను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె. పార్థసారథి అడ్డుకున్నారని ప్రచారం జరిగింది. దీంతో ఆయన టీడీపీలో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేసి పార్టీ పెద్దలతో చర్చలు జరిపారని, పార్టీ 90 శాతం లైన్ క్లియర్ అయ్యిందని దాస్ అనుచరులు చెపుతున్నారు.



తోట్లవల్లూరులో పసుపు రంగులో డీవై దాస్ అనుచరులు ఏర్పాటు చేసిన బ్యానర్

దాస్ ఈజ్ బ్యాక్ అంటు పసుపు రంగు బ్యానర్లు

దాస్ ఈజ్ బ్యాక్ పేరుతో డిసెంబర్ 31న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పామర్రు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బ్యానర్‌లు ఏర్పాటు చేశారు. ఈ బ్యానర్‌లు పసుపు రంగుతో ఉన్నాయి. మండలంలోని ఆయన అనుచరులు యాకమూరు, తోట్లవల్లూరు గ్రామాల్లో ఈ బ్యానర్‌లను ఏర్పాటు చేశారు.

ఆయన టీడీపీలో చేరటం ఖాయమని అనుచరులు చెపుతున్నారు. ఒకవేళ దాస్ టీడీపీలో చేరితే ఆయనకు ఎటువంటి స్థానం కల్పిస్తారోనని ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. రాబోయే ఎన్నికల్లో పామర్రుకు టికెట్ ఇచ్చే విషయంలో కల్పనకు దాసు పోటీ ఇచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కల్పన భర్త దేవీప్రసాద్‌కు బాపట్ల ఎంపీ టికెట్ ఇస్తే, దాస్‌కు పామర్రు టికెట్ ఇచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులంటున్నారు. తోట్లవల్లూరులో పసుపు రంగులో డీవై దాస్ అనుచరులు ఏర్పాటు చేసిన బ్యానర్లతో ఆయన టీడీపీలో ప్రవేశిస్తారనే విషయం స్పష్టమవుతోందని పామర్రు వాసులు భావిస్తున్నారు.

రాష్ట్రంలో 175 సీట్లు టీడీపీవే

- ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆశాభావం

గుడివాడ టౌన్, జనవరి 2 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలు తెలుగుదేశంకు అనుకూలంగా ఉంటాయని రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు 25 పార్లమెంట్ సీట్లు కైవసం చేసుకుంటుందని ప్రభుత్వ విప్ జన్మభూమి - మా ఊరు నియోజకర్గ పరిశీలకుడు ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. దొండపాడు సభలో పాల్గొన్న అనంతరం జడ్పీ అతిథి గృహంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వివాహాలకు ప్రభుత్వం రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం టీడీపీ అన్నారు. రైతాంగానికి ఉపయోగపడే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఆపడానికి కేంద్రానికి లేఖలు రాశారని, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలను రొచ్చగొట్టారని ఆరోపించారు. నదుల అనుసంధానం ప్రపంచరీతిలో మైలు రాయన్నారు.. విధానాలపై మాట్లాడాలని ప్రతి అభివృద్ధిని అడ్డుకుంటూ ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా విమర్శించడమే జగన్ పనిగా పెట్టుకున్నారన్నారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టెకించే సత్తా ఉన్న నేత చంద్రబాబునాయుడేనని ప్రజలు నమ్ముతున్నారని గుడివాడ అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) అన్నారు. 45 లక్షల మందికి పెన్షన్‌లు ఇస్తున్నారనీ, ఐదో విడత జన్మభూమిలో మరో 3 లక్షలు పెన్షన్‌లు ఇవ్వనున్నామన్నారు. సమావేశంలో జోగా బాలకృష్ణ, మహ్మద్‌ఖాశిం తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో వెంకన్న


కేశినేని భవన్‌లో ఎం.పి. కేశినేని నాని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కళ్లే నాగేశ్వరరావు, నందేపు జగదీష్, గండూరి మహేష్, ఘంటా కృష్ణమోహన్.


ప్రభుత్వ విప్ బుద్ధా వెంకన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ అర్బన్ కార్యాలయ కార్యదర్శి కళ్లే నాగేశ్వరరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, నందేపు జగదీష్, 47వ డివిజన్ కార్పొరేటర్ మహేష్ తదితరులు

ఐఎంఏ రద్దు యోచన అనైతికం

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు గంగాధరరావు

గుడివాడ, జనవరి 2 : వైద్య విధాన ప్రక్రియలో పెనుమార్పులు చేసేందుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రద్దు చేసి దాని స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసేందుకు కేంద్రం యత్నించడం అనైతిక చర్య అని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఐఎంఏ హాల్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వ కాలంలో ఏర్పడిన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడిందన్నారు. 1956లో చేసిన కొన్ని మార్పులతోనే ఇప్పటికీ దేశంలో మెడికల్ కౌన్సిల్ పనిచేస్తుందన్నారు. కొంతమంది రాజకీయ ప్రముఖుల లబ్ధికోసమే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దుచేసి నేషనల్ మెడికల్ కమిషన్ ఆఫ్ ఇండియాను 25 మంది సభ్యులతో ఏర్పాటు చేసి పార్లమెంట్‌లో చట్టం చేయడానికి ప్రయత్నించడంపై ఐఎంఏ తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తోందన్నారు. భవానీ శంకర్, సోమూరి వెంకట్రావు, వల్లూరిపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావులు పాల్గొన్నారు.

ఇక్కడ ఐరిస్ ఉత్తుత్తే

- ఐరిస్ ఆధారంగా జీతాల బిల్లులు రాయడం లేదు
- సమయ పాలన పాటించని సిబ్బంది
- చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రభుత్వాసుపత్రిలో పరిస్థితి ఇది

ప్రభుత్వాసుపత్రి, జనవరి 2 : విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది సమయపాలన కోసం ప్రవేశపెట్టిన ఐరిస్ నామ్‌కే వాస్తేగా మారింది. పర్యవేక్షణ లేక ఎవరిష్టం వచ్చినట్లు వారు వస్తున్నారు. కొందరు సిబ్బంది ఐరీస్ వేసి బయట పనులు చక్కబెట్టుకుంటున్నారు. పలు వార్డుల్లో రోగులకు సేవలు సకాలంలో అందడం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి.. రోగులకు వైద్య సేవలందుతున్నాయో లేదో పర్యవేక్షించాల్సిన ఒక అధికారి వేరొకరిని తనిఖీలకు పంపిస్తున్నారు. వారు ఇచ్చిన రిపోర్టులనే తన రిపోర్టులుగా చూపడం పరిపాటిగా మారింది. ఒకసారి ఐరిస్ వేసిన తరువాత మరలా బయటకు వెళితే చర్యలు తీసుకుంటామని అధికారులు గతంలో చెప్పారు. అందుకు అనుగుణంగా ప్రతి ప్రవేశ ద్వారం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నెలలు గడుస్తున్నా ఇది అమలు కాలేదు. ఇప్పటికైనా అధికారులు సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని, రోగులకు సకాలంలో సేవలందేలా కృషి చేయాలని పలువురు రోగుల సహాయకులు కోరుతున్నారు.


ఐరిస్ ఇలా నమోదు చేయాలి (ఫైల్)

అమలు జరుగుతోంది

ఐరిస్ విధానం ఆసుపత్రిలో అమలు జరుగుతోంది. దీనిని పర్యవేక్షించేందుకు ఒక నోడల్ ఆఫీసరును నియమించాం. ఐరిస్ హాజరు ప్రకారం జీతాలు రాయడం లేదు. రాయమని ప్రభుత్వ ఉత్తర్వులు ఏమీ లేవు.

- చక్రధర్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్

క్రీడా వార్త

దక్షిణ మండల క్రికెట్ చాంపియన్‌కు కృష్ణా వర్సిటీ జట్టు


ఆర్గనైజింగ్ సెక్రటరీ నయ్‌శేఖర్, కోచ్ సాంబశివరావుతో ఎంపికైన జట్టు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 2 : ఆంధ్రా వర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల మూడో తేదీ నుంచి విశాఖలో జరగబోయే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనేందుకు కృష్ణా వర్సిటీ, ఎన్టీఆర్ యూనివర్సిటీ జట్లు సిద్ధమయ్యాయి. ఈ విషయాన్ని కృష్ణా విశ్వవిద్యాలయం క్రీడల కార్యదర్శి ఎన్ .శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వర్సిటి స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి ఇ.త్రిమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా వర్సిటీ జట్టుకు ఎల్. వినయ్‌శేఖర్, ఎం. సాంబశివరావులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కోచ్‌లుగా కె. చంద్రశేఖర్ మేనేజర్‌గా వ్యవహరించ నున్నారని శ్రీనివాసరావు తెలిపారు. జట్టులో పాల్గొనే క్రీడాకారుల వివరాలను ఆయన వెల్లడించారు.

జట్టు వివరాలు

సిహెచ్. కౌషిక్, వై.ప్రమోద్, పి. సాయిపూర్ణ, కె.ఆకాష్ (పిబిఎస్ కళాశాల, విజయవాడ), టి.శివకుమార్, ఎం.ఎస్. నిఖిల్ నాయుడు, ఎం.శ్రీనివాస్, ఎ.సుసన్ కీర్త్, డి.ఉత్తమ్‌సాయి (నలంద డిగ్రీ కళాశాల, విజయవాడ), జి.అవినాష్ బాబు (కె.వి.ఆర్.స్పోర్ట్స్, విజయవాడ), ఎస్. సాయిపవన్ (ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాల, విజయవాడ), పి.రవితేజ, కె.లవరాజా (కేబీఎన్ కళాశాల, విజయవాడ), డి.విక్టర్ ప్రభాకర్ (కె.వి.ఎస్.ఆర్. స్పోర్ట్స్, విజయవాడ), ఎం.సోమశేఖర్ (ఎఎన్ఆర్ కళాశాల, గుడివాడ), బి.ఎన్. రంగా (నోబెల్ కళాశాల, మచిలీపట్నం)లు ఎంపికయ్యారు.

ఎన్టీఆర్ వర్సిటీ క్రికెట్ జట్టు


వర్సిటీ సిబ్బందితో ఎంపికైన క్రికెట్ జట్టు

ఎన్టీఆర్ వర్సిటీ క్రికెట్ జట్టు జట్టుకు సిబర్ డెంటల్ సైన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్.ఎం.ఇర్ఫాన్ కోచ్‌గా వ్యవహరించనున్నారని ఎన్టీఆర్ వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి ఇ.త్రిమూర్తి తెలిపారు.

● కె.వెంకటసాయిరామ్, కె.ఆకాష్ (సిదార్థ మెడికల్ కళాశాల, విజయవాడ), ఆర్. గౌతమ్, ఎస్..వి.ఎస సందీప్, జి.హర్ష సాయికృష్ణ (ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల, చినకాకాని), ఎం.మహేష్, సిహెచ్. పాండురంగారెడ్డి (ఆలం మెడికల్ కళాశాల, ఏలూరు) ఎంపికయ్యారు. పి.ఆర్. రోహిత్ (రంగరాయ మెడికల్ కళాశాల, కాకినాడ), జె.ఎఫ్.ప్రిజన్ రోజ్ (కస్తూరి మెడికల్ కళాశాల, అనంత ఫురం), ఎల్.గోఖల్ సాయి బాలాజీ, కె.అశ్విత్ (జిఎస్ఎల్ మెడికల్ కళాశాల, రాజమండ్రి), జి.సంతోష్‌రావు (కోనసీమ మెడికల్ కళాశాల, అమలాపురం), ఆర్.హరిచరణ్, కె.సాయి గోపినాధ్ (కాటూరి మెడికల్ కళాశాల, చినకోడూరు పాడు), ఎస్.వి.ఎస్.షణ్ముఖ్ (ఆంధ్రా మెడి కల్ కళాశాల, విశాఖపట్నం), ఎంపికయ్యారు.

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the abov
5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
a) Object b) Interface
c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These
9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These
10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These
11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These
12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These
13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These
14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These
16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These
17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These
18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These
19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These
20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These
22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These
23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These
25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These
27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These
28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These
29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These
30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These
31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These
32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These
33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These
34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These
36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These
37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These
38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These
39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These
40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These
41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These
43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్


టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

Describe Darwin's theory of evolution

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.




A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.

The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or) With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them. The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase

10th Biology

due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగాభ్యాసాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల అంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సిటీ డైరీ 2018

జన్మభూమి-మా ఊరు
విషయం : తూర్పు నియోజక వర్గంలో జన్మభూమి - మా ఊరు
సమయం : ఉదయం 9.00 గం.కు
వేదిక : పదో డివిజన్, శ్రీనివాస కల్యాణ మండపం, పప్పులమిల్లు

జన్మభూమి-మా ఊరు
విషయం : మధ్య నియోజక వర్గంలో జన్మభూమి - మా ఊరు
సమయం : ఉదయం 9.00 గం.కు
వేదిక : 45వ డివిజన్, మధురానగర్ రిజర్వాయర్

జన్మభూమి-మా ఊరు
విషయం : పశ్చిమ నియోజక వర్గంలో జన్మభూమి - మా ఊరు
సమయం : ఉదయం 10.00 గం.కు
వేదిక : మల్లికార్జునపేట కమ్యూనిటీ హాలు 25వ డివిజన్

అభినందన సభ
విషయం : నేషనల్ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ విజేతల అభినందన సభ
సమయం : ఉదయం 10.00 గం.కు
వేదిక : ఇందిరాగాంధీ స్టేడియం

జన్మభూమి-మా ఊరు
విషయం : జన్మభూమి - మా ఊరు
సమయం : ఉదయం 10.30 గం.కు
వేదిక : పెనమలూరు నియోజక వర్గం, జడ్పీ హైస్కూల్, పోరంకి

స్వయం ఉపాధి శిక్షణ కోర్సులు 18 నుంచి

ఉంగుటూరు, డిసెంబరు 2 : ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఈనెల 18 నుంచి కొత్తగా మూడు స్వయం ఉపాధి శిక్షణ కోర్సులను ప్రారంభించనున్నట్లు స్వశక్తి డైరెక్టర్ పి.శివకుమార్ తెలిపారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలో ఆంధ్రాబ్యాంకు, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సం యుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వశక్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులకు కొత్తగా మూడు కోర్సులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సుకు మహిళలు 18 నుంచి 35 ఏళ్ళ, పదో తరగతి అర్హత కలిగిన వారు అర్హులన్నారు. శిక్షణ కాలం 45 రోజులు. సెల్‌ఫోన్ సర్వీసింగ్ కోర్సుకు పదో తరగతి అర్హత ఉండాలన్నారు. గార్మెంట్ మేకింగ్ కోర్సుకు ఐదో తరగతి, ఆపై అర్హత కలిగిన యువతులు అర్హులన్నారు. శిక్షణార్థులకు ఉచిత భోజనం, వసతి, మెటీరియల్ అందజేస్తారన్నారు. శిక్షణ పూర్తి చేసిన తరువాత ఉపాధి, స్వయం ఉపాధి రుణం పొందే అవకాశం కల్పిస్తారన్నారు. ఆసక్తి కలిగిన వారు ఆధార్‌కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో ట్రస్ట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబరు 9440772382, 9440915708లో సంప్రదించాలన్నారు.

రెండో భాగవత త్రిసప్తాహం రేపటి నుంచి

గవర్నర్‌పేట, జనవరి 2 : చిన్మయ శ్రీమద్ వ్యాస భాగవత త్రిసప్తాహం పేరిట మూడువారాలపాటు భక్తులు వ్యాస భాగవత సారా న్ని తెలుసుకునే అవకాశాన్ని కల్పించనున్నట్లు సూర్యారావుపేట చిన్మయ మిషన్ కమిటీ సభ్యులు, ఆచార్యులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల నాలుగు నుంచి పదో తేదీ వరకు రోజూ సాయంత్రం నాలుగు నుంచి ఎనిమిది గంటల మధ్య ఈ కార్యక్రమం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాలని పేర్కొన్నారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

వన్‌టౌన్, జనవరి 2 : దుర్గగుడిలో అన్నదాన పథకానికి మంగళవారం విజయవాడ సూర్యారావుపేటకు చెందిన పొట్లూరి రవి దంపతులు రూ. 1,11,116లను విరాళంగా అందజేశారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు వారికి దుర్గమ్మ ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆలయ సూపరింటెండెంట్ రవి దంపతులకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం బహుకరించారు.


సూర్యారావుపేటకు చెందిన రవి దంపతులకు అమ్మ చిత్రపటం, లడ్డూ ప్రసాదం బహుకరిస్తున్న ఆలయ ఉద్యోగి

హైదరాబాద్ - కాకినాడ టౌన్ మధ్య ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, జనవరి 2 : పండుగల నేపథ్యంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా హైదరాబాద్-కాకినాడ టౌన్-హైదరాబాద్ మధ్య ప్రత్యేక రైళ్ల నడుపుతున్నట్లు విజయవాడ డివిజన్ ఇన్‌చార్జ్ పీఆర్వో రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైలు నెంబర్ 07001 హైదరాబాద్-కాకినాడటౌన్ ప్రత్యేక రైలు జనవరి 9, 11వ తేదీల్లో రాత్రి 8.50 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం ఎనిమిది గంటలకు కాకినాడటౌన్ చేరుతుంది. రైలు నెంబర్ 07002 కాకినాడటౌన్ - హైదరాబాద్ ప్రత్యేక రైలు జనవరి 10, 12 తేదీల్లో రాత్రి 7.30కు కాకినాడ టౌన్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం తొమ్మిది గంటలకు హైదరాబాద్ చేరుతుంది. ఈ ప్రత్యేక రైళ్ల విజయవాడ మీదుగా రాకపోకలు సాగిస్తాయని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రాజశేఖర్ పేర్కొన్నారు.

సినిమా గైడ్

అలంకార్	2 కంట్రీస్
అన్నపూర్ణ	హలో
అప్సర	ఎంసీఏ
శ్రీదుర్గాకళామందిర్	కొండవీటి సింహం
జయరామ్	ప్రాజెక్ట్ జడ్
కళ్యాణచక్రవర్తి	టార్జన్
కపర్ది	ఒక్కక్షణం
నవరంగ్	జ్యూమంజీ
నీలిమ	2 కంట్రీస్
రాజ్	ఒక్కక్షణం/2 కంట్రీస్
రామ్‌గోపాల్	ఒక్కక్షణం
రాజకుమారి	హలో
రామవేంద్ర	ఎంసీఏ
స్వర్ణప్యాలెస్	2 కంట్రీస్
శకుంతల	జ్యూమంజీ
శైలజ	జ్యూమంజీ
శ్రీనివాసమహల్	ఒక్కక్షణం
స్వాతి	ఎంసీఏ
సౌమ్య	ఎంసీఏ
వెంకటేశ్వరప్యాలెస్	ప్రాజెక్ట్ జడ్
వెంకటస్వర్ణ ప్యాలెస్	ఒక్కక్షణం
యువరాజ్	జ్యూమంజీ/హలో/ఎంసీఏ

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	ఒక్కక్షణం/ ఎంసీఏ/ హలో/2 కంట్రీస్

స్వర్ణలక్ష్మి	ఒక్కక్షణం
శ్రీవెంకటేశ్వరడీలక్స్	2 కంట్రీస్

పటమట

దుర్గామహల్	2 కంట్రీస్
రామకృష్ణ	ఖాకీ
వినాయక్	ఎంసీఏ
విజయలక్ష్మి (కానూరు)	ఒక్కక్షణం

పోరంకి

బాలాజీ సినీవిల్లా	హలో
వెంకటకృష్ణ	ఎంసీఏ
శ్రీనివాస	ఒక్కక్షణం

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	ఎంసీఏ
శ్రీచంద్ర	ఒక్కక్షణం
శ్రీరామచంద్ర	2 కంట్రీస్

గన్నవరం

శాంతి	హలో
శ్రీవెంకటేశ్వర	ఎంసీఏ

ఇబ్రహీంపట్నం

బాలాజీ	ఎంసీఏ
శ్రీ స్వర్ణ సినీమ్యాక్స్	హలో
శివకృష్ణ(కొండపల్లి)	ఒక్కక్షణం

ఊర్వశి ఐనాక్స్: 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ **మిరజ్ సినిమాస్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, జ్యూమంజీ, **వై స్క్రీన్స్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ **పీవీఆర్ సినిమాస్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందాహై, జ్యూమంజీ **క్యాపిటల్ సినిమాస్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, జ్యూమంజీ, మళ్లీ రావా, టైగర్ జిందాహై, ఖోఖో, ది గ్రేటెస్ట్ షోమాన్, **ఎల్ఈపీఎల్ ఐనాక్స్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, జ్యూమంజీ, టైగర్ జిందాహై

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	94, 102, 113
చికెన్ విత్ స్కిన్	182
చికెన్ స్కిన్‌లెస్	192

వెన్‌కాబ్ (రూపాయల్లో)	
ఫారం ధర	91
రిటైల్ ధర	113
చికెన్ విత్ స్కిన్	164
చికెన్‌స్కిన్‌లెస్	186

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.75

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,04,000
బిస్కెట్ బంగారం	
22 క్యారెట్లు (10గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402


నటరాజస్వామి ఆలయంలో పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

పూర్ణాహుతితో ముగిసిన ఆరుద్రోత్సవం

వన్‌టౌన్, జనవరి 2 : దుర్గగుడి ఉపాలయం నటరాజస్వామి ఆలయంలో మంగళవారం పూర్ణాహుతితో ఆరుద్రోత్సవ కల్యాణం ముగిసింది. ఆలయంలో డిసెంబరు 31వ తేదీ నుంచి శివకామ సుందరీ సమేత నటరాజస్వామి (శివముక్కోటి) ఆరుద్రోత్సవ కల్యాణం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అర్చకులు ఉదయం 8.30 నుంచి మూలమంత్ర హవనం, మండప పూజలు, బలిహరణ, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4.30కు ఉత్సవ మూర్తులకు నగరోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమం లో ఆలయ అధికారులు, అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ టీటీ పోటీలకు కేకేఆర్ విద్యార్థిని ఎంపిక


టేబుల్ టెన్నిస్ కోచ్‌తో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయిన దింపిల్ హనీష

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 2 : గుజరాత్‌లోని వడోదరలో ఈనెల మూడు నుంచి ఏడో తేదీ వరకు జరుగనున్న 63వ స్కూల్ గేమ్స్ టెబుల్ టెన్నిస్ చాంపియన్ పోటీలకు పోరంకిలోని కేకేఆర్ సంవిద విద్యాపీఠ్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థిని పి.దింపిల్ హనీష ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిహెచ్.వెంకట్రావు మంగళవారం ఓ ప్రకటన పేర్కొన్నారు. జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-17 బాలికల విభాగంలో రాష్ట్ర జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు ఆయన సంతోషం వ్యక్త పరిచారు. అలాగే కేకేఆర్ స్కూల్‌లో చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనీషకు శిక్షణ ఇచ్చిన బి.శ్రీనివాస్‌ను అభినందించారు.

క్రీడలతోనే విద్యాభివృద్ధి

ఓఎస్‌డీ రామకృష్ణ


పోటీల్లో గెలుపొందిన విజేతలతో ఓఎస్‌డీ రామకృష్ణ, పాఠశాల కమిటీ సభ్యులు

వన్‌టౌన్, జనవరి 2 : క్రీడలతోనే విద్యాభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర క్రీడల ప్రత్యేకాధికారి పత్తిపాటి రామకృష్ణ అన్నారు. పాతబస్తీ ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల ముగింపు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యాసంస్థలోను రోజుకు గంటసేపు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడలతో శారీరక ఉల్లాసంతోపాటు మానసికోల్లాసం తద్వారా విద్యావ్యాప్తికి దోహదపడుతుందన్నారు. హైస్కూల్స్ కమిటీ అధ్యక్షుడు ఆర్.రామస్వామి మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలోని పాఠశాలలు అనేకసార్లు క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభకనబర్చిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ప్రథమ కార్యదర్శి కె.ఎల్.వి.మోహనరావు, సభ్యులు గొల్ల బాబా, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కేటింగ్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 2 :

రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో డిసెంబరు 17, 18, 19 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుంచి 36 మంది బాలబాలికలు జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో పాల్గొనగా 15మంది అద్భుత నైపుణ్యంతో రాణించి రజత, కాంస్య పతకాలు సాధించారు.

క్రీడాకారుల వివరాలు

జి.యశ్వంత్ జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో కాంస్య పతకం, అంచిత అర్పాయ్ సబ్ జూనియర్ విభాగంలో రజత, కాంస్య పతకాలు, ఆర్.సుప్రియ సబ్ జూనియర్ విభాగం లో రెండు కాంస్య పతకాలు, దినేష్ చౌదరి సబ్ జూనియర్ విభాగంలో రెండు కాంస్య పతకాలు, ఎల్.అనుదీప్ సబ్ జూనియర్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. వారిని ఆంధ్రజ్యోతి మేనేజర్ వేమూరి మురళీకృష్ణ, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ వెలగజోషి, కోచ్ బాబి అభినందించారు.

స్కేటింగ్ పోటీలు నేటి నుంచి

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 2 : దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో ఈనెల 3, 4 తేదీల్లో నాలుగో ఓపెన్ మినీ ఆర్టిస్టిక్ స్టేట్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర స్కేటింగ్ అడిషనల్ జనరల్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలను అండర్-4 నుంచి 6, 6-8 ఏళ్ల బాల, బాలికల విభాగంలో నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు మూడో తేదీ ఉదయం దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలోని స్కేటింగ్ క్రీడాప్రాంగణంలో హాజరు కావాలన్నారు.


క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ తిమ్మారెడ్డి

ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

మైలవరం, జనవరి 2 : రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు మైలవరం హనిమిరెడ్డి స్టేడియంలో మంగళవారం ప్రారంభించారు. జిల్లా స్పోర్ట్సు డెవలప్‌మెంట్ ఆథారిటీ (డీఎస్‌డీవో) ఆధ్వర్యంలో ఈనెల నాలుగో తేదీ వరకూ పోటీలు జరుగుతాయని మాజీ డీఎస్‌డీవో బి.సుధాకర్ తెలిపారు. ఫుట్‌బాల్ పోటీలను రాష్ట్ర ఫుట్‌బాల్ ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. పోటీలకు పది జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు హాజరయ్యారు. తొలిరోజు ప్రశాంతంగా పోటీలు ముగించారు. కార్యక్రమంలో లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కుడుముల తిమ్మారెడ్డి, జిల్లా ఫుట్‌బాల్ సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి సతీష్, ఫుట్‌బాల్ కోచ్ సిరాజుద్దీన్, ఇతర క్రీడా అధికారులు పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాలు
అద్భుతమైన ఆఫర్లు
అతి తక్కువ ధరలలో
R.S. Brothers
Retail India Pvt. Ltd.
బందరు రోడ్, విజయవాడ.
ఫోన్ : 08662499000
SBI Card
Extra 5% Cashback*
ఉచిత బహుమతులు
*ప్రతి ₹1000 కొనుగోలు నుండి ప్రారంభం
Buy-2 Get 1
Buy-1 Get 30% OFF
Flat 50% OFF
Buy-1 Get 25% OFF
Flat 30% OFF
Buy-1 Get 20%
Buy-2 Get 1
Buy-1 Get 1
FLAT 20% OFF
*conditions apply



సంతోషాలు రెట్టింపు
చేయడానికి సరికొత్త
ఆఫర్లతో
మీ ముందుకు వచ్చాయి
సంతోషాల
సంక్రాంతి
వేడుకలు
ఉచిత బహుమతులు
*ప్రతి ₹1000 కొనుగోలు నుండి ప్రారంభం
మార్కెట్‌లో ఎక్కడా దొరకని వెరైటీలు
నమ్మశక్యంగాని
అతి తక్కువ ధరలతో
1+1
BUY 1 GET 2
FLAT 30% OFF
BUY 1 GET 1
FLAT 50% OFF
For ₹999 GET 3
ఇంకా మరెన్నో
BAJAJ FINSERV
బజాజ్ EMI కార్డ్ అనుమతించబడును
SOUTH INDIA shopping mall
ఏలూరు రోడ్, బీసెంట్ రోడ్ క్రాస్,
విజయవాడ - 2. Ph: 0866 2575900
SBI Card
Extra 5% Cashback*
*Min. txn: ₹3,500; Max Cashback: ₹1,000 per card account. Validity: 20 Dec '17 - 14 Jan '18. T&C Apply.

పెనమలూరు నియోజకవర్గం

పెనమలూరు - కంకిపాడు - ఉయ్యూరు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఉయ్యూరు, జనవరి 2: పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలని తెలుగు యువత మండల నాయకుడు దండమూడి చౌదరి అన్నారు. పెట్రోల్, డీజిల్‌తో నడిచే ద్విచక్ర, చిన్న వాహనాల వాడకం తగ్గించి సైకిల్ తొక్కాలని తెలియజేస్తూ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సైకిల్ యాత్రకు దండమూడి స్వాగతం పలికి యాత్రలో పాల్గొన్నారు.

సంక్షిప్తం



వెండి నక్షత్ర హారతి బహూకరణ

యనమలకుదురు (పెనమలూరు రూరల్), జనవరి 2: యనమలకుదురు రామలింగేశ్వర స్వామికి కృష్ణలంకకు చెందిన దాత కె.వెంకటేశ్వరరావు దంపతులు రూ.22 వేల విలువైన 540 గ్రాముల వెండి నక్షత్ర హారతిని బహూకరించారు. మంగళవారం స్వామి వారిని దర్శించుకున్న దంపతులు ఆలయ ప్రధాన అర్చకుడు జి.ఆర్.వి.సాగర్‌కు అందజేశారు.

ఇద్దరిపై కేసు

కానూరు (పెనమలూరు), జనవరి 2: మద్యం తాగే విషయమై వ్యక్తిపై దాడికి పాల్పడిన ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కానూరు తిరుపతమ్మ గుడి ప్రాంతానికి చెందిన తాళ్ల నరేంద్రకు అదే ప్రాంతానికి చెందిన శ్రీహరికి మధ్య డిసెంబరు 31వ తేదీ రాత్రి మద్యం తాగే విషయమై ఘర్షణ జరిగింది. సోమవారం రాత్రి నరేంద్ర సైకిల్‌పై ఇంటికి వెళుతుండగా శ్రీహరి, శివకృష్ణలు దాడి చేసినట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

వాచ్‌మన్‌కు గాయాలు

కానూరు (పెనమలూరు), జనవరి 2: బైక్ ఢీకొని వాచ్‌మన్ గాయపడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం కానూరు కొత్త ఆటోనగర్‌కు చెందిన తమ్మినేని మోహనరావు వాచ్‌మన్‌గా పనిచేస్తూ ఆవులను మేపుతున్నాడు. సోమవారం ఆవులను మేపుకొని తిరిగి వస్తుండగా కొత్త ఆటోనగర్ వద్ద బైక్ ఢీకొని గాయపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

పెదఓగిరాల (ఉయ్యూరు), జనవరి 2: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పేదలకు ప్రభుత్వం కల్పిస్తున్న సేవలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పెదఓగిరాలలో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించి, చంద్రబాబుకు అండగా నిలుద్దామన్నారు.





పునాదిపాడులో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి దేవినేని ఉమా, ఎంపీ కొనకళ్ల నారాయణ, కానూరులో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎమ్మెల్యే బోడె ప్రసాద్

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

పునాదిపాడు (కంకిపాడు), జనవరి 2: సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి - మా ఊరు అని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. పునాదిపాడులో జన్మభూమి గ్రామ సభ మంగళవారం జరిగింది.

మంత్రి దేవినేని ఉమా

253 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రం సహకారంతో పోలవరం ప్రాజెక్టును 2019 నాటికి పూర్తి చేయనున్నట్లు చెప్పారు. పట్టిసీమ దండగని ప్రతిపక్షం విమర్శలు చేసిందని, పట్టిసీమ ద్వారా 105 టీఎంసీల నీటిని తీసుకువచ్చి రూ.10 వేల కోట్ల విలువైన పంటలను పండించుకున్నట్లు చెప్పారు. ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయటం ఆనందంగా ఉందన్నారు. గొడవర్రు, కోలవెన్ను గ్రామాల లబ్ధిదారులకు కూడా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామన్నారు. మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించారు. బ్యాంక్ లింకేజి రుణాలు, చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ చేశారు. సామూహిక సీమంతాలు, పిల్లలకు భోగి పళ్ల పోశారు. ఆరు రైతు రథం ట్రాక్టర్లు పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ ప్రసాద్, సర్పంచ్ జంపని వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకుడు గొట్టిపాటి రామకృష్ణ, జిల్లా నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, అన్నే ధనయ్య పాల్గొన్నారు.

2022 నాటికి ఏపీ ప్రథమంలో ఉండాలి

కానూరు (పెనమలూరు రూరల్): 2022 నాటికి దేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు విజన్ అని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. కానూరులో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. తొలుత గ్రామస్తులు, అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మిషన్ అంత్యోదయ ద్వారా దేశవ్యాప్తంగా 83 పంచాయతీలు ఎంపిక చేశారని అన్నారు. అందులో రాష్ట్రంలోని 33 పంచాయతీలు ఉండగా మొదటి పది స్థానాల్లో కృష్ణా జిల్లాకు చెందిన ఆరు పంచాయతీలు ఉన్నాయన్నారు. అన్ని గ్రామాలను త్వరితగతిన తీర్చిదిద్దగలిగితే వేగంగా అభివృద్ధి చెందుతూ చంద్రబాబు విజన్‌ను చేరుకోగలమన్నారు. జన్మభూమికి ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందేలా చేయడమే జన్మభూమి ముఖ్య ఉద్దేశమన్నారు. కానూరు గ్రామంలో 535 అర్జీలు వచ్చాయి. వాటిల్లో 19 తిరస్కరించారు. 509 ఆమోదించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ త్వరలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి మంజూరు చేయని విధంగా కానూరుకు రూ.110 కోట్లు మంజూరు చేయించి పలు అభివృద్ధి పనులు జరుపుతున్నట్లు చెప్పారు. నూతనంగా మంజూరైన 254 రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఎంపీపీ బొర్రా కనక దుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనంద్ ప్రసాద్, సర్పంచ్ తుమ్మల సోమయ్య, ఉప సర్పంచ్ లతీఫ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఎగినపాడులో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

తాడిగడపలో పండగ వాతావరణం

తాడిగడప (పెనమలూరు): నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలతో మంగళవారం జరిగిన తాడిగడప జన్మభూమి గ్రామసభ పండగ వాతావరణాన్ని తలపించింది. సభలో ముఖ్య మంత్రి చంద్రబాబు సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు జన్మభూమి ఉద్దేశాన్ని తెలిపి, అర్జీలు స్వీకరించారు. కొత్తగా 240 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. వంతెన నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితులు స్థలాలు ఇవ్వలేదని నిరసన తెలిపారు. బందరు రోడ్డు విస్తరణ, వసంత నగర్ కట్టపై తొలగించే ఇళ్లకు ప్రత్యామ్నాయంగా స్థలాలు ఇప్పించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. సర్పంచ్ జి.రవి ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ కృష్ణకుమారి, ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనంద ప్రసాద్, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో రామచంద్రరావు, జిల్లా వైద్యాధికారి పద్మజ, ఉప సర్పంచ్ మాణిక్యపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జవాబుదారీగా పనిచేయాలని..

పెదఓగిరాల (ఉయ్యూరు): ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులను జవాబుదారీగా చేయాలన్నది జన్మభూమి ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పెదఓగిరాలలో జన్మభూమి గ్రామసభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ప్రజల చెంతకు చేర్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా ప్రభుత్వం జన్మభూమి చేపట్టిందన్నారు. పుల్లేరు కాల్వపై కొత్తగా వంతెన నిర్మాణం, గ్రామంలో ప్రధాన రహదారి వెడల్పు పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కోలాటం ఆడారు. ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్, ఎంపీపీ టి.గంగారత్నం, జడ్పీటీసీ సభ్యుడు కె.మోహనరాజు, సర్పంచ్ యు.దీపిక, ప్రత్యే కాధికారి యు.అచ్యుతకుమారి, ఎంపీడీవో ర్యూనీ రాణి, తహసీల్దార్ రోహిణీదేవి, ఈవోపీ ఆర్డీ కె.శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉయ్యూరు నగర పంచాయతీ పరిధి ఒకటో వార్డు ఎగినపాడులో జరిగిన జన్మభూమిలో ఆయన ప్రసంగించారు. నగరపంచాయతీ పరిధిలో చేసిన అభివృద్ధి పనులను చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు వివరించారు. ప్రత్యే కాధికారి శరత్‌బాబు, కమిషనర్ శేఖర్‌రావు, డీటీ వెంకటలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రాజెక్టు వర్కులు ఉపయోగం

ఏవీసీఈ ప్రొఫెసర్ భానుప్రకాష్

గంగూరు (పెనమలూరు), జనవరి 2: ఇంజనీరింగ్ విద్యార్థులకు బోధనతో పాటు స్వతంత్రంగా చేపట్టే ప్రాజెక్టు వర్కులు ఎంతో దోహదపడతాయని ఏవీసీఈ ప్రొఫెసర్ టి.వి.కె.భానుప్రకాష్ పేర్కొన్నారు. గంగూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. కాంపుటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్" అనే అంశంపై ఆయన మాట్లాడుతూ 20వ శతాబ్దం నుంచి ఈ కాంపుటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ కార్స్, ఎయిర్ క్రాఫ్ట్, రాకెట్లు డిజైన్ చేయటానికి ఉపయోగపడుతుందన్నారు. దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకొని రీసెర్చ్ చేస్తే భవిష్యత్తులో ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి ధనేకుల భవానీప్రసాద్, కళాశాల బోర్డు మెంబర్ కె.ఆర్.కె.రవిప్రసాద్, ప్రిన్సిపాల్ కడియాల రవి, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.



ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌లో పాల్గొన్న ఏవీసీఈ ప్రొఫెసర్ టి.వి.కె.భానుప్రకాష్

కాంగ్రెస్ హయాంలోనే పట్టాల పంపిణీ

పునాదిపాడు (కంకిపాడు), జనవరి 2: గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పునాదిపాడులో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని వైసీపీ మండల అధ్యక్షుడు మద్దాలి రామచంద్రరావు తెలిపారు. స్థానిక విలేక రులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖకు లబ్ధిదారుల లిస్టు పంపినట్లు చెప్పారు. అభివృద్ధికి అవసరమైన గ్రాంట్ కూడా విడుదల చేశామన్నారు. అయితే ప్రభుత్వం మారిపోయిందన్నారు. ఇన్నేళ్లు తాత్సారం చేసి ఇప్పుడు పంపిణీ చేయటం విడ్డూరంగా ఉందన్నారు.

వణికిస్తున్న చలి



కంకిపాడును కమ్మేసిన మంచు దుప్పటి

▸▸ ప్రబలుతున్న వ్యాధులు ▸▸ ఆసుపత్రులు కిటకిట ▸▸ చర్యలు తీసుకోవాలంటున్న వైద్యులు

కంకిపాడు: గత 15 రోజులుగా మండలంలో ప్రజలు చలికి వణుకుతున్నారు. సాయంత్రం ఆరు గంటలకే ఇళ్లకు చేరిపోతున్నారు. ఉదయం పది గంటల అవుతున్నా తొలగని మంచుతో బయటకు రావడం లేదు. రాత్రి వేళ 15 డిగ్రీలు, పగటి వేళ 27 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలికి తాళలేక గ్రామీణ ప్రజలు చలి మంటలు వేసుకుంటున్నారు. ఉదయం ఆరుగంటలకే ప్రారంభమయ్యే సాధారణ జనజీవనానికి చలి గాలులు వల్ల ఆటంకం ఎదురవుతోంది. చలి, పొగమంచు వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. పలు చోట్ల వైరల్ జ్వరాలు పెరుగుతున్నాయి. ఆసుప్రతులకు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మామూలు రోజుల్లో కంటే ఓపీ కేసుల సంఖ్య కూడా పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. తెన్నేరు, ఉప్పలూరు, కోలవెన్ను, పునాదిపాడు, మద్దూరు గ్రామాల్లో వ్యవసాయ పను లు జరుగుతున్నాయి. రైతులు, కూలీలు చలి లో పనులకు వెళ్లక తప్పడం లేదు. అలాగే ఉద్యోగులు, చేతి వృత్తిదారులు, విద్యార్థులు చలితో అవస్థలు పడుతున్నారు. మంచు నుంచి రక్షణ ఉంటేనే బయటకు రావాలని, ఉన్ని దుస్తులు ధరించాలని, ముఖానికి మాస్కులు వేసుకోవాలని సూచిస్తున్నారు. లేకుంటే ఊపిరితిత్తుల సమస్యలు, జ్వరాలు వస్తాయని మం డల వైద్య ఆరోగ్య శాఖ వైద్యురాలు చిత్ర చెప్పారు.



చలిమంట వేసుకున్న స్థానికులు

ఆసుపత్రికి రోగుల తాకిడి



నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. జలుబు, దగ్గు, జ్వరం తదితర సమస్యలతో నిత్యం పెద్ద సంఖ్యలోనే రోగులు వస్తున్నారు. వైరల్ ఇన్‌ఫెక్షన్ కారణంగా జ్వరంతో పాటు తీవ్రమైన జలుబు, దగ్గు, నీరసం వంటి లక్షణాలతో ఎక్కువ మంది వస్తున్నారు. **- భవానీ, ఆయుర్వేద వైద్యురాలు**

రక్షణే కీలకం



శీతాకాలంలో చిన్నారులను వ్యాధుల బారి నుంచి కాపాడాలంటే వారికి ఉన్ని దుస్తులు వేయాలి. లేదంటే శ్వాస సంబంధిత వ్యాధులు బారిన పడే అవకాశం ఉంది. ముఖ్యంగా నిమ్ము వ్యాధులు సోకి ఊపిరితిత్తుల్లో సమస్యలు ఏర్పడతాయి. చిన్న అనుమానం వచ్చినా పిల్లలను ఆసుపత్రులకు తీసుకువెళ్లాలి. **- రుక్మిణి**

సంక్షిప్తం



కంప్యూటర్ క్లాస్ రూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

కంప్యూటర్ క్లాస్ రూమ్ ప్రారంభం

పునాదిపాడు (కంకిపాడు), జనవరి 2: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దివీస్ ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పునాదిపాడు జడ్పీ హైస్కూల్‌లో కంప్యూటర్ క్లాస్ రూమ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ ప్రభు త్వ పాఠశాలలకు అవసరమైన మరుగుదొడ్లు, బల్లలు, వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు దివీస్ ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. సర్పంచ్ జంపని వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ, ఎంఈవో కనకమహాలక్ష్మి, టీడీపీ నాయకులు మద్దాలి సాయిబాబు, కాసరనేని కరుణకుమార్, దివీస్ ప్రతినిధులు వల్లభనేని రాజా, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కానూరులో విద్యుత్ కోత నేడు

కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 2: కానూరు పరిధిలోని బందరు రోడ్డులో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కొడాలి మేఘనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. బందరు రోడ్డు విస్తరణ పనులు జరగటంతో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన చెప్పారు.

బాలికలు క్రీడల్లోనూ రాణించాలి



ఉయ్యూరు, జనవరి 2: విద్యతో పాటు క్రీడల్లో బాలికలు రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతులు గడించాలని ఉయ్యూరు పట్టణ మహిళా స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు పడమట భువనేశ్వరీదేవి అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో క్రీడాకారిణులకు సొసై టీ సభ్యురాలు లక్ష్మీపార్వతి సమకూర్చిన క్రీడా దుస్తులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ప్రశాంతత కలిగి చదువులో కూడా మంచి మార్కులు సాధించవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారెందరో మంచి స్థానాల్లో ఉన్నారన్నారు. ఉప్పాల పద్మ, పీడీ సుధాకర్, వ్యాయామోపాధ్యాయుడు రమణ పాల్గొన్నారు.

వణుకూరులో కళా వేదిక ప్రారంభం నేడు



వణుకూరు (పెనమలూరు), జనవరి 2: వణుకూరు జడ్పీ హైస్కూల్‌లో రూ.5 లక్షలతో దాత నిర్మించిన కళా వేదిక ప్రారంభానికి సిద్ధమైంది. వణుకూరుకు చెందిన మాజేటి రఘురామా రావు విశాఖపట్నంలో స్థిరపడ్డారు. ఈయన తండ్రి బాలసుబ్రహ్మణ్యం వణుకూరు ప్రభుత్వ పాఠశాలలో 20 ఏళ్లు ఉపాధ్యాయుడిగా పనిచేసి ప్రధానోపాధ్యాయుడిగా పదవీ విరమణ పొం దారు. తండ్రి కోరిక మేరకు కళా వేదికను నిర్మించి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాలకు అంకితం చేశారు. ఈ కళావేదికను జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ బుధవారం లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఎంపీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసరనేని మురళీ తెలిపారు.



సబ్‌జోన్ ఆటల పోటీల్లో ఓవరాల్ చాంపియన్ సాధించిన విద్యార్థినులు



ద్వితీయ ఓవరాల్ చాంపియన్ సాధించిన ఉయ్యూరు జడ్పీ విద్యార్థినులు

సబ్, సెంట్రల్ జోన్ల ఓవరాల్ చాంప్ కాటూరు జడ్పీ హైస్కూల్

కాటూరు (ఉయ్యూరు), జనవరి 2: ఇటీవల అవనిగడ్డలో జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల సబ్‌జోన్, సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో కాటూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు విజయం సాధించి ఓవరాల్ చాంపియన్ సాధించారు. వాకింగ్, ట్రిపుల్ జంప్‌లో ప్రథమ, లాంగ్‌జంప్‌లో ద్వితీయ, 200 మీటర్లలో వీరకుమారి తృతీయ స్థానం సాధించింది. మరోవిద్యార్థిని సుశ్రుతి 1500, మూడు వేల మీటర్ల పరుగులో ద్వితీయ, గాయత్రి 600 మీటర్లలో తృతీయ, రూపలత 400 మీటర్లలో ద్వితీయ, 4100 మీటర్ల రిలేలో వీరకుమారి, సుశ్రుతి, రూపలత, స్వాతి బృందం ప్రథమ, బేస్‌బాల్‌లో ద్వితీయ స్థానా ల్లో నిలిచారు.

పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసి న కార్యక్రమంలో విద్యార్థినులతోపాటు వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయామోపాధ్యాయుడు రామమోహ న్‌లాల్, గ్రంథాలయాధికారి వెంకటేశ్వరరావును హెచ్‌ఎం మురళీకృష్ణమూర్తి అభినందించారు.

ఉయ్యూరు విద్యార్థినుల ద్వితీయస్థానం

సెంట్రల్ జోన్ పోటీల్లో ఉయ్యూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు జూనియర్ బాలికల విభాగంలో ఐదు అంశాల్లో గెలుపొంది ద్వితీయ ఓవరాల్ చాంపియన్ సాధించారు. బి.మేఘన 200 మీటర్ల పరుగులో ప్రథమ, 100 మీటర్లలో తృతీయ, 4100 మీటర్ల రిలేలో ప్రథమ స్థానంలో నిలిచింది. 600 మీటర్లలో పి.షిరిడీప్రియ ద్వితీయ, కె.జయభార్గవి, షిరిడీప్రియ 4100 మీటర్ల రిలేలో ప్రథమస్థానంలో నిలిచారు. విజేతలు, వ్యాయామోపాధ్యాయుడు జి.వి.రమణ, పీడీ సిహెచ్.సుధాకర్‌ను హెచ్‌ఎం కె.ఎ.విశ్వమోహన్ అభినందించారు.

పశ్చిమ నియోజకవర్గం

వన్‌టౌన్ - విద్యాధరపురం - చిట్టినగర్ - వించిపేట
పాత రాజరాజేశ్వరిపేట - కబేళా - భవానీపురం


అన్నదానం ప్రారంభిస్తున్న నాగమణి

పేదలకు అన్నదానం

చిట్టినగర్, జనవరి 2 : క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని క్రీస్తు ప్రేమ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కె.ఎల్.రావునగర్ నాల్గవ లైన్‌లో పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్పొరేటర్ నాగోతి నాగమణి, రామారావు, సిహెచ్ లక్ష్మీదుర్గ, వి.సాల్మన్, బి.సంపత్, వి.రాకేష్ పాల్గొన్నారు.

ఎడాపెడా తవ్వేస్తున్నారు..!

- నెలల తరబడి సాగుతున్న పనులు
- మురుగంతా ఇళ్ల ముందే
- దోమలు, దుర్వాసనతో అల్లాడుతున్న పాతబస్తీ వాసులు
- డ్రెయిన్ల వేగవంతానికి చర్యలేవి?

చిట్టినగర్, జనవరి 2 : మురుగు సమస్య పరిష్కారమంటూ ఉన్న సైడ్ డ్రెయిన్‌లను ఎడాపెడా తవ్వుతున్నారు. నెలలు గడుస్తున్నా పనులు సాగుతూనే ఉన్నాయి. దీంతో మురుగునీరంతా ఇళ్ల ముందే నిలిచిపోతోంది. దీంతో దోమలు, దుర్వాసనతో నరకయాతన పడుతున్నామని పాతబస్తీ వాసులు వాపోతున్నారు. ఇళ్లలో నుంచి రాకపోకలు సాగించాలంటే పడరాని పాట్లు పడుతున్నారు. మురుగు సమస్య ఏమో గానీ డ్రెయిన్ పనులు పూర్తి అయ్యేలోపు ఎంత మంది రోగాల బారిన పడాల్సి వస్తుందోనని ఆవేదన చెందుతున్నారు. నగరపాలక సంస్థ స్ట్రాం వాటర్ పథకం క్రింద డివిజన్‌కు ఐదు కిలోమీటర్ల మేర డ్రెయిన్ల నిర్మాణం చేసేందుకు పశ్చిమకు నిధులు కేటాయించడంతో డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టింది. పనులను ప్రైవేట్ కంపెనీ చేపడుతుంది. ప్రతి డివిజన్‌లో ఆరేడు చోట్ల ఏకకాలంలో డ్రెయిన్ల నిర్మాణం కోసం ఉన్న సైడ్ డ్రెయిన్‌లను తవ్వుతున్నారు. కానీ పనులు మాత్రం నత్తనడకన సాగుతుంటతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డు నుంచి ఇంట్లోకి, వెళ్లాలన్నా, ఇంట్లో నుంచి బయటకు రావాలన్నా సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోంది. ఆ సమయంలో కాలు జారితే ఆసుపత్రి కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పనులు సాగదీతతో ఇళ్ల ముందు నిలిచిన మురుగు దుర్వాసన వెదజల్లుతోంది. అస్తవ్యస్తంగా ఉన్న రాళ్ల గుట్టలతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. పనులను కాంట్రాక్ట్ సంస్థ అప్పగించాం, మాకేంటిలే అని నగరపాలక సంస్థ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


వీరాంజనేయ మార్కెట్ పార్కు వెనుక రోడ్డు


32వ డివిజన్ గౌతమ్ స్కూల్ పక్క వీధిలో


మరుపిళ్ల చిట్టి పార్కు పక్క రోడ్డులో

సంక్షిప్తం

జన్మభూమి జరిగే ప్రాంతాలు

కార్పొరేషన్, జనవరి 2 : ఐదవ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నేడు 25వ డివిజన్‌లోని మల్లికార్జునపేట, కమ్యూనిటీ హాల్లో ఉదయం 10 గంటల నుంచి 12గంటల వరకు నిర్వహిస్తారు. 38వ డివిజన్‌లోని చేపల మార్కెట్, శిల్పా ఆశ్రమంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు జరుగుతుంది. నోడల్ అధికారి కోటేశ్వరరావు పర్యవేక్షణలో టీమ్ లీడర్ ఎం. రవికుమార్ స్థానిక కార్పొరేటర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహిస్తారు.


పండ్లు పంపిణీలో గౌస్ మొయుద్దీన్, కార్పొరేటర్ బీజాన్‌బీ

ప్రజాసంకల్ప పాదయాత్రకు విశేష స్పందన

వించిపేట, జనవరి 2 : వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని విజయవాడ నగర మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ గౌస్ మొయుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా వించి పేటలో మంగళవారం ప్రజాసంకల్ప పాదయాత్ర 50 రోజులు పూర్తి అయిన సందర్భంగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం అన్నారు. అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం ప్రజల సమస్యలపై పట్టించుకోవటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో 36 డివిజన్ కార్పొరేటర్ బీజాన్‌బీ, వైసీపీ డివిజన్ అధ్యక్షుడు ఏనుగుల సునీల్, అబ్దుల్ గని, సురేష్, వడ్డాది మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరుద్రాభిషేకం

వన్‌టౌన్, జనవరి 2: పాతబస్తీలోని భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శివ ముక్కోటి సందర్భంగా మంగళవారం స్వామివారికి ఆరుద్ర (జన్మ నక్షత్రం) అభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చక స్వామి ఆర్.సుమంత్ శర్మ తెల్లవారు జామున స్వామివారికి విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన నిర్వహించారు. ఆలయ ఈవో ప్రసాద్ దంపతులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రాత్రి స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, తదితర వైదిక కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారిని తెల్లవారుజామున భక్తులు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, తనిఖీ అధికారి సుజన్ కుమార్, స్వామి వారిని దర్శించుకున్నారు.

ఎట్టకేలకు గోడ నిర్మాణం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరిపేట), జనవరి 2 : కేదారేశ్వరపేట ఐదవలైన్‌లో వాటర్ ట్యాంక్ గోడ నిర్మాణం జరగడంతో స్థానికులు ఊపిరి పీల్చుకుంటున్నారు. గోడ కూలిపోయి స్థానికులు పడుతున్న ఇబ్బందులపై ఆంధ్రజ్యోతిలో పలుమార్లు వచ్చిన కథనాలకు అధికారులు, నాయకులలో చలనం కలిగింది. బాగా నానిపోయి ఉన్న గోడ గత సంవత్సరం జులైలో కూలిపోయింది. కూలిపోయిన దగ్గర నుంచి గోడకు ఆనుకొని ఉండే సైడ కాలువలో మురుగు సమస్యలు పెరగడం, దోమల తదితర సమస్యలతో స్థానికులు ఇబ్బంది పడేవారు. చివరకు అధికారులు, నాయకులు పనులు ప్రారంభించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పనులను వేగవంతం చేసి త్వరగా గోడను నిర్మించా లని వారు కోరుతున్నారు. దీనిపై అధికారులు, నాయకులు చొరవ తీసుకొని గోడను వేగవంతంగా నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


వాటర్ ట్యాంక్ గోడను నిర్మిస్తున్న కార్మికులు


అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్

పరిశుభ్రత పాటించాలి

- కమిషనర్ నివాస్

చిట్టినగర్ /వన్‌టౌన్, జనవరి 2: బహిరంగ మలమూత్ర విసర్జన జరుగు ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో స్వచ్ఛ గ్రీహిలను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మంగళవారం పాలప్రాక్టరీ చనమోలు వెంకట్రావ్ ఫ్లైఓవర్, కెనాల్ రోడ్డు, విద్యాధరపురం, కబేళా, ప్రాంతంలో బహిరంగ విసర్జన జరిగే ప్రాంతాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాన్ని శుభ్రం చేసి రంగు రంగుల రంగవల్లులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఖాళీ ప్రాంతాల్లో గ్రీనరీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస్, ఎఎంహెచ్‌వో రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా చప్టా

- ఆందోళనలో వాహనదారులు, విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

వించిపేట, జనవరి 2 : స్థానిక నైజాం గేట్ సెంటర్ సమీపంలో కల్వర్టుపై ఉన్న చప్టాల మధ్య ఖాళీలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ సెంటర్‌లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దాంతో వచ్చిపోయే వాహనాలకు ఇబ్బందికరంగా మారింది. చప్టాలు మధ్య ఖాళీ ఉండటంతో కొంచెం వాహనం అదుపు తప్పినా అందులో ఇరుక్కు పోయి కింద పడి గాయా లు పాలవుతున్నారు. దగ్గర్లోని స్కూల్ నుంచి నడుచు కుంటూ వెళ్లే విద్యార్థులు చప్టాల మధ్య నడవడం పరిపాటిగా మారింది. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా పిల్లల కాళ్లు చప్టాల మధ్య పడి విరిగిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే కొంత మంది గాయాల పాలయ్యారు. స్థానికులు సంబంధిత అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చప్టాలను సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


నైజాంగేట్ సెంటర్ వద్ద చప్టా

8, 9 తేదీల్లో చీరల వేలం

సత్యనారాయణపురం : కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను ఈ నెల 8, 9 తేదీల్లో బహిరంగ వేలం వేస్తున్నామని ఈవో పి.వి.కె.సీతారావమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు సీతారామ కల్యాణ మండపంలో జరుగుతుందని వివరించారు. ఆలయ ప్రాంగణంలోని దేవతామూర్తుల వద్ద భక్తులు వదిలిన కొబ్బరి చెక్కలను పోగుచేసుకొనేందుకు ఈ నెల 8వ తేదీ ఉదయం 11గంటలకు బహిరంగ వేలం వేస్తున్నామని ఈవో తెలిపారు.

ఆంధ్రజ్యోతి 5
విజయవాడ • బుధవారం3 జనవరి 2018
www.andhrajyothy.com

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

» జన్మభూమి సభలో జలీల్‌ఖాన్

విద్యాధరపురం/భవానీపురం జనవరి 2 : అర్హులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. భవానీపురం మసీదు వీధి రోడ్డులో మంగళవారం 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది నోడల్ అధికారి, ఈఈ కోటేశ్వరరావు పర్యవేక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించుకోవడానికి అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం పింఛన్లు, రుణాలను పంపిణీ చేశారు. డివిజన్‌లో ఇళ్ల కోసం 334, పింఛన్లకు 99, తెల్లరేషన్ కార్డుల కోసం 161 దరఖాస్తులు వచ్చినట్లు నోడల్ అధికారి కోటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వివి.సుబ్బయ్య, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా, ఎమ్మెల్సీ కార్యాలయం ఇన్‌చార్జి కె.రవీంద్ర, అర్బన్ అధికార ప్రతినిధి వేమూరి మల్లికార్జునరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి బెనర్జీ, 29వ డివిజన్ అధ్యక్షుడు మైలవరపు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

27, 28 డివిజన్లలో..

అందరి అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. 27వ డివిజన్‌లో స్వాతి సెంటర్ సమీపాన, 28 డివిజన్‌లో హెచ్‌బీకాలనీలో మంగళవారం జన్మభూమి జరిగింది. ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డుల కోసం జన్మభూమి కార్యక్రమానికి ప్రజలు తరలివచ్చారు. గతంలో దరఖాస్తు చేసుకున్నవారికి పింఛన్లు, రేషన్ కార్డులు అందజేశారు. వైసీపీ నేత మరట్ల ఆంజనేయరెడ్డి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌కి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగ వాతావరణంలో జన్మభూమిని నిర్వహిస్తామని, సంక్షేమ ఫలాలు అందరికీ అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ అధికార యంత్రాంగం మీముంగిటకు వచ్చింది సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు రాజీలేని పోరాటం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీఈ రవికుమార్, ఈఈ కోటేశ్వరరావు, ఏఈ రవీంద్ర, ఏఎస్‌ఓ శ్యామ్‌కుమార్, యూసీడీ ప్రాజెక్టు ఆఫీసర్ సత్యనారాయణ, 28వ డివిజన్ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, అర్బన్ ఉపాధ్యక్షుడు బోజండ్ల సుధాకర్, 28వ డివిజన్ అధ్యక్షుడు పత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బ్రెయిన్ ట్యూమర్ వచ్చిన చిన్నారికి ఆర్థిక సాయం చేస్తానని చెబుతున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, పక్కన నాగుల్‌మీరా, వర్ల రామయ్య ఇతర నేతలు



27వ డివిజన్‌లో జరిగిన జన్మభూమిలో..

సామూహిక సీమంతాలు

జన్మభూమి కార్యక్రమంలో సామూహిక సీమంతాలు చేశారు. రెండు డివిజన్లలోని ఐదుగురు గర్భిణులకు సారె ఇచ్చారు.

కేబీఎన్ విద్యార్థికి సత్కారం..

గూగుల్‌కు చెందిన సాంకేతిక సమస్యను సరి చేసిన కేబీఎన్ కళాశాల విద్యార్థి అప్పిడి సాయికుమార్‌రెడ్డిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. కొద్ది రోజుల కిందట గూగుల్‌లోని సాంకేతిక సమస్యను ఇతడు తన పరిజ్ఞానాన్ని ఉపయోగించి సరిచేశాడు. దీనికి సంబంధించి గూగుల్ సంస్థ ఇచ్చిన రూ. 8.77 లక్షలు అతడికి అందజేశారు.

నా బిడ్డను ఆదుకోండి

ఐదేళ్ల బిడ్డకు బ్రెయిన్ ట్యూమర్ వచ్చిందని సాయం చేయాలని రజియా సుల్తానా అనే మహిళ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌ను కోరారు. వెన్నెముక సమస్యతో తన కొడుకు బాధ పడుతున్నాడని, గతంలో సొంత డబ్బుతో వైద్యం చేయించామని ఆపరేషన్ ఫెయిలైందని తెలిపింది. సాయం కోసం వచ్చామని తెలిపింది. ఆ చిన్నారిని చూసి ఎమ్మెల్యే చలించి పెన్షన్ ఇప్పించి, వైద్యం సదుపాయం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

దివ్యాంగులకు శుభవార్త

ఉచితంగా కృత్రిమ కాళ్లు, చేతుల అమరిక రేపు

పటమట, జనవరి 2 : నిరుపేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు నూతన పరిజ్ఞానంతో తయారు చేసిన తేలికపాటి విదేశీ కృత్రిమ కాళ్లు, చేతులు ఉచితంగా అమరుస్తారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల నాలుగో తేదీ ఉదయం 9 గంటలకు గవర్నర్‌పేటలోని 'పుచ్చలపల్లి సుందరయ్య' కార్యాలయంలో జరుగుతుంది. ఓఎన్‌జీసీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా వీరవసంత అంగ వికలాంగుల యువజన సంఘం అధ్యక్షుడు మల్లెల లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిబిరానికి వచ్చేవారు తమ రేషన్, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని సూచించారు.

అసాంఘిక కార్యకలాపాలకు చెక్

అజిత్‌సింగ్‌నగర్ : కాల్వగట్లపై అసాం ఘిక శక్తులు తిష్ఠ వేస్తుండటంతో ఆ ప్రాంతాలపై అధి కారులు దృష్టి సారించారు. ఇటీవల రాఘవేంద్ర థియేటర్ సమీపంలోని ఏలూరు కాలువ ఒడ్డున బహిర్భూమికి వెళ్లిన నూడిల్స్ వ్యాపారిని అసాంఘిక శక్తులు డబ్బుల కోసం బెదిరించి, మద్యం మత్తులో తీవ్రంగా కొట్టడంతో అతను మరణించిన విషయం విదితదే. నిందితులను గంటల వ్యవధిలోనే పట్టుకుని అరెస్ట్ చేసిన సింగ్‌నగర్ పోలీసులు కాల్వగట్టు పరిసరాలు నిర్మానుష్యంగా ఉండటంతో అసాంఘికశక్తులు చేరుతున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో గుబురుచెట్లు ఉండటంతో వాటిని తొలగించడానికి శ్రీకారం చుట్టారు. ఇన్‌చార్జి సీఐ ఎం.సత్యనారాయణ ఆదేశాల మేరకు అజిత్‌సింగ్‌నగర్ ఎస్సై ఫణీంద్ర, అటవీశాఖ, కార్పొరేషన్ అధికారులను సంప్రదించారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణలో గుబురుచెట్ల తొలగింపు మొదలుపెట్టారు. తర్వాత ఆ ప్రాంతంలో దీపాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

తరలించలేదు.. తగలబడుతోంది..



జీప్లస్‌త్రీ ఇళ్ల పరిసరాల్లో ఆవరించిన పొగ

అజిత్‌సింగ్‌నగర్, జనవరి 2 : శివారులో చెత్త తరలింపు ప్రక్రియ మొదలవుతుంది.. ఇక్క చెత్త సమస్య ఉండదని మంత్రి లోకేష్ సింగ్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రకటించి 20 రోజులు దాటింది. అయినా ఇంతవరకు పనులు మొదలుకాలేదు సరి కదా.. పొగ సమస్య శివారువాసులను వెంటాడుతోంది. సింగ్‌నగర్‌లోని జీప్లస్‌త్రీ ఇళ్ల సమీపంలో పేరుకున్న చెత్త నిల్వల్లో నుంచి గ్యాస్ ఉత్పన్నమై తగలబడుతుండటంతో పొగ వస్తోంది. సింగ్‌నగర్ యార్డురోడ్డుతో పాటు వాంబేకాలనీ జీ బ్లాకు, కొత్తగా కేటాయించిన జీప్లస్‌త్రీ ఇళ్ల వద్ద పొగ సమస్య జటిలంగా మారింది. పొగ కారణంగా స్థానిక పిల్లల్లో నూటికి 50 శాతం మంది శ్వాసకోశ, చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రం డాక్టర్లు, ప్రయివేట్ ఆస్పత్రుల వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వారం నుంచి శివారును పొగ కమ్మేస్తున్నా కార్పొరేషన్ కాలయాపన చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త తరలింపునకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.



పరుగుల మీనాక్షికి అభినందనలు

ఇటీవల జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల జిల్లా స్థాయి పోటీల్లో సెంట్రల్ జోన్‌లో 600 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానాన్ని, లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, 400 మీటర్ల పరుగుపందెంలోను ప్రథమ స్థానం పొందిన అజిత్‌సింగ్‌నగర్ వివేకానంద సెంటినరీ స్కూల్ విద్యార్థిని ఎం.మీనాక్షిని మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. ఆమెను, కోచ్ ఎం. శ్రీనివాస్‌ను సత్కరించారు.

-అజిత్‌సింగ్‌నగర్

సంక్షిప్తం



చెక్కుల అందజేత

గవర్నర్‌పేట, జనవరి 2 : గవర్నర్‌పేట, బీసెంట్ రోడ్డు ప్రాంతాల్లో వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందించే రుణ సహాయ చెక్కులను మంగళవారం 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి సూర్యారావుపేటలోని తన కార్యాలయంలో అందజేశారు. నాలుగు గ్రూపుల సభ్యులకు అలహాబాద్ బ్యాంక్ అందజేసిన రూ. 20 లక్షల రుణానికి సంబంధించి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టి.డి.పి. నేతలు పులిబండ్ల కృష్ణ, చింతా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో అన్నదానం

అజిత్‌సింగ్‌నగర్, జనవరి 2 : లయన్స్ శతాబ్ది వేడుకలను పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆఫ్ విజయవాడ సుప్రీమ్ ఆధ్వర్యాన న్యూఆర్‌ఆర్‌పేటలోని వృద్ధాశ్రమంలో 13 రోజుల పాటు అన్నదానం చేయనున్నట్లు క్లబ్ నగర అధ్యక్షుడు పి. అప్పలరాజు చెప్పారు. జనవరి 1 నుంచి ప్రారంభమైన కార్యక్రమం 13 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం జరిగిన ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చక్రధర్ పాల్గొన్నారు.



చీరల పంపిణీ

గవర్నర్‌పేట, జనవరి 2 : విక్రాంత్ పబ్లిషర్స్ ఆధ్వర్యాన మంగళవారం సూర్యారావుపేటలోని విక్రాంత్ ప్రాంగణంలో పేద, బడుగు వర్గాల మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథి 19వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత కిషోర్ అందజేశారు. ఆమె మాట్లాడుతూ విక్రాంత్ పబ్లిషర్ జి.వి. నారాయణరావు పేరిట ఆయన కుమారులు శ్రీనివాస చక్రవర్తి, ప్రసాద్ 250 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు.

8, 9 తేదీల్లో చీరల వేలం

సత్యనారాయణపురం : కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను ఈ నెల 8, 9 తేదీల్లో బహిరంగ వేలం వేస్తున్నామని ఈవో పి.వి.కె.సీతారావమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు సీతారామ కల్యాణ మండపంలో జరుగుతుందని వివరించారు. ఆలయ ప్రాంగణంలోని దేవతామూర్తుల వద్ద భక్తులు వదిలిన కొబ్బరి చెక్కలను పోగుచేసుకొనేందుకు ఈ నెల 8వ తేదీ ఉదయం 11గంటలకు బహిరంగ వేలం వేస్తున్నామని ఈవో తెలిపారు.

సంక్షిప్తం



చెక్కుల అందజేత

గవర్నర్‌పేట, జనవరి 2 : గవర్నర్‌పేట, బీసెంట్ రోడ్డు ప్రాంతాల్లో వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందించే రుణ సహాయ చెక్కులను మంగళవారం 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి సూర్యారావుపేటలోని ఆయన కార్యాలయంలో అందజేశారు. నాలుగు గ్రూపుల సభ్యులకు అలహాబాద్ బ్యాంక్ అందజేసిన రూ. 20 లక్షల రుణానికి సంబంధించి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టి.డి.పి. నేతలు పులిబండ్ల కృష్ణ, చింతా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో అన్నదానం

అజిత్‌సింగ్‌నగర్, జనవరి 2 : లయన్స్ శతాబ్ది వేడుకలను పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆఫ్ విజయవాడ సుప్రీమ్ ఆధ్వర్యాన న్యూఆర్‌ఆర్‌పేటలోని వృద్ధాశ్రమంలో 13 రోజుల పాటు అన్నదానం చేయనున్నట్లు క్లబ్ నగర అధ్యక్షుడు పి. అప్పలరాజు చెప్పారు. జనవరి 1 నుంచి ప్రారంభమైన కార్యక్రమం 13 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చక్రధర్ పాల్గొన్నారు.



చీరల పంపిణీ

గవర్నర్‌పేట, జనవరి 2 : విక్రాంత్ పబ్లిషర్స్ ఆధ్వర్యాన మంగళవారం సూర్యారావుపేటలోని విక్రాంత్ ప్రాంగణంలో పేద, బడుగు వర్గాల మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథి 19వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత కిషోర్ అందజేశారు. ఆమె మాట్లాడుతూ విక్రాంత్ పబ్లిషర్ జి.వి. నారాయణరావు పేరిట ఆయన కుమారులు శ్రీనివాస చక్రవర్తి, ప్రసాద్ 250 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు.

నెంబర్లపై నిర్లక్ష్యం!

- విద్యుత్ స్తంభాలపై ప్రకటనలు
- ఫిర్యాదు చేయాలంటే అవస్థలే

పాయకాపురం : శివారులో విద్యుత్ స్తంభాలపై నెంబర్ల విషయంలో విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం చూపుతోంది. రోడ్డుపై ఉన్న ప్రతి విద్యుత్ స్తంభానికి విధిగా పోల్ నెంబర్లు ఉండాల్సి ఉన్నా పాయకాపురంలో ఎక్కడా కనిపించడంలేదు. అవసరమైతే విద్యుత్ శాఖకు ఫిర్యాదు చేయాలంటే నెంబర్ల వివరాలు తెలియక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

పోల్ నెంబర్లే కీలకం

ప్రతి ఫిర్యాదులో పోల్ నెంబర్‌ను అధికారులకు చెప్పాల్సి ఉంటుంది. ఆఖరికి వీధిలైటు వెలగడంలేదని తెలియజేయాలన్నా పోల్ నెంబరు చెప్పకపోతే ఫిర్యాదును తీసుకోరు. అంతటి ప్రాధాన్యమున్న నెంబర్ల నిర్వహణ విషయంలో ఆ శాఖ నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అయితే ఎలా అని పలువురు ప్రస్తున్నారు.

ప్రైవేటు సంస్థల ప్రకటనలు

విద్యుత్ స్తంభాలపై ప్రైవేటు సంస్థలు రాస్తున్న ప్రకటనలు పోల్ నెంబర్లను కనిపించకుండా చేస్తున్నాయి. సెప్టిక్ ట్యాంకులు, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన ప్రకటనలను రంగులు వేసి రాస్తున్నారు. అసలే అంతంతమాత్రంగా ఉంటున్న పోల్ నెంబర్లు ప్రకటనల దెబ్బకు పూర్తిగా కనిపించడంలేదు.



ఎల్‌బీఎస్ నగర్‌లో స్తంభాలపై చెరిగిపోయిన నెంబర్లు

పటేల్‌నగర్, ఎల్‌బీఎస్‌నగర్‌లో సమస్య ఎక్కువ

పటేల్‌నగర్, ఎల్‌బీఎస్‌నగర్‌లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. ఇటీవల కొందరు అనధికారికంగా ప్రకటనలు రాసి పోల్ నెంబర్లు కనిపించకుండా చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు.



స్తంభాలపై రంగులు వేయడంతో కనిపించని నెంబర్లు



పాయకాపురంలో విద్యుత్ స్తంభాలపై ప్రకటనలు

ఎలాంటి అనుమతులూ లేవు

విద్యుత్ స్తంభాలపై ప్రకటనలు రాయడానికి ఎలాంటి అనుమతులు లేవు. ఎవరైనా అలా చేస్తే చర్యలు తీసుకుంటాం. విద్యుత్ స్తంభాలపై పోల్ నెంబర్లు కనిపించని చోట తిరిగి రాయడానికి చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తాం. ఫిర్యాదులు ఉంటే పరిశీలిస్తాం.

- కృష్ణారెడ్డి, ఏఈ, విద్యుత్‌శాఖ, పాయకాపురం

వరాహాల సంచారం



పాయకాపురం : రాజీవ్‌నగర్ కరకట్ట ప్రాంతంలో పందుల సంచారం ఎక్కువగా ఉంటోంది. జనావాసాల మధ్య పందుల పెంపకంపై ఆంక్షలు ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

-కె.వేణుగోపాలకృష్ణ, స్థానికుడు

జవాబు : సిబ్బందిని పంపించి పందుల సంచారాన్ని అరికడతాం. ఇళ్ల మధ్య పందులు పెంచే వారిపై చర్యలు తీసుకుంటాం.

- విజయరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, 58వ డివిజన్

క్లిక్.. పోస్ట్ (Click.. Post)

సామాజిక సమస్యల పరిష్కారానికి ముందుకు రండి. మీప్రాంతంలో ఉన్న సమస్యలపై ఫొటో తీసి ఆంధ్రజ్యోతి వాట్సప్‌కు వివరాలను పంపండి. మీకు, అధికారులకు వారధిగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. సెంట్రల్ నియోజకవర్గంలో మీ సమస్యలను ఈ కింది వాట్సప్ నెంబర్లకు పంపండి.

అజిత్‌సింగ్‌నగర్ (52,53,54,55,56 డివిజన్లు)	9494126786
పాయకాపురం (55,57,58,59)	9966881178
గవర్నర్‌పేట (20, 21)	7396124801
గాంధీనగర్ (42, 51)	9440915485
సత్యనారాయణపురం (43,44,46,47)	8885972333
మధురానగర్ (45)	9866004979
గుణదల (1, 5)	9440671864

పేదలకు అండగా టీడీపీ

అజిత్‌సింగ్‌నగర్, జనవరి 2 : పేదలకు అండగా టీడీపీ ఉందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఇటీవల రామకృష్ణాపురంలో జరిగిన ఇంటింటికీ టీడీపీ పాదయాత్రలో ఓ చిరువ్యాపారి తోపుడుబండి ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన బొండా ఉమా సొంత నిధులతో తయారు చేయించిన బండిని మంగళవారం డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావుతో కలసి ఆ వ్యాపారికి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు గరిమెళ్ల చిన్నాచౌదరి, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గొట్టుముక్కల శేషంరాజు, కె.ఎల్.రాజు, మహిళా అధ్యక్షురాలు గరిమెళ్ల రాధిక, స్థానిక నేతలు పాల్గొన్నారు.

పేదోడి ఇంట్లో పండుగ వాతావరణం

గుణదల : ప్రతి పేదోడి ఇంట్లో పండుగ వాతావరణం తీసుకురావాలన్నదే చంద్రబాబు లక్ష్యమని ఐదో డివిజన్ కార్పొరేటర్ కంచర్ల నాగశేషారాణి తెలిపారు. ఐదో డివిజన్లోని ప్రకాశరావు వీధిలో మంగళవారం సంక్రాంతి కానుక పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి సంక్రాంతి, క్రిస్మస కానుక, రంజాన్‌తోఫా పేరుతో సరుకులను అందజేయడం పేదలకు వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో టీడీపీ డివిజన్ ఇన్‌చార్జి వల్లభనేని సతీష్, కార్యదర్శి తోట పాండు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశరావు వీధిలో సంక్రాంతి కానుక అందజేస్తున్న ఐదో డివిజన్ కార్పొరేటర్ కంచర్ల నాగశేషారాణి

నేడు జన్మభూమి జరిగే ప్రాంతాలు

మధురానగర్/విజయవాడ : స్థానిక 45వ డివిజన్ మధురానగర్‌లో బుధవారం జన్మభూమి నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్ తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మంచినీటి రిజర్వాయర్ ప్రాంగణం వద్ద ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే 46వ డివిజన్‌లోని జీఎస్ఆర్ మున్సిపల్ స్కూల్లో ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు 1వ డివిజన్‌లోని సంగం రోడ్డులో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు జరుగుతుంది.

ప్రజలందరూ బాగుండాలి..


44వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొండా ఉమా


జన్మభూమి సభకు హాజరైన డివిజన్ వాసులు

- **అదే సీఎం చంద్రబాబు లక్ష్యం**
- **జన్మభూమి సభలో ఎమ్మెల్యే ఉమా**

గాంధీనగర్/సత్యనారాయణపురం, జనవరి 2 : ప్రజలందరూ బాగుండాలి.. రాష్ట్రాభివృద్ధి చేయాలి.. ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే బొండా ఉమా తెలిపారు. 42వ డివిజన్ పరిధిలో మంగళవారం గాంధీనగర్‌లోని కందుకూరి కల్యాణ మండపంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఉమా మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల, రుణాలు, రాయితీలను ఇస్తూ ప్రజల గుండెల్లో టీడీపీ ప్రభుత్వం శాశ్వత స్థానం సంపాదించుకుందన్నారు. అర్హులు ఇళ్ల, రేషన్ కార్డులు, పించన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో దరఖాస్తులు ఇచ్చిన 91 మందికి రేషన్ కార్డులు, 97 మందికి వితంతు, వికలాంగ పెన్షన్లను అందజేశారు. 105 డ్వాక్రా గ్రూపులకు రూ. లక్ష చొప్పున రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు.కార్పొరేటర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ రమణారావు, నోడల్ అధికారి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.


జన్మభూమి సభకు వస్తున్న దివ్యాంగుడు

అందరి బాగోగులు చూస్తాం

అందరి బాగోగులు చూసేది టీడీపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 44వ డివిజన్ శ్రీనగర్ కాలనీ రిజర్వాయర్ వద్ద మంగళవారం జన్మభూమి కార్యక్రమం మొదలైంది. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకేంద్రాలు పేదల పాలిట వరమన్నారు. నగరంలోని ప్రభుత్వాస్పత్రిని రెండు సార్లు సందర్శించిన ముఖ్యమంత్రి హాస్పటల్ అభివృద్ధికి రూ.30 కోట్లు కేటాయించారని చెప్పారు. అర్హులకు ఇళ్ల ఇస్తామని స్పష్టం చేశారు. డివిజన్‌లో గతంలో 273 పించన్లు ఉండగా ఇప్పుడు 520 మందికి ఇస్తున్నామని చెప్పారు. 98 డ్వాక్రా గ్రూపులకు రూ. 58,68,000 రుణమాఫీ చేశామని తెలిపారు. డివిజన్‌లో అభివృద్ధి పనుల కోసం 5కోట్ల నిధులు వెచ్చించామని, సీఎం రిలీఫ్‌ఫండ్ కింద కోటి రూపాయలు అందించామన్నారు. 44 డివిజన్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కార్పొరేటర్ కాకు మల్లికార్జునయాదవ్ వివరించారు. ఎమ్మెల్యే సహకారంతో మోడల్ డివిజన్‌గా మార్చామని తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో తెల్లకార్డుల కోసం 83 మంది, పించన్లకు 17మంది, ఇళ్ల కోసం 136 మంది అర్జీలు పెట్టుకున్నారన్నారు. తొలుత సామూహిక సీమంతాల వేడుక సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సునీత చేతుల మీదుగా గర్భిణులకు పసుపు, కుంకుమ, చీర అందించారు. ఎమ్మెల్యే కొత్త రేషన్ కార్డులను అందించారు. కార్యక్రమంలో వీఎంసీ స్పెషలాఫీసర్ నరసింహమూర్తి, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.


చిన్నారిని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే ఉమా

సంక్షిప్తం

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పాయకాపురం, జనవరి 2 : పాయకాపురం ప్రజాశక్తినగర్‌కు చెందిన దారపు అరుణ అనారోగ్యంతో బాధపడుతుండడంతో వైద్య ఖర్చుల నిమిత్తం సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మంగళవారం ఆయన నివాసంలో రూ.55,870 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వీఎంసీ కో-ఆప్షన్ సభ్యురాలు కొక్కిలిగడ్డ దేవమణి, 59వ డివిజన్ ఇన్‌చార్జి పరచూరి ప్రసాద్, అధ్యక్షుడు వింజమూరి సతీష్ పాల్గొన్నారు.



పరుగుల మీనాక్షికి అభినందనలు

ఇటీవల జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల జిల్లా స్థాయి పోటీల్లో సెంట్రల్ జోన్‌లో 600 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానాన్ని, లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, 400 మీటర్ల పరుగుపందెంలోను ప్రథమ స్థానం పొందిన అజిత్‌సింగ్‌నగర్ వివేకానంద సెంటినరీ స్కూల్ విద్యార్థిని ఎం.మీనాక్షిని మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. ఆమెను, కోచ్ ఎం. శ్రీనివాస్‌ను సత్కరించారు.

-అజిత్‌సింగ్‌నగర్

పరిసరాల పరిశుభ్రతకు సహకరించండి

పాయకాపురం : చెత్త సేకరణ కోసం వచ్చే పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను విడివిడిగా ఇచ్చి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని ఏఎంహెచ్‌ఓ-2 మధుసూదన ప్రసాద్ మహిళలను కోరారు. చెత్తడంపింగ్ సమస్య పరిష్కారానికి స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో మంగళవారం 57, 58 డివిజన్లలో వీఎంసీ అవగాహన సదస్సులు నిర్వహించింది. ఆ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హాళ్లలో జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళలతో సమావేశం నిర్వహించారు. అధికారులు వారికి తగు సూచనలు చేశారు. ఏఎంహెచ్‌ఓ మాట్లాడుతూ నగర సుందరీకరణ ప్రజల చేతుల్లోనే ఉందని, నగరాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దాలని అన్నారు.

కాలువల్లో, ఖాళీ స్థలాల్లో చెత్తా, చెదారం వేయవద్దని, నగరపాలకసంస్థ ఇంటింటికీ ఇచ్చిన చెత్తబుట్టల్లోనే తడి, పొడి చెత్తను వేర్వేగా వేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వి.నాగభూషణం, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు చెక్


రాఘవేంద్ర థియేటర్ వద్ద గుబురు చెట్ల తొలగింపు పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు

అజిత్‌సింగ్‌నగర్ : కాల్వగట్లపై అసాంఘిక శక్తులు తిష్ఠ వేస్తుండటంతో ఆ ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించారు. ఇటీవల రాఘవేంద్ర థియేటర్ సమీపంలోని ఏలూరు కాలువ ఒడ్డున బహిర్భూమికి వెళ్లిన నూడిల్స్ వ్యాపారిని అసాంఘిక శక్తులు డబ్బుల కోసం బెదిరించి, మద్యం మత్తులో తీవ్రంగా కొట్టడంతో అతను మరణించిన విషయం విదితదే. నిందితులను గంటల వ్యవధిలోనే పట్టుకుని

- **కాల్వ గట్లపై గుబురు చెట్ల తొలగింపు**

అరెస్ట్ చేసిన సింగ్‌నగర్ పోలీసులు కాల్వగట్టు పరిసరాలు నిర్మానుష్యంగా ఉండటంతో అసాంఘికశక్తులు చేరుతున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో గుబురుచెట్లు ఉండటంతో వాటిని తొలగించడానికి శ్రీకారం చుట్టారు. ఇన్‌చార్జి సీఐ ఎం.సత్యనారాయణ ఆదేశాల మేరకు అజిత్‌సింగ్‌నగర్ ఎస్సై ఫణీంద్ర, అటవీశాఖ, కార్పొరేషన్ అధికారులను సంప్రదించారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణలో గుబురుచెట్ల తొలగింపు మొదలుపెట్టారు. తర్వాత ఆ ప్రాంతంలో దీపాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

తరలించలేదు.. తగలబడుతోంది..

అజిత్‌సింగ్‌నగర్, జనవరి 2 : శివారులో చెత్త తరలింపు ప్రక్రియ మొదలవుతుంది.. ఇక్క చెత్త సమస్య ఉండదని మంత్రి లోకేష్ సింగ్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రకటించి 20 రోజులు దాటింది. అయినా ఇంతవరకు పనులు మొదలుకాలేదు సరి కదా.. పొగ సమస్య శివారువాసులను వెంటాడుతోంది. సింగ్‌నగర్‌లోని జీప్లస్‌త్రీ ఇళ్ల సమీపంలో పేరుకున్న చెత్త నిల్వల్లో నుంచి గ్యాస్ ఉత్పన్నమై తగలబడుతుండటంతో పొగ వస్తోంది. సింగ్‌నగర్ యార్డురోడ్డుతో పాటు వాంబేకాలనీ జీ బ్లాకు, కొత్తగా కేటాయించిన జీప్లస్‌త్రీ ఇళ్ల వద్ద పొగ సమస్య జటిలంగా మారింది. పొగ కారణంగా స్థానిక పిల్లల్లో నూటికి 50 శాతం మంది శ్వాసకోశ, చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రం డాక్టర్లు, ప్రయివేట్ ఆస్పత్రుల వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం నుంచి శివారును పొగ కమ్మేస్తున్నా కార్పొరేషన్ కాలయాపన చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త తరలింపునకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.


జీప్లస్‌త్రీ ఇళ్లల పరిసరాల్లో పొగ

బహిరంగ మలమూత్ర విసర్జన నివారణకు చర్యలు

అజిత్‌సింగ్‌నగర్ : శివారులో ప్రధాన రోడ్ల వెంట బహిరంగ మలమూత్ర విసర్జన నివారించడానికి కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం నూతన కార్యక్రమం శ్రీకారం చుట్టింది. వాంబేకాలనీ డిస్నీల్యాండ్ రోడ్డు మొదటికొస్తే బహిరంగ మలమూత్ర విసర్జనతో కంపుకొడుతోంది. రోడ్డు వెంట పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు స్థానికులకు అవగాహన కల్పించడానికి ఫ్లెక్సిని ఏర్పాటు చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పర్యవేక్షణలో మంగళవారం పారిశుధ్య సిబ్బంది రంగవల్లులు వేశారు. బహిరంగ మల మూత్ర విసర్జన నివారణకు ఇద్దరు సిబ్బందిని ఏర్పాటు చేశారు.



వెండి నక్షత్ర హారతి బహూకరణ

యనమలకుదురు (పెనమ లూరు రూరల్), జనవరి 2: యనమలకుదురు రామలింగేశ్వర స్వామికి కృష్ణలంకకు చెందిన దాత కె.వెంకటేశ్వ రరావు దంపతులు రూ.22 వేల విలు వైన 540 గ్రాముల వెండి నక్షత్ర హార తిని బహూకరించారు. మంగళవారం స్వామి వారిని దర్శించుకున్న దంపతు లు ఆలయ ప్రధాన అర్చకుడు జి. ఆర్.వి.సాగర్‌కు అందజేశారు.

సంక్షిప్తం

సాయిబాబాకు విశేష పూజలు



క్యాలెండర్లను పంపిణీ చేస్తున్న సుధాస్వామి

కృష్ణలంక : స్థానిక హరినాథపురంలోని ఓం షిర్డి నాగసాయిబాబా మందిరంలో స్వామివారికి పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు మంగళవారం మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి అధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా ఈ పూజలు జరిగాయి. ప్రతి నెల పౌర్ణమి రోజున విధిగా నాగసాయిబాబాకు, నాగమానసాదేవికి మందిరంలో విశేష పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి సాయిబాబా భక్తబృందం వారిచే సాయినామ సంకీర్తనను నిర్వహించారు. సుధాస్వామి అధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం భక్తులకు సుధాస్వామి, చిరంజీవి తదితరులు నాగసాయిబాబా, నాగమానసాదేవి క్యాలెండర్లను పంపిణీ చేశారు.

ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీయండి : శివాజీ

పటమట, జనవరి 2 : జన్మభూమి పేరుతో వేల కోట్ల రూపాయలు దుబారా చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ పీసీసీ ముఖ్య ప్రతినిధి కొలనుకొండ శివాజి అన్నారు. మంగళవారం ఆంధ్రరత్న భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి తెలుగుదేశం జాతరలా ఉందన్నారు. విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, వివిధ సామాజిక వర్గ కార్పొరేషన్ల ద్వారా విద్యార్థులకు అందాల్సిన ఆర్థిక సహాయం ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై జన్మభూమి లో నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పోరు సాగిస్తోందన్నారు.

కానూరులో విద్యుత్ కోత నేడు

కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 2: కానూరు పరిధిలోని బందరు రోడ్డులో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కొడాలి మేఘనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. బందరు రోడ్డు విస్తరణ పనులు జరగటంతో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు ...

- మల్లెల తిరుపతమ్మ కూరగాయల మార్కెట్ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం
- ఆరో తేదీన టెండర్ల ప్రక్రియ ప్రారంభం

రాణిగారితోట, జనవరి 2 : మల్లెల తిరుపతమ్మ కూరగాయల మార్కెట్ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. రాజకీయ నాయకుల కృషి ఫలితంగా జనవరి ఆరో తేదీన టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. 16వ డివిజన్‌లోని రాణిగారితోటలో నిరుపయోగంగా ఉన్న మార్కెట్ స్థలంలో ప్రజావసరాలకు కల్యాణ మండపం నిర్మించాలని 2012లో కాంగ్రెస్ హయాం లో ఈ ప్రతిపాదనను స్థానిక తెలుగు దేశం నాయకులతో పాటు ప్రజలు తమ అభ్యర్థనను రచ్చబండతో పాటు, పార్లమెంట్ సభ్యులు లగడపాటి నిర్వ హించిన సద్భావన యాత్రలో వినితి పత్రాలు అందజేశారు. 2014 ఎన్నికలల్లో తెలుగుదేశం డివిజన్ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చారు.

ఎమ్మెల్యే చొరవతో

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చొరవతో కోటి తొమ్మిది లక్షలు మంజూరయ్యాయి. ఈ నెల ఆరో తేదీ టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇది పూర్తయితే నిర్మాణానికి, మార్గం సుగమం అవడంతో స్థానికుల కల త్వరలోనే నెరవేరనుంది.

జి+1తో పాటు షాపింగ్ కాంప్లెక్స్

మల్లెల తిరుపతమ్మ కూరగాయల మార్కెట్ స్థలంలో జి+1తో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తారు. గ్రౌండ్ ఫ్లోర్ షాపులు, పార్కింగ్‌తో, మొదటి అంతస్తు కమ్యు నిటీ హాలుగా రూపాంతరం చెందనుంది.

ప్రజల ఆకాంక్ష నెరవేరింది

కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రజల ఆకాంక్ష. ఇది పూర్తయితే స్థానికులు ఇక్కడ శుభ కార్యక్రమాలు చేసుకోవ డానికి అవకాశం ఉంటుంది. ఇందుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు.

- మద్దా శివశంకర్ కార్పొరేటర్



ఈ స్థలంలోనే కమ్యూనిటీ హాలు నిర్మించేది

తాము ప్రతిపాదించిందే

మార్కెట్ స్థానంలో కమ్యునిటీ హాలు ప్రతిపాదన ఐదేళ్ల క్రితం తాము ప్రతిపాదించిందే. అప్పటి కాంగ్రెస్ నాయకులు పట్టించుకోలేదు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్యమంత్రితో చర్చించి నిధులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు.

-వేముల దుర్గారావు, డివిజన్ టీడీపీ నాయకుడు

రోడ్డుపై చెత్త.. వాహనదారులకు తంటా

గుణదల, జనవరి 2 : చెత్త కుండీ లేకపోవడంతో చెత్తను రోడ్డుమీదనే వేస్తుండటంతో వాహన రాకపోకలకు తీవ్ర ఆటంకంగా ఉంది. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి మద్దిరావమ్మతల్లి గుడికి వెళ్లే మార్గంలో పంచాయతీరోడ్ కార్నర్‌లో చెత్తకుండీ లేదు. స్థానికులంతా చెత్త తీసుకొచ్చి రోడ్డుమీదే వేస్తున్నారు మలుపు వద్ద చెత్త కుప్ప ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య విభాగం అధికారులు దృష్టిపెట్టి రోడ్డు మలుపు వద్ద చెత్త వేయకుండా చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్డు మలుపులో కాకుండా అనువుగా ఉన్న ప్రదేశంలో చెత్త కుండీ ఏర్పాటు చేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై అడ్డదిడ్డంగా పడేసిన చెత్త

విశ్వేశ్వరుడికి ప్రత్యేక పూజలు

గుణదల , జనవరి 2 శివ ముక్కోటిని పురస్కరించుకుని గుణదలలోని విశ్వేశ్వర విశాలాక్షి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ ముక్కోటిని పురస్కరించుకుని గుణదల శివాలయంకు భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. ఉదయం శివలింగానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం శివ ముక్కోటిని పురస్కరించుకుని ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. అలయ ప్రధాన అర్చకులు పావులూరి సదాశివశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



సబ్, సెంట్రల్ జోన్ల ఓవరాల్ చాంప్

కాటూరు జడ్పీ హైస్కూల్

కాటూరు (ఉయ్యూరు), జనవరి 2: ఇటీవల అవనిగడ్డలో జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల సబ్‌జోన్, సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో కాటూ రు జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు విజయం సాధిం చి ఓవరాల్ చాంపియన్ సాధించారు. వాకింగ్, ట్రిపుల్ జంప్‌లో ప్రథమ, లాంగ్‌జంప్‌లో ద్వితీయ, 200 మీటర్లలో వీరకుమారి తృతీయ స్థానం సాధించింది. మరోవిద్యార్థిని సుశ్రుతి 1500, మూడు వేల మీటర్ల పరుగులో ద్వితీయ, గాయత్రి 600 మీటర్లలో తృతీయ, రూపలత 400 మీటర్లలో ద్వితీయ, 4100 మీటర్ల రిలేలో వీరకుమారి, సుశ్రుతి, రూపలత, స్వా తి బృందం ప్రథమ, బేస్‌బాల్‌లో ద్వితీయ స్థానా ల్లో నిలిచారు. పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసి న కార్యక్రమంలో విద్యార్థినులతోపాటు వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయామోపాధ్యాయుడు రామమోహన్‌లాల్, గ్రంథాలయాధికారి వెంకటేశ్వరరావును హెచ్‌ఎం మురళీ కృష్ణమూర్తి అభినందించారు.

మొక్కల సంరక్షణ ఏది ?

రాణిగారితోట , జనవరి 2 : ముఖ్యమంత్రి పిలుపు మేరకు వేల రూపాయల ఖర్చుతో మొక్కలు కొనుగోలు చేసి అధికారులు రోడ్ల పక్కన నాటారు. తరువాత వాటి సంరక్షణ మాట మరచి పోవడంతో ఎండిపోయాయి. ఇందుకు ఉదాహరణ కృష్ణలంక గద్దె రామ్మోహన్ ఫీడర్ రోడ్డులో నాటిన మొక్కలు. భారీ వాహనాలతో పాటు చిన్న వాహనాలలో అత్యంత రద్దీగా ఉండే జాతీయ రహదారి, ఫీడర్ రోడ్డు పై నుంచి ప్రయాణించి వాహనాల వల్ల ఏర్పడిన కాలుష్యం వల్ల ఎండిపోతున్నాయి. వీటిని పరి రక్షించ వలసిన అధికారులు పట్టించుకోక పోవడంతో ఎండిపోతున్నాయి. అధికారులు వీటి సంరక్షణపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



గద్దె రామ్మోహన్ ఫీడర్ రోడ్డులో ఎండిపోయిన మొక్క

నేడు జన్మభూమి జరిగే ప్రాంతాలివే

పటమట, జనవరి 2 : 10వ డివిజన్‌లో పప్పుల సెంటర్, శ్రీనివాస కల్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు కార్యక్రమం జరుగుతుంది. అదేవిధంగా 24వ డివిజన్‌లో శివశంకరపురం, ఎస్.వి.ఆర్.ఎం.సి.హెచ్ స్కూలులో ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమంను చేపడుతారు. నోడల్ అధికారి ఎం. ఐజాక్ ప్రభాకర్ పర్యవేక్షణలో, టీమ్ లీడర్‌లు ఎస్. సుహాసిని, కె. కోటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన సభలను నిర్వహిస్తారు.

కొండ ప్రాంతాలను అభివృద్ధి చేసింది టీడీపీనే

- ఏడో డివిజన్ జన్మభూమిలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్
- వినతి పత్రాలు ఇవ్వడానికి సీపీఐ, సీపీఎం, కేవీపీఎస్
- వేదిక నుంచి బయటకు పంపిన పోలీసులు

మొగల్రాజపురం, జనవరి 2

కొండ ప్రాంతాలను రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశందేనని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఏడో డివిజన్ సీఎస్ఐ పాఠశాల ఆవరణలో మంగళవారం ఐదో విడత జన్మభూమి కార్పొరేటర్ దోమకొండ జ్యోతి అధ్యక్షతన జరిగింది. గద్దె మాట్లాడుతూ ఒకేసారి మహిళలతో పెద్ద కార్యక్రమం ఏర్పాటు చేసి పసుపు కుంకుమ ఇచ్చి ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. అరులకు ఇళ్లు కట్టించి ఇస్తామని తెలిపారు. కమిషనర్ జె. నివాస్ మాట్లాడుతూ నగరంలో కొత్తగా 28 వేల142 ఇళ్లను నిర్మించనున్నామని తెలిపారు పేదలు కట్టుకునే ఇళ్లకు రూ.మూడు లక్షల వరకు రుణాలు ఇస్తామని తెలిపారు. రుణాలను డ్వాక్రా మహిళలు సకాలంలో చెల్లించి వీఎంసీ ని వీఎంసీని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపిన మహిళలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్ దోమకొండ జ్యోతి రత్నాకర్ మాట్లాడుతూ డివిజన్‌లో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. డివిజన్ వాసులకు మంజూరైన 154 రేషన్ కార్డులను, 103 పింఛన్‌లను గద్దె రామ్మోహన్, జె.నివాస్‌లు పంపిణీ చేశారు.

● కార్యక్రమం మధ్యలో రగడ

జన్మభూమి లో వినతి పత్రాలు ఇవ్వడానికి సీపీఐ కార్యవర్గ సభ్యులు అప్పరబోతు రాము, సీపీఎం నాయకులు మురహరి, కులవివక్ష పోరాట సమితి నాయకులు క్రాంతికుమార్ తదితరులు స్థానిక సమస్యలపై తామే ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తామని వారు కమిషనర్ జె. నివాస్‌తో వాగ్వివాదానికి దిగారు. మాచవ'రం సీఐ ఉమామహేశ్వరరావు వారిని వారించారు. డివిజన్‌లోని ఆరోగ్య కేంద్రంలో వైద్యుడ్ని నియమించాలని, యూజీడీని సక్రమంగా నిర్మించాలని, కమ్యూనిటీ హాళ్లను వ్యాపార దృక్పథంతో కాక డివిజన్ వాసులకు ఉపయోగకరంగా ఉండే ఉపాధి, విద్యా కేంద్రాలుగా మార్చిడి చేయాలని, ధ్వంసమైన కొండపైకి వెళ్లే మెట్లను పునర్నిర్మించాలని , అర్హులకు రిజిస్ట్రేషన్‌లో కూడిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తదితర అంశాలకు వారు వినతి పత్రాలు తీసుకువచ్చారు.


కమిషనర్ జె. నివాస్‌తో సీపీఐ సీపీఎం, కేవీపీఎస్ నాయకులు



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న గద్దె మేయరు కోనేరు శ్రీధర్

సంక్షేమ పథకాల్లో రాజకీయాలకు తావులేదు

పటమట, జనవరి 2: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఏ విధమైన రాజకీయాలకు తావు లేదని, అర్హులకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నదీ తెలుగుదేశం ప్రభుత్వమేనని గద్దె రామ్మోహన్ తెలిపారు. తొమ్మిదవ డివిజన్‌లోని స్కావెంజర్ కాలనీలో మంగళవారం ఐదో విడత జన్మభూమి జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.15లతో చంద్రన్న బీమాలో సభ్యత్వం తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.300 కోట్లతో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నామన్నారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల దగ్గరికి అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకుని, పరిష్కరించటమే జన్మభూమి ఉద్దేశ్యమన్నారు. గద్దె తన సొంత నిధులతో 10 మంది గర్భిణులకు చీరలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.1.80 లక్షల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. చెన్నుపాటి గాంధీ, నజీర్, దుర్గగుడి ఛైర్మన్ యలమంచిలి గౌరంగబాబు, ముమ్మనేని ప్రసాద్, కోనేరు రాజేష్, గల్లా సదాశివరావు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2022 నాటికి ఏపీ ప్రథమంలో ఉండాలి

కానూరు (పెనమలూరు రూరల్): 2022 నాటికి దేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు విజన్ అని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. కానూరులో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తో కలసి మంగళవారం ప్రారంభించారు. తొలుత గ్రామస్తులు, అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చిన మిషన్ అంత్యోదయ ద్వారా దేశవ్యాప్తం గా 83 పంచాయతీలు ఎంపిక చేశారని అన్నారు. అందులో రాష్ట్రంలోని 33 పంచా యతీలు ఉండగా మొదటి పది స్థానాల్లో కృష్ణా జిల్లాకు చెందిన ఆరు పంచాయతీలు ఉన్నాయన్నారు. అన్ని గ్రామాలను త్వరిత గతిన తీర్చిదిద్దగలిగితే వేగంగా అభివృద్ధి చెందుతూ చంద్రబాబు విజన్‌ను చేరుకోగల మన్నారు. జన్మభూమికి ప్రజల భాగస్వామం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వ పథ కాలు లబ్ధిదారులకు అందేలా చేయడమే జన్మభూమి ముఖ్య ఉద్దేశమన్నారు.

కానూరు గ్రామంలో 535 అర్జీలు వచ్చాయి. వాటిల్లో 19 తిరస్కరించారు. 509 ఆమోదించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ త్వర లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో ఏ గ్రామానికి మంజూరు చేయని విధంగా కానూరుకు రూ.110 కోట్లు మంజూ రు చేయించి పలు అభివృద్ధి పనులు జరుపు తున్నట్లు చెప్పారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఉయ్యూరు, జనవరి 2: పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములమవుదామని తెలుగు యువత మండల నాయకుడు దండమూడి చౌదరి అన్నారు. పెట్రోల్, డీజిల్‌తో నడిచే ద్విచక్ర, చిన్న వాహనాల వాడకం తగ్గించి సైకిల్ తొక్కాలని తెలియజేస్తూ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సైకిల్ యాత్రకు దండమూడి స్వాగతం పలికి యాత్రలో పాల్గొన్నారు.

పరుగుల మీనాక్షికి అభినందనలు

అజిత్‌సింగ్‌నగర్, జనవరి 2: ఇటీవల జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల జిల్లా స్థాయి పోటీల్లో సెంట్రల్ జోన్‌లో 600 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానాన్ని, లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, 400 మీటర్ల పరుగుపందెంలోను ప్రథమ స్థానం పొందిన అజిత్‌సింగ్‌నగర్ వివేకానంద సెంటినరీ స్కూల్ విద్యార్థిని ఎం.మీనాక్షిని మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. ఆమెను, కోచ్ ఎం. శ్రీనివాస్‌ను సత్కరించారు.

ఐలా పాలకవర్గం పదవీ కాలం పదేళ్లు

- ఏటిఏ అధ్యక్షుడి ఆరోపణలు నిరాధారం
- ఆటోనగర్‌లో స్వచ్ఛమైన చరిత్ర నాది
- ఐలా ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్

ఆటోనగర్, జనవరి 2: ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారటి (ఐలా) సర్వీస్ సొసైటి పాలకవర్గం ఎన్నికల కాలపరిమితి ఐదేళ్ళు అని 2017 ఏప్రిల్ 20వ తేదిన జరిగిన ఎన్నికలు ఐదు సంవత్సరాలకు జరిగాయని ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆటోనగర్‌లోని ఐలా కార్యాలయంలో ఆయన తన పాలకకమిటీ సభ్యులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఏపీఐఐసీ అధికారులు ఉత్తర్వులు జారిచేశారని తెలిపారు. . ఏటిఏ అధ్యక్షులు రాజసాల బాబ్జి తమపాలక వర్గంపై నిరాధారమైన ఆరోపణ చేస్తున్నారని ఆయన చేసిన పత్రికాప్రకటనను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఐలాలో రాజసాల బాబ్జికు ఓటు హక్కులేదని, అర్హత లేకుండా రిజిస్టర్ సంతకం చేసి సర్వసభ్య సమావేశంలో పాల్గొని, అల్లర్లు సృష్టించాడన్నారు.). వైస్ ఛైర్మన్ పంచుమర్తి ప్రసాదరావు మాట్లాడుతు తమపాలకవర్గం ఆటోనగర్ అభివృద్ధికి, సేవలకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. పొదుపు చర్యలు చేపట్టిన ఐలా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు .కార్యదర్శి అన్నే శివనాగేశ్వరరావు మాట్లాడుతు ఐలాలో నిధులు కొరత వున్న సొంతసొమ్ముతోనే ఆటోనగర్‌లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పీఆర్ఓ దొనే శ్రీనివాసరావు మాట్లాడుతు ఐలా పాలకవర్గంలో అన్ని సామాజిక వర్గ అవకాశం కల్పించిన మనత సుంకరదేనని, ఎటిఎలో అందుకు విరుద్ధంగా పదవులు ఇచ్చి ఒకే సామాజిక వర్గానికి పెద్దపీట వేశారని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరి మహబూబ్‌ఖాన్, సభ్యులు షేక్ బాజి షరిఫ్, బి.కోటేశ్వరరావు, షౌకత్ అన్వర్, వి.దివాకరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

దివ్యాంగులకు శుభవార్త

ఉచితంగా కాళ్లు, చేతుల అమరిక రేపు

పటమట, జనవరి 2 : నిరుపేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు నూతన పరిజ్ఞానంతో తయారు చేసిన తేలికపాటి విదేశీ కృత్రిమ కాళ్లు, చేతులు ఉచితంగా అమరుస్తారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల నాలుగో తేదీ ఉదయం 9 గంటలకు గవర్నర్‌పేటలోని 'పుచ్చలపల్లి సుందరయ్య" ఆఫీసులో జరుగుతుంది. ఓఎన్‌జీసీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా వీర వసంత అంగ వికలాంగుల యువజన సంఘం అధ్యక్షుడు మల్లెల లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిబిరానికి వచ్చేవారు తమ రేషన్, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

పేదల సంక్షేమమే బాబు లక్ష్యం


సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దేవినేని అపర్ణ

భారతీనగర్ జనవరి 2 : పండుగ పూట పేద ప్రజలు సంతోషంగా ఉండాలని చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్నట్లు రెండో డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ అన్నారు. శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుక రేషన్ డిపోలో ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ పండుగ రోజుల్లో పేద ప్రజలు సంతోషంగా ఉండాలని చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్నామన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే డివిజన్ జరిగే 5వ విడత జన్మభూమి కార్యక్రమం తెలియజేయాల్సిందిగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డిపో అధికారి, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూలు వార్షికోత్సవం

మొగల్రాజపురం, జనవరి 2 : మొగల్రాజపురం వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూలు వార్షికోత్సవం బుధవారం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ప్రభాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకకు ఇంటిలిజెన్స్ డీజీ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా, సిద్ధార్థ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వర్లు, పాలడుగు లక్ష్మణరావు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

గన్నవరం నియోజకవర్గం

ఉషారామలో భారీ జాతీయ పతాకం ఆవిష్కరణ 5న

ఉంగుటూరు, జనవరి 2: ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో అయిదో తేదీన భారీ జాతీయ పతాకాన్ని జేఎన్‌టీయూ కాకినాడ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వీఎస్సెస్ కుమార్ ఆవిష్కరించనున్నట్లు ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాల ఆవరణలో 100 అడుగుల ఎత్తు నిర్మించిన స్తంభంపై 30 అడుగుల పొడవు ఉన్న జాతీయ పతాకాన్ని జెఎన్‌టీయూ కాకినాడ వైస్ చాన్సలర్ కుమార్ ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం కళాశాల జాతీయ స్థాయిలో నిర్వహించే వార్షిక యువజనోత్సవం యువర్‌ఫెస్ట్ 2018ను ప్రారంభిస్తారన్నారు.

వార్తలు

హైస్కూల్ అభివృద్ధికి రూ.4 లక్షల విరాళం

హనుమాన్‌జంక్షన్, జనవరి 2: బాపులపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి వైద్యప్రముఖుడు డాక్టర్ కడియాల రామారావు రూ. నాలు లక్షల విరాళాన్ని మంగళవారం ప్రకటించారు. హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సుభాష్ చంద్రబోస్ డాక్టర్ కడియాలను అభివృద్ధికి సహకరించాలని కోరగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. హైస్కూల్లో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు రూ.4లక్షలు విరాళాన్ని ఖర్చుచేయాలని కోరారు. కడియాలను జిల్లా లయన్స్ నాయకుడు పుట్టగుంట సతీష్‌కుమార్, సుంకర సుభాష్ చంద్రబోస్, వీరమాచినేని సత్యప్రసాద్ అభినందించారు.

అభయాంజనేయుడి ఆలయంలో చిగురుపాటి పూజలు

హనుమాన్‌జంక్షన్, జనవరి 2: హనుమాన్‌జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ చిగురుపాటి వరప్రసాద్ మంగళవారం సందర్శించారు. విజయవాడ నుండి హనుమాన్ జంక్షన్ చేరుకున్న చిగురుపాటి హనుమాన్ దేవాలయానికి వెళ్లి స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పావులూరి రామారావు, మాజీ చైర్మన్ నందిగం స్వామి తదితరులు ఆయనకు సాదరస్వాగతం పలికారు.

చికిత్సపొందుతూ వృద్ధురాలి మృతి

హనుమాన్‌జంక్షన్, జనవరి 2: బాపులపాడు మండలం దంటగుంట్ల గ్రామానికి చెందిన పిళ్లా వెంకటనర్సమ్మ (69) విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. గత నెల 31వ తేదీరాత్రి ఇంట్లో దీపారాధన చేస్తుండగా చీరకు నిప్పంటుకోవడంతో శరీరం బాగా కాలిపో యింది. కుటుంబ సభ్యులు విజయవాడ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్సపొందుతూ మృతి చెందింది. హనుమాన్‌జంక్షన్ ఎస్సై వి.సతీష్ కేసు నమోదు చేశారు.


నూతన కార్యవర్గ సభ్యులు

ఆర్యవైశ్య మహిళా మండలి నూతన కార్యవర్గం

హనుమాన్‌జంక్షన్, జనవరి 2: బాపులపాడు మండల ఆర్యవైశ్య మహిళా మండలి నూతన కార్యవర్గం మంగళవారం హనుమాన్‌జంక్షన్‌లో ఏర్పాటైంది. అధ్యక్షురాలిగా చింతా లక్ష్మి, కార్యదర్శిగా చలువాది రాజ్యలక్ష్మి, కోశాధికారిగా మిటపల్లి పద్మలలిత ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తగుండు రమేష్, నూతన కార్యవర్గసభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పరిసా రంగారావు, పైడి సుధాకర్, తవ్వా కుటుంబరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ


మాట్లాడుతున్న తహసీల్దార్ ఎం.మాధురి


నున్న సభలో సర్పంచ్ విజయ్‌కుమార్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కోటా సురేష్‌బాబు

సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి

ఇందుపల్లి, ఆముదాలపల్లి, నాగవరప్పాడు, వేమండ గ్రామాల సభల్లో జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

ఇందుపల్లి(ఉంగుటూరు) డిసెంబరు 2: ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొనేందుకే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని, గ్రామ సభలను సద్వినియోగించుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. మండలంలో ఇందుపల్లి, ఆముదాలపల్లి, నాగవరప్పాడు, వేమండా గ్రామాలలో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఇందుపల్లి, నాగవరప్పాడు గ్రామల్లో జన్మభూమి గ్రామసభల్లో జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ పాల్గొని ప్రసంగించారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న అర్జీలకు అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, అవి దశల వారీగా అందజేస్తున్నారన్నారు. గ్రామంలో సభలు నిర్వహించకుండా చెరువుల వేలం పాట, జెడ్పీ హైస్కూల్ భవనం కలప వేలం నిర్వహించారని గ్రామస్తులు ఆరోపించారు. అనంతరం ప్రభుత్వ అందించే పసుపు, కుంకుమతో పాటు తన సొంత నిధులనుంచి చీరలను అదజేసీ గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుదె ఇందిర, ప్రత్యేక అధికారి యుగందర్, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసరావు, వైస్‌ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆముదాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు పాల్గొన్నారు.

హామీలు అమలు ఘనత చంద్రబాబుదే: ఎమ్మెల్యే వంశీ

హనుమాన్ జంక్షన్ రూరల్, జనవరి 2: ఎన్నికల ముందు చేసిన వాగ్ధానాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందని గన్నవరం ఎమ్మెల్యే వంశీమోహన్ అన్నారు. మంగళవారం బాపులపాడు మండలం మల్లవల్లి, మడిచర్ల, కొత్తపల్లి గ్రామాల్లో సభలు జరిగాయి. మల్లవల్లి, రేమల్లె గ్రామ సభల్లో వంశీమోహన్ పాల్గొన్నారు. సభల్లో మాట్లాడుతు కాంగ్రెస్ పుణ్యమా అని రాష్ట్ర విభజన నేపధ్యంలో . 16 వేల కోట్లు అప్పులతో అప్పగించిన రాష్ట్రాన్ని అబివృద్ధి దిశగా చంద్రబాబు ముందుకు తీసుకువెలుతున్నారన్నారు. గ్రామ సభలో ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జలవనరుల శాఖ రాష్ట్ర ఎపెక్సు కమిటీ సభ్యులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుటూ, ఆరో తేదీ నుంచి రెండో విడత సాగర్‌జలాలు విడుదల చేయడం జరుగుతుందన్నారు. సభల్లో ఎంపీపీ తుమ్మల కోమలి, సర్పంచ్‌లు చాకిరి కొండలరావు.


మల్లవల్లి జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీ

తొమ్మండ్రు శేఖర్‌బాబు, స్పెషల్ అఫీసర్ పి.సత్యనారాయణ, ఎంపీడీవో ఆర్.కేశవరెడ్డి, తహసీల్దార్ కె.గోపాల కృష్ణా, డిప్యూటి తహసీల్దార్ మోహనరావు, మల్లవల్లి గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యనమదల వెంకయ్యారావు పాల్గొన్నారు.

వంశీ దృష్టికి పలు సమస్యలు

మల్లవల్లికి లైన్‌మాన్ లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు వంశీమోహన్ దృష్టికి తెచ్చారు. హైస్కూల్ నిర్మాణానికి ఆర్‌ఎస్‌నెం11లో గ్రామానికి కేటాయించిన 100 ఎకరాల్లో స్కూల్ భవనానికి కేటాయించాలని కోరారు. గతంలో మల్లవల్లి నుంచి వయా రంగన్నగూడెం, వీరవల్లి మీదుగా విజయవాడకు ఆర్టీసీ బస్సు నడిచేదని దానిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. వంశీ మోహన్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వివరించి పరిష్కరించాలని సూచించారు.

దావాజిగూడెం పంచాయతీ కార్యాలయంలో...

దావాజీగూడెం(గన్నవరం), జనవరి 2: దావాజీగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఐదో విడత జన్మభూమి-మా ఊరు సభ సర్పంచ్ తిరివీధి మరియమ్మ అధ్యక్షతన జరిగింది. ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం దాసరి నవభారతి సంక్షేమం-సంతృప్తి సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. ఈవోపీఆర్డీ వీఎస్ జాన్సన్ ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీపీ పట్రా కవిత మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య, మండల ప్రత్యేకాధికారి సుధాకర్, ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, తహసీల్దారు ఎం.మాధురీ, ఈవోపీఆర్డీ వీఎస్ జాన్సన్, ఎంఈవో మార్గరెట్, ఏవో తేజశ్వి, ఎఎస్ డబ్ల్యువో భారతి, అధికారులు పాల్గొన్నారు.

పురుషోత్తపట్నంలో: పురుషోత్తపట్నంలో జరిగిన సభకు సర్పంచ్ కొడాలి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను వివరించారు. గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.సుజని, కార్యదర్శి విజయకుమారి, కొమ్మినేని పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ రూరల్‌లో గ్రామ సభలు

విజయవాడ రూరల్, జనవరి 2 : రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సభలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు. సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన గ్రామ సభలలో ప్రజా ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు. నున్నలో సర్పంచ్ కర్రె విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఉప సర్పంచ్ బొంతు శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కోటా సురేష్‌బాబు, పాతపాడులో సర్పంచ్ హరినాయక్ అధ్యక్షతన, పీ నైనవరంలో సర్పంచ్ మాతంగి ఆంజనేయులు, అంబాపురం టీ విజయ్‌కుమార్, కె తాడేపల్లిలో ఇస్లావతు జ్యోతి అధ్యక్షతన, జక్కంపూడిలో కొమ్ము రవి అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి.

గర్భిణీలకు సామూహిక సీమంతం

హనుమాన్‌జంక్షన్ రూరల్, జనవరి 2: బాపులపాడు మండలంలో మంగళ వారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో సామూహిక సీమంతాలు ఐసీడీఎస్ సిబ్బంది నిర్వహించారు. మల్లవల్లి లో 9 మంది గర్భిణీలకు, రేమలెలో 20 మందికి ఎంపీపీ తుమ్మల కోమలి ఐసీడీఎస్, జన్మభూమి అధికారులు నిర్వహించారు. మడిచర్లలో అయిదుగురికి, కొత్తపల్లిలో ఆరుగురికి సీమంతాలు జరిపారు. కార్యక్రమంలో ఉపాధి హామి పథకం అడిషనల్ కమిషనర్ సుబ్రమణ్యం, సర్పంచ్‌లు తొమ్మండ్రు శేఖర్ బాబు, చాకిరి కొండలరావు, బొకినాల కాంతకుమారి, మండల స్పెషలాఫీసర్ సత్యనారాయణ, ఐసీడీసీ మల్లవల్లి క్లస్టర్ సూపర్ వైజరు పాతిమా, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

4 సభల్లో 550 అర్జీలు

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 2: మండలంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి నాలుగు గ్రామ సభల్లో ప్రజల నుంచి 550 అర్జీలు వచ్చినట్టు బాపులపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ కేశవరెడ్డి తెలిపారు. అన్నిశాఖలకు సంబంధించినవిగా ఆయన పేర్కొన్నారు.

మల్లవల్లిలో ఇంటింటా తెలుగుదేశం

హనుమాన్‌జంక్షన్ రూరల్, జనవరి 2: బాపులపాడు మండలం మల్లవల్లిలో మంగళవారం ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని గన్నవరం ఎమ్మెల్యే వంశీమోహన్ నిర్వహించారు. ముందుగా గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో ఆయన పాల్గొని అనంతరం ఇంటింటి టీడీపీ కార్ర్యకమాన్ని నిర్వహించారు. గతనెల 29న ఈ కార్యక్రమం నిర్వహించగా గ్రామంలో మిగిలి పోయిన ప్రాంతాల్లో మంగళవారం రాత్రి వరకు ఇంటింటికి తిరిగి పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ఆయన వెంట మండల పార్టీ కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు యనమదల వెంకయ్యారావు, కార్యదర్శి వణుకూరి జోజి, టీడీపీ జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సీతారామయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కడగల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ నాయకులు ఆలూరి సురేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలతోనే వీకేఆర్ కళాశాలకు కీర్తి

గన్నవరం, జనవరి 2: ఉత్తమ ఫలితాలతో వీకేఆర్ కళాశాల కీర్తి ప్రతిష్టలను జిల్లా స్థాయిలో మరింత ఇనుమడింపజేయాలని ప్రముఖ తెలుగు రచయిత డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కళాశాలలో మంగళవారం ఐదో సెమిస్టర్ బికాం తృతీయ సంవత్సర విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించగా అభినందన సభ జరిగింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యబోధన అందించాలనే లక్ష్యంతో 49ఏళ్ల క్రితం స్థాపించి ఎంతో మందికి ఉన్నత జీవితాలను అందించిందన్నారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ కొడాలి రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రకాలుగా కళాశాల కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఫలితాలు సాధించిన వారికి ప్రత్యేక నగదు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు అధ్యాపకులు జ్యోతి భాస్కర్, రాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు

ఆర్థిక ఇబ్బందులకు అరుణా రమేష్‌చంద్ ట్రస్ట్ చేయూత

గన్నవరం జనవరి 2: అల్లాపురం గ్రామానికి చెందిన మన్నెం చలపతిరావు కుమార్తె కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. ఆర్థిక ఇబ్బందులను ఎమ్మెల్యే వంశీ దృష్టికి తీసుకువెళ్లారు. వల్లభనేని అరుణ-రమేష్‌చంద్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. అయిదు వేలు మండల పార్టీ అధ్యక్షులు పడమట సురేష్ మంగళవారం అందజేశారు. గ్రామపార్టీ అధ్యక్షులు డొక్కు సాంబశివ వెంకన్న బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ నల్లూరి వెంకటేశ్వరరావు, బీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వార్తలు


డెల్టా షుగర్స్ కార్మికుల దీక్ష శిబిరంలో సీపీఐ, సీపీఎం నేతలు

37 వరోజుకు చేరిన దీక్షలు

హనుమాన్‌జంక్షన్ రూరల్, జనవరి 2: పరిహారం సమస్యపై హనుమాన్‌జంక్షన్ డెల్టా షుగర్సు కార్మికులు చేపట్టిన రిలే నిరసన దీక్ష మంగళవారం నాటికి 37వ రోజుకుచేరింది. శిబిరాన్ని బాపులపాడు మండల సీపీఎం నాయకులు అబ్దుల్‌బారీ, గన్నవరం మండల సీపీఐ నేతలు కె.వీరాస్వామి, ఏఐటీయూసీ నియోజకవర్గం కార్యదర్శి పర్చా వెంకటేశ్వరరావు, రైతు సంఘం నేత ముక్కామల ఉమామహేశ్వరరావు శిబిరాన్ని సందర్శించి మద్దతు పలికారు.


రైతులకు పురుగు మందులు పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారి దివ్య తదితరులు

మొక్కజొన్న రైతులకు కిట్లు పంపిణీ

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 2: సాగర్ ఆధునీకరణ పథకం కింద మంగళవారం బాపులపాడు మండలం రేమల్లెలో పలువురు మొక్కజొన్న సాగు రైతులకు పురుగు మందుల కిట్లు పంపిణీ చేశారు. మంగళవారం జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఎంపీపీ తుమ్మల కోమలి, ఏఈఓ ఆర్ దివ్య రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కలపాల సూర్యనారాయణ, దోనవల్లి వెంకటేశ్వరరావు, చల్లగుళ్ల లక్ష్మణ రావు పాల్గొన్నారు.

పెరికీడు శివాలయంలో ఆరుద్ర పూజలు



హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 2: శివునికి ప్రీతిపాత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మంగళవారం బాపులపాడు మండలం పెరికీడు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు ఝామున అయిదు గంటల నుంచి భక్తులు ఆవుపాలు, నెయ్యి, తేనే, గంధం, సెంటు, పన్నీరు, విభూది, చెరకు రసం, వివిధ పండ్ల రసాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి, సత్యనారాయణ స్వామి వారికి పూలతో అలంకరణ చేశారు. పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు కుందుర్తి సీతారామయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఏర్పాట్లను ఆలయ కమిటీ నిర్వాహకులు తవ్వా మూర్తి, నక్కా బాబు, నండూరు సత్యవెంకటేశ్వరశర్మ, తదితరులు పర్యవేక్షించారు.


వీరవల్లిలో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీమోహన్


వేలేరు, వీరవల్లి జట్ల మధ్య ఆసక్తిగా సాగుతున్న ఖో-ఖో


పోటీలను ప్రారంభిస్తున్న నున్న హైస్కూల్ హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి, పక్కన సర్పంచ్ విజయ్‌కుమార్

బాల్యం నుంచే ఆటల్లో ఆసక్తి పెంచుకోవాలి

» వీరవల్లి, నున్న, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రారంభం

హనుమాన్ జంక్షన్ రూరల్ జనవరి 2: బాల్యం నుంచే క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకోవాలని, క్రమ శిక్షణతో సాధన చేస్తే మంచి క్రీడాకారులుగా దేశానికి పేరుతేవచ్చని గన్నవరం ఎమ్మెల్యే వంశీమోహన్ విద్యార్థులకు సూచించారు. వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండురోజుల పాటు సాగే బాపులపాడు మండల స్థాయి గ్రిగ్ మెమోరియల్ బాలుర ఆటల పోటీలను మంగళవారం వంశీమోహన్ ప్రారంభించారు. ఎంపీపీ తుమ్మల కోమలి అధ్యక్షతన జరిగిన సభలో వంశీమోహన్ మాట్లాడుతూ ఆటలతో దేహసౌందర్యం పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు. వంశీమోహన్ వాలీబాల్ ఆడుతూ, ఆటలను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు కైలే జ్ఞానమణి, సర్పంచ్ నందమూరి మురళీకృష్ణ ప్రసాద్, గ్రామ ప్రముఖులు లంక బాబు సురేంద్రమోహన్, బెనర్జీ, ఉమావరప్రసాద్, బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్, మాజీ సర్పంచ్‌లు పిల్లా రామారావు, సూర్యనారాయణ, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ గోళ్ల విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎవిఎల్ నరసింహరావు, పీడీ అశోక్‌కుమార్, పీఈటీ రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

నిడమానూరు విద్యార్థుల హవా

నున్న (విజయవాడ రూరల్), జనవరి 2: విజయవాడ రూరల్ సబ్‌జోన్ గ్రిగ్ మెమోరియల్ బాలుర ఆటల పోటీలలో భాగంగా నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభమైన మండలస్థాయి ఆటల పోటీలను ప్రధానోపాధ్యాయుడు వ్రాల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. బాలుర జూనియర్, సీనియర్ విభాగాలలో నిడమానూరు హైస్కూల్ క్రీడాకారులు అద్భుతంగా రాణించి విజేతలుగా నిలిచారు. ఆతిథ్య నున్న హైస్కూల్ క్రీడాకారులు కూడా చక్కని ప్రతిభను కనబరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కర్రె విజయ్‌కుమార్ మాట్లాడుతూ, చదువుతోపాటు ఆటలలోనూ విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ లక్ష్మణరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● పోటీల ఫలితాలు

జూనియర్స్ విభాగం చెస్‌లో నున్న హైస్కూల్‌కు చెందిన రాజగోపాల్ విజేతగా నిలిచాడు. ఫైనల్స్‌లో నిడమానూరు హైస్కూల్‌కు చెందిన ఎన్. మోహన్‌పై రాజగోపాల్ గెలుపొందాడు. వాలీబాల్‌లో నిడమానూరు, నున్న హైస్కూల్ జట్టు ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించాయి. బాల్ బ్యాడ్మింటన్‌లో నున్న, పటమట బాలురు, షటిల్ బ్యాడ్మింటన్‌లో నిడమానూరు, నున్న హైస్కూల్ జట్టు తొలి రెండుస్థానాలలో నిలిచాయి. సీనియర్స్ విభాగం చెస్‌లో నిడమానూరుకు చెందిన విశ్వాస్, నున్నకు చెందిన యు. నాగ స్రవంత్ ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించారు. వాలీబాల్‌లో పటమట బాలురు, కెతాడేపల్లి హైస్కూల్ జట్లు, బాల్ బ్యాడ్మింటన్‌లో కె తాడేపల్లి, నున్న, షటిల్‌లో నిడమానూరు, నున్న జట్లు తొలి రెండుస్థానాలు సాధించాయి. నిడమానూరు హైస్కూల్‌లో బుధవారం త్రోబాల్, సాఫ్ట్‌బాల్, ఖో-ఖో, జూనియర్ కబడ్డీ పోటీలు జరగనున్నట్లు టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి దుర్గారావు తెలిపారు.


కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న చిగురుపాటి వరప్రసాద్, పుట్టగుంట సతీష్‌కుమార్


లయన్స్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నిర్వాహకులు

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి

» లయన్స్ శతాబ్ది కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్

హనుమాన్‌జంక్షన్, జనవరి 2: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాదృక్పథం కలిగి ఉంటే పేదరికమనేది మటుమాయమవు తుందని, శాసనమండలి సభ్యులు ఇంటర్నేషనల్ లయన్స్ మాజీ గవర్నర్ చిగురుపాటి వరప్రసాద్ అన్నారు. లయన్స్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హనుమాన్ జంక్షన్‌లో జిల్లా లయన్స్ నాయకుడు పుట్టగుంట సతీష్ కుమార్ నాయకత్వంలో పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాపులపాడు జిల్లాపరిషత్ హైస్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చిగురుపాటి వరప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా 212 దేశాల్లో పదికోట్ల మందికి ఉపయోగపడే లక్ష్యంతో లయన్స్ శతాబ్ది సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా లయన్స్ సభ్యులు అత్యుత్తమ సేవలందిస్తూ దేశంలోనే ప్రత్యేకస్థానాన్ని సంపాదించారన్నారు. లయనిజంలో పుట్టగుంట సతీష్‌కుమార్ లక్షలది రూపాయల సొంతనిధులను ఖర్చుచేస్తూ పేదవర్గాల వారికి కొండంత అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించారు. పుట్టగుంట సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది సేవా కార్యక్రమాల కోసం రూ.25లక్షలు వెచ్చించి లయనిజం ద్వారా జిల్లా వ్యాప్తంగా సేవలు అందించనున్నట్లు ప్రకటించారు. సినీహాస్యనటుడుకిశోర్‌దాస్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం 70మంది పేదవిద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్‌లు చిగురుపాటి అందజేశారు. వివిధ సేవా కార్యక్రమాల్లో గుర్తింపుపొందిన డాక్టర్ కడియాల రామారావు, వీరమాచినేని సత్యప్రసాద్, అక్కినేని రామవేంద్రరావు, మారుబోయిన కోటేశ్వరరావు, సుంకర సుభాష్ చంద్రబోస్, వడ్డి త్రివేణీకుమార్‌లతో పాటు మండలానికి చెందిన 79మంది ఉపాధ్యాయులను చిగురుపాటి ఘనంగా సత్కరించారు.

లయన్స్‌సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈనెల రెండో తేదీ నుంచి 13వ తేదీవరకు జిల్లావ్యాప్తంగా లక్షమందికి అన్నప్రసాద వితరణ చేయాలన్న ఇంటర్నేషనల్ లయన్స్ సంస్థ పిలుపుమేరకు తొలిరోజు మంగళవారం పుట్టగుంట ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమాల్లో లయన్స్ జిల్లా గవర్నర్ వీవీ సాయివరప్రసాద్, వైస్ గవర్నర్‌లు ఏ.కోటిరెడ్డి, వైసీపీ ప్రసాద్, మాజీ జిల్లా గవర్నర్లు వీరమాచినేని రామబ్రహ్మం, పర్వతనేని సుభాష్‌బాబు, బొప్పన బెనర్జీ, ఎస్.వి.ఎన్ నివృతరావు, మూల్పూరి ఉపేంద్ర, లింగం శివశంకర్, కంకణాల శ్రీనివాస్, రమణారావు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.రఘు

బసవరావు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

కేసరపల్లి(గన్నవరం) జనవరి 2: పేదల అభ్యున్నతికి తమ ప్రాణాలు తృణ ప్రాయంగా అర్పించిన అమరవీరులు జాస్తి బసవరావు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. రఘు అన్నారు. కేసరపల్లిలో మంగళవారం అమరవీరులు జాస్తి బసవరావు వర్ధంతి సభ సుధాబత్తుల బుజ్జి అధ్యక్షతన జరిగింది. రఘు మాట్లాడుతూ పోరాటాల చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని చెప్పారు. 60 ఏళ్ల క్రితం గన్నవరం ప్రాంతంలో భూ పోరాటాలు పెద్ద ఎత్తున సాగాయని, అప్పట్లో పోలీస్ తుపాకి గుళ్లకు బసవరావు బలైపోయారని చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నరసింహారావు మాట్లాడుతూ ఏలూరు కాలువ మళ్లింపు వద్దని సాగిన ఆందోళనకు కాలువ మళ్లింపు ఆగిపోయిందన్నారు. రైతులకు న్యాయమైన పరిహారం వచ్చిందన్నారు. ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు, మాజీ జడ్పీటీసీ మల్లంపల్లి జయమ్మ, మాజీ వైస్ ఎంపీపీ అనుమోలు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పిల్లి మహేష్, డిఎస్ ప్రసాద్, కమల పాల్గొన్నారు.

ద్రోణవల్లి వేణుగోపాలరావు మృతి

కేసరపల్లి(గన్నవరం) జనవరి 2: కేసరపల్లి శివారు గుమ్మడి నాగేంద్ర క్షేత్రం ఆలయంలోని సోమలింగేశ్వర దేవస్థానం అభివృద్ధి కమిటీ కార్యదర్శి ద్రోణవల్లి వేణుగోపాలరావు (80) సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆలయ కమిటీ సభ్యులు రావులపాటి వరలక్ష్మీ, కొమ్మినేని మల్లిఖార్జునరావు, బాబూరావు, రాఘవశర్మ ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.